
02-05Pg1exHMNWJQEBPRCKLT edt.qxd:02-05Pg1exHMNWJQEBPRCKLT.qxd 01/01/01 9:04 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50



2-5pg2exHMNWJQE.qxd:2-5pg2exHMNWJQE.qxd 01/01/01 10:11 AM Page 1





ఢిల్లీలో గురువారం ఎపిజె అబ్దుల్ కలాం వర్సిటీలో యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్ రచించిన 'చునౌతియా ముఝే పసంద్ హై' పుస్తకాన్ని ఆవిష్కరించి, బుక్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# సిఐడి కస్టడీకి రాజ్ కసిరెడ్డి

>> కసిరెడ్డి తప్పించుకుని తిరిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత అక్కడి నుంచి విజయవాడకు తీసుకువచ్చి రాత్రంతా కూడా సిట్ అధికారులు విచారణ జరిపారు. ఆపై తెల్లారి కూడా మరోసారి కసిరెడ్డిని విచారించారు సిట్ అధికారులు. ఈ సందర్భంగా పలు కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. ఈ కేసులో సిట్ సేకరించిన పలు ఆధారాలు, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి విచారణలో చెప్పిన సమాచారంతో సిట్ అధికారులు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. అయితే తొలుత అధికారులకు కేసిరెడ్డి సహకరించలేదని తెలుస్తోంది.
రెండో విడత విచారణలో కొన్ని ఆధారాలతో సిట్ అధికారులు ప్రశ్నించగా.. కొన్నింటికి సమాధానాలు చెప్పగా.. మరి కొన్నింటికి తనకు సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. సిట్ విచారణ అనంతరం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో కసిరెడ్డి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచారు. కసిరెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది కోర్టు. ఇక ఈకేసులో ముందస్తు బెయిల్ కోసం రాజ్ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయిం చారు. అయితే అక్కడ కూడా ఆయనకు నిరాశే ఎదురైంది. కసిరెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

# నిలిచిపోయిన మీ సేవలు

>> లరిగేలా ఈ సేవల చుట్టూ తిరుగుతున్నారుసమస్య ఏంటో తెలియదంటున్న నిర్వాహకులు బయోమెట్రిక్ సర్వర్‌లో లోపాలు తలెత్తాయని, అప్‌డేట్ చేసే పనిలో యంత్రాంగం నిమగ్నం అయినట్టుగా అంచనా వేసుకోవడం తప్ప ఎవరూ సమాచారం ఇవ్వడంలేదని దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్నారు. అప్లికేషన్ డేటా ఎంటర్ చేసిన తర్వాత ఎర్రర్ వస్తోందని ఒక్కొక్క అప్లికేషన్ ఎన్నిసార్లు డేటా ఎంట్రీ చేయమంటారని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సర్వీసును మీసేవకు అనుసంధానించిన అధికారులు సమస్య ఏమిటో చెప్పకపోవడంతో దరఖాస్తుదారులతో చీవాట్లు పడాల్సి వస్తోందని నిర్వాహకులు చెబుతున్నారు.

## మాజీమంత్రి విడదల రజని మరిదిపై ఎసిబి విచారణ

**విజయవాడ,మే 1,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి విడదల రజని మరిది గోపీని ఎసిబి అధికారులు కస్టడీకి తీసుకున్నారు. అంతకు ముందు విజయవాడ జిజిహెచ్‌లో ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం గొల్లపూడిలోని ఎసిబి కార్యాలయంలో అధికారులు విచారిస్తున్నారు. జగన్‌ప్రభుత్వ హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీలక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి డబ్బు వసూలు చేశారని ఆరోపిస్తూ ఆయన్ను హైదరాబాద్‌లో ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. ఈకేసుకు సంబంధించి గురు, శుక్రవారాల్లో వివిధ అంశాలపై ప్రశ్నించనున్నారు.గోపిని ఉదయం 8నుండి సాయంత్రం 6 గంటల వరకు విచారించేందుకు ఇటీవల ఎసిబి కోర్టు అనుమతినిచ్చింది. న్యాయవాదులతో 3,4 సార్లు మాట్లాడేందుకు అవకాశం కల్పించింది. ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లాజైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్నారు.

## హబ్‌గా భారత్

>> సమ్మిట్ వేవ్స్‌ను మోడీ ప్రారంభిం చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రియేటర్లు, స్టార్టప్‌లు, ఇండస్ట్రీ లీడర్లు, పాలసీ మేకర్లను ఒకచోట చేర్చడం ద్వారా భారత్‌ను మీడియా, వినోదం డిజిటల్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఉంచడం వేవ్స్ లక్ష్యమని మోదీ చెప్పారు. సామాజిక మాధ్యమాలు, ఓటీటీల్లో అసభ్య కంటెంట్‌ను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని, సమాజంలో సృజనాత్మకమైన బాధ్య తలు కలిగి ఉండటం ముఖ్యమన్నారు. మనుషులు రోబోల్లా మారకూడదని హితవు పలికిన ప్రధాని, మానవ సమాజ సున్నిత త్వాన్ని కాపాడాల్సిన అవసరాన్ని నొక్కిచె ప్పారు. మారుతున్న సాంకేతికతతో స్క్రీన్ పరి మాణం మినీగా మారుతున్నప్పటికీ భారత దేశకథలు మెగాగామారుతున్నాయని ఆయన అన్నారు. వందల కోట్లకు పైగా కథలకు నిలయం. గత శతాబ్దకాలంగా ప్రపంచంలోని నలుమూలలా భారతదేశానికి ప్రాచుర్యాన్ని వ్యాప్తి చేయడంలో భారతీయ సినిమా విజయవంతమైంది.



మేడే సందర్భంగా ఢిల్లీలో మహిళా కార్మికులతో కలిసి నినాదాలు చేస్తున్న ఢిల్లీ సిఎం రేఖా గుప్తా, బిజెపి ఎంపి బాన్సురీ స్వరాజ్ తదితరులు

# ఓటర్ల జాబితా లింకు

>> వెల్లడించింది. దీని వల్ల మరణించిన వ్యక్తుల పేర్లను వెంటనే తొలగించడం ద్వారా ఓటర్ల జాబితా యొక్క సమగ్రతను గణనీయంగా పెంచుతుందని భావిస్తున్నారు. ఎన్నికల నింబధనలు 1960, జనన, మరణాల నమోదు చట్టం 1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది.

**ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా..!**

ఇది మాత్రమే కాకుండా ఓటింగ్ అనుభవాన్ని మెరుగు పరచడానికి, కమిషన్ ఓటరు సమాచార చీటీని మరింత ఫ్రెండ్లీగా మార్చడానికి పునఃరూపకల్పన చేసింది. ముఖ్యంగా ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్ ను మార్చాలని కూడా ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు కూడా తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతో పాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలు ఉంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

# పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

>> క్షలు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిదిన్నర గంటలకే చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్ తో కలుపుకొని 9:45 నిమిషాలవరకు మాత్రమే అనుమతి ఇస్తారని అన్నారు. వారికి సంబంధించిన గుర్తింపు కార్డులతో హాజరు కావాలన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని,144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు.

# ఆదాయం

>> 56కోట్ల రూపా యలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసుల వెంకన్నకు రానున్న మూడు నాలుగు నెలలు వేసవిసెలవుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందనేది కూడా కీలకమే. వేసవిసెలవులు ఆరంభంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. గత నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.43లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ నెల 20న 82,746మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 19న 78,821మందికి, 13న 79,100మందికి, ఏప్రిల్ 5న 78,496మంది, 6న 72,960మంది, 26న 82,811మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 70వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేసుకున్నారు. గతంకంటే ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ సాఫీగా ఉండటం, తోపులాట లేకుండా సామాన్యభక్తులకు జయవిజయుల వరకే ప్రశాంతంగా వెంకన్నను దర్శించుకునేలా ఆలయ అధికారులు చూస్తుండటం ప్రత్యేకత. కాగా గత ఏడాది ఏప్రిల్‌లో 101కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

# ప్రజలు గర్వపడేలా 'అమరావతి' నిర్మాణం

>> స్వయం ఆధారిత ప్రాజెక్టన్న సిఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు. సాక్షి మీడియాలో వచ్చేవి ఎప్పుడూ తప్పుడు వార్తలేనన్న చంద్రబాబు, వైఎస్సార్సీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు.
తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మే 2న జరుగుతున్న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజధానిలో చేపట్టే 49 వేల కోట్ల పనులకు మోడీ శంకుస్థాపన చేస్తారని ముఖ్యమంత్రి వెల్లడించారు. వీటితో పాటు వర్చువల్ విధానంలో రాష్ట్రంలో డిఆర్డీవో,డిప్లీట్,ఎన్‌హైఐ,రైల్వేస్‌కు సంబంధించి 57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మోడీ చేతుల మీదుగా జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర విజన్2047 రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించామన్న చంద్రబాబు, రాష్ట్ర భవిష్యత్ కోసం రైతులు భూములు ఇచ్చారని కొనియాడారు. కేంద్రం సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఎడిబి రుణం ఇచ్చాయని గుర్తు చేశారు. కర్నాటక వాళ్లు మా బెంగళూరు, తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, తమిళనాడు వాసులు మా చెన్నై అని అని ఎలా చెప్పుకుంటారో, మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో టిడిపి పాత్ర చెరగనిదన్న చంద్రబాబు, హైదరాబాద్ వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని వివరించారు. కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తూ నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యానని గుర్తు చేశారు. పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్న ఆయన, ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. మెడ మీద కత్తి పెట్టినా పార్టీ జెండా వదలని కార్యకర్తలకే తన ప్రాధాన్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. తాను ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, కార్యకర్తలకు కూడా అంతే ఇస్తానని స్పష్టం చేశారు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందామన్న చంద్రబాబు, ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలని పిలుపునిచ్చారు. రాజధాని పునఃప్రారంభ వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి రావాలంటూ భూములిచ్చిన అమరావతి రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఉండవల్లిలోని తన నివాసంలో అమరావతి అన్నదాతలతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశం వీరి మధ్య చర్చకు రాగా 2024 వరకు రెండు రాష్ట్రాలకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉందని, ఇప్పుడు ఆ ఇబ్బంది లేదని ముఖ్యమంత్రి అన్నట్టు రైతులు తెలిపారు.
అమరావతిలోనూ భవిష్యత్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియాల నిర్మాణాలకు మరికొంత భూమి అవసరమవుతుందని దీనికి అనుగుణంగా అదనంగా భూసమీకరణ చేస్తున్నట్టు సిఎం వారికి తెలిపారు. స్వచ్ఛందంగా భూములిచ్చిన రాజధాని రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని చంద్రబాబు భరోసానిచ్చారు. అన్నదాతలకు తనకు మధ్య దూరం ఉండదని వారి ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదని హామీ ఇచ్చారు.
భవిష్యత్‌లో కృష్ణా నదిపై మరో మూడునాలుగు వంతెనలు, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయని చంద్రబాబు వివరించారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా ఓ స్మారకాన్ని నిర్మించాలని కోరగా శాతవాహనుల నుంచి అమరావతి ఉద్యమం వరకూ ప్రతి విషయాన్ని, పరిణామాన్ని క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధాని పరిధిలోని గ్రామాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలులేని వారికి పట్టాలివ్వాలని కోరగా త్వరలోనే ఇళ్ల పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టన్న సీఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చంద్రబాబు, చెప్పారు.ఎరాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని వెల్లడించారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయననారు. భోగాపురం విమనశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నామన్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ 5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుందని వివరించారు. విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరా భూమిని కోటి 50 లక్షలకు కేటాయిస్తే 99 పైసలకే ఇచ్చామని వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలిపి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్ ఇలా అన్నింటిలోనూ దోచుకున్నారని దుయ్యబట్టారు. అమరావతిలో అభివృద్ధి మొదలైంది, ఇక అమరావతి అన్‌స్టాపబుల్‌గా ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతితో పాటు ఏపీ అభివృద్ధిపైనా దృష్టి సారించామన్నారు. విశాఖలో ఆర్సెలర్ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. విశాఖ అత్యధిక ఉక్కు తయారు కేంద్రంగా మారుతుందన్నారు. తిరుపతిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతపురం, కర్నూలు జిల్లాలను కలిపి నాలెడ్జ్ హబ్‌గా మారుస్తామన్నారు. మేకిన్ ఇండియా ద్వారా 500 బిలియన్ డాలర్ల తయారీ పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. డ్రోన్ రంగం ప్రాధాన్యత గుర్తించి ఓర్వకల్లులో డ్రోన్ సిటి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో శాటిలైట్ లాంచింగ్ కోసం ఏర్పాట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# మన సైనికుల ధైర్యాన్ని దెబ్బతీస్తారా?

## ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసినపిటిషనర్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై న్యాయ విచారణ జరపాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. సైనికుల మనోధైర్యాన్ని దెబ్బ తీయకండంటూ పిటిషనర్‌ను కోరింది. గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ ఈ పిటిషన్ విచారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పిటీషన్ దాఖలు చేసే ముందు ఈఅంశంలోని సున్నితత్వాన్ని చూడాలని పిటీషనర్‌కు సూచించారు. ఈ తరహా ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసేందుకు బాధ్యతతో వ్యవహరించాలంటూ హితవు పలికింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు చేతులు కలిపి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అందులో మీ కర్తవ్యాన్ని సైతం నిర్వహించాలని పిటీషనర్‌తో పేర్కొన్నారు. అంతేకాదు న్యాయమూర్తుల పని వివాదాలపై నిర్ణయం తీసుకోవడమే తప్ప విచారణలు నిర్వహించడం కాదని జస్టిస్ సూర్యకాంత్ ఈసందర్భంగా స్పష్టంచేశారు. పహల్గాంలో ఉగ్రదాడి జరగడం వల్ల 26 మంది మృతిపై న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి రిటైర్డ్ న్యాయమూర్తి చేత విచారణ జరపాలంటూ పిటీషనర్ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో న్యాయ మూర్తి పైవిధంగా స్పందించారు. మనం ఎప్పటినుండి దర్యాప్తులో నైపుణ్యాన్ని సంపాదించాం మీరు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని దర్యాప్తు చేయమని అడుగుతున్నారు. వారు తీర్పు మాత్రమే చెప్పగలరు. మమ్మల్ని ఆదేశాలు జారీ చేయమని అడగకండని పిటిషనర్‌ను న్యాయమూర్తి మందలించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కాకుండా బయట చదువుతోన్న విద్యార్థులపై జరుగుతోన్న దాడులను సైతం ఈ పిటీషన్‌లో స్పష్టం చేయడం పట్ల న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ జరుపుతోన్న సంగతి తెలిసిందే. సాయుధ దళాల దెబ్బతీసే చర్యలు మానుకోవాలని హెచ్చరించింది. ఈదేశంలోని ప్రతిపౌరుడు ఉగ్రవాదంపై పోరాడటానికి చేతులు కలిపిన కీలకమైన సమయం ఇది" అని జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. బాధ్యత వహించండి. మీరు దేశం పట్ల కొంత బాధ్యతతో మెలగాలి. ఇదేనా మార్గం దయచేసి ఇలా చేయకండి. పదవీ విరమణ చేసిన హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎప్పటినుండి ఇటువంటిఅంశాలను (ఉగ్రవాదం) దర్యాప్తు చేయడానికి నిపుణుడిగా మారారు మేము దేనినీ అంగీకరించడం లేదు. దయచేసి మీరు ఎక్కడికివెళ్లాలనుకుంటున్నారో అక్కడికి వెళ్లండి అని ధర్మా సనం వ్యాఖ్యానించింది. పిటిషనర్ ఫతేష్‌కుమార్‌సాహు వ్యక్తిగతంగా పిటి షన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతించింది. పహల్గాం ఘటనకు సంబం ధించి రిటైర్డ్ జడ్జి చేత విచారణ జరిపించాలంటూ పిటిషనర్లు దాఖలు చేసిన పిల్‌పై సుప్రీంపై ఘాటుగా స్పందించింది. ఇలాఉండగా, జమ్మూ కశ్మీర్‌కు చెందిన ముగ్గురు నివాసితులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఉగ్రవాద దాడిపై జవాబుదారీతనం నిర్ధారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. పిటిషనర్లు ఫతేష్ కుమార్ షాహు, మొహమ్మద్‌జునైద్, విక్కీ కుమార్ ఈ పిటిషన్ దాఖలుచేశారు. కేంద్రపాలిత ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలలో పౌరుల భద్రతను నిర్ధారించడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కేంద్రం, జమ్మూకాశ్మీర్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, జాతీయ దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని వారు తమ పిటిషన్లో కోరారు. అయితే, సుప్రీం కోర్టు దీనిని కొట్టిపారేయడమే కాకుండా పిటిషనర్లకు, వాళ్ల తరపు న్యాయవాదికి చురకలంటించింది.

# రామ్‌లల్లాను దర్శించుకున్న హనుమాన్‌గఢీ ప్రధాన పూజారి

**అయోధ్య,మే 1:** పురాతన సంప్రదాయాన్ని పక్కనపెట్టి అయోధ్యలో కొలువైన రాముడిని దర్శించుకున్నారు హనుమాన్ గఢీ ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్. బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా రాంలల్లాను దర్శించుకోవడానికి ఆయన ఊరేగింపుగా రామాలయానికి వెళ్లారు. ఈ వేడుకలో ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు భాగమయ్యాయి. ప్రధాన అర్చకుడి వెంట నాగ సాధువులు, వారి శిష్యులు, భక్తులు ఉన్నారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు సరయూ నది తీరానికి చేరుకుని, అక్కడ పుణ్యస్నానాలు ఆచరించిన మహంత్ ప్రేమ్ దాస్ నదిలో క్షీరాభిషేకం చేసి, 11 మీటర్ల పొడవైన వస్త్రాన్ని అందులో విడిచిపెట్టారు. అనంతరం అయోధ్యకు ఊరేగింపుగా చేరుకున్నారు. మహంత్ ప్రేమ్ దాస్ శోభా యాత్ర రామ్ పథ్ మీదుగా రామాలయ ప్రాంగణానికి చేరుకుని పూజలు చేశారు.
బాలరాముడికి 56 రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. అంతకుముందు సరయూ నదిలో పుణ్య స్నానమాచరించిన తర్వాత నాగ సాధువులతో కలిసి ఇటీవలే పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యటకుల మృతికి నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అదే సమయంలో బాబ్రీ మసీదుకు చెందిన ఇక్బాల్ అన్సారీ రామమందిరం గేటు నంబర్ 3 వద్ద మహంత్ ప్రేమ్ దాస్‌కు స్వాగతం పలికారు. చరిత్రలో తొలిసారిగా హనుమాన్ గఢీ ఆలయ మహంత్ అయోధ్య రామయ్య దర్శనానికి వస్తున్నారని తెలిపారు. అయోధ్యలో సంప్రదాయం ప్రకారం ఆయన్ను స్వాగతించామని వెల్లడించారు. హనుమాన్ గఢీ ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్ అయోధ్య పర్యటన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.
జిల్లా మేజిస్ట్రేట్ నిఖిల్ కుమార్, ఎస్ ఎస్పీ రాజ్కరణ్ నయ్యర్, ఇతర అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు. సరయూ నదిలో మహంత్ పుణ్యస్నానమాచరించిన తర్వాత రామాలయానికి ఊరేగింపుగా వెళ్లారని, భక్తులను మరొక మార్గం గుండా తరలించామని ఎస్ఎస్పీ రాజ్ కరణ్ తెలిపారు. ఊరేగింపు కారణంగా ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అయోధ్యలో ఉన్న హనుమాన్ గఢీ దేవాలయం దాదాపు 32 ఎకరాల్లో విస్తీర్ణంలో ఉంది. శతాబ్దాలుగా వస్తున్న ఆచారాల ప్రకారం ఆలయ అధిపతి (గద్దీ నషీన్) జీవితాంతం మందిర ప్రాంగణం నుంచి బయటకు వెళ్లరు. 18వ శతాబ్దంలో ఆలయ స్థాపనతో మొదలైన ఈ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. అయితే ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్ ఇటీవల రామాలయాన్ని దర్శించాలనే కోరికను వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని నిర్వాణి అఖాడా దృష్టికి తీసుకెళ్లగా అక్కడి సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో మహంత్ ప్రేమ్ దాస్ 288 ఏళ్ల ఆచారాన్ని పక్కన పెట్టి అయోధ్య రామయ్యను దర్శించుకున్నారు

## వారం - వర్జ్యం

తేది : 02-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
పంచమి ఉ.9.18
ఆరుద్ర మ.1.09
వర్జ్యం రా.12.54-2.28
దు.ఉ.8.16-9.07, 2) మ.12.31-1.22
శుభసమయం : ఉ.6.10-6.55
రాహుకాలం – ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆత్మీయులతో ఉత్సాహంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. వస్తులాభం.

**వృషభం:** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఉద్యోగాలలో పదోన్నతులు, హోదాలు పొందుతారు.

**మిథునం:** శుభకార్యాల రీత్యా ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందిస్తారు.

**కర్కాటకం :** పనులలో విజయం సాధిస్తారు. జీవితభాగస్వామి నుండి ధన లాభం పొందుతారు. విందు, వినోదాలు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో కొత్త ఆశలు పెరుగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన మాటపట్టింపులు పరిష్కరించు కుంటారు. పనుల్లో ప్రతిబంధకాలు ఏర్పడతాయి.

**తుల :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలలో లాభాలు.

**వృశ్చికం:** కుటుంబంలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణదాతల ఒత్తిడులు ఎక్కువౌతాయి.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు తగదు.

**కుంభం:** అనుకోని అతిథుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిట్ అదుపులో రాజ్ కసిరెడ్డి పిఎ

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలోకేసులో మరో కీలక నిందితుడు రాజ్ కేసిరెడ్డి పిఎ పైలా దిలీప్‌ని సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నిందితుడు చెన్నై నుంచి విదేశాలకు పరారయ్యేందుకు ప్రయత్నించారు. దుబాయ్ పారిపోయేందుకు చెన్నై ఎయిర్ పోర్టుకు చేరుకున్న దిలీప్‌ను ముందస్తు సమాచారంతో సిట్ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఎదుట హాజరుకావాలని పైలా దిలీప్‌కు ఇప్పటికే సిట్ బృందం నోటీసులు జారీ చేసింది. పైలా దిలీప్ పోలీసుల ముందు హాజరుకాకుండానే దేశం విడిచి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. డిజిటల్, ఫోన్ లోకేషన్ ద్వారా పీఏ కదలికలపై సిట్ బృందం నిఘా పెట్టింది. ఈ క్రమంలో దిలీప్‌ను చైన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే విజయవాడ నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిట్ అధికారులు దిలీప్‌ను అదుపులోకి తీసుకున్నారు. విజయవాడ నుంచి చెన్నై వెళ్లిన సిట్ బృందం.. పిఎ దిలీప్‌ను అదుపులోకి తీసుకుని ఈరోజు రాత్రికి విజయవాడకు తీసుకువస్తున్నట్లు సమాచారం. మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ కేసిరెడ్డి పిఎ వద్ద కీలక సమాచారం ఉన్నట్లు సిట్ బృందాలు భావిస్తున్నాయి.

# 'జిప్‌మెర్'కు ప్రభుత్వ సాయం

>> భత్యాల్ని పుదుచ్చేరి ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద యానాం కేంద్రాన్ని నెట్‌వర్క్ ఆసుపత్రిగా గుర్తించాలని డాక్టర్ నేగి కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయానికి బదులుగా ప్రభుత్వ వైద్యుల్ని లెప్రోస్కోపీ, అయవ మార్పిడి చికిత్సలు, రోబోటిక్ సర్జరీల వంటి విభాగాల్లో పుదుచ్చేరిలోని యానాంలోని జిప్‌మెర్ లో శిక్షణ ఇస్తామని డాక్టర్ నేగి మంత్రికి వివరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జిప్‌మెర్ శిక్షణ వల్ల ఆంధ్రప్రదేశ్ వైద్యులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన వివరించారు. జిప్‌మెర్ యానాం కేంద్రం ద్వారా చుట్టుపక్కల ఉన్న తెలుగు ప్రజలకు కలిగే ప్రయోజనాలతో పాటు ప్రఖ్యాత జిప్‌మెర్ లో రాష్ట్ర ప్రభుత్వ వైద్యులకు లభించే ఆధునిక శిక్షణ మరియు సీనియర్ రెసిడెన్సీ, డిఆర్‌పి ప్రోగ్రాంల కింద రాష్ట్ర వైద్య విద్యార్థులకు జిప్‌మెర్ సర్టిఫికెట్ ద్వారా ఒనగూరే ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని జిప్మెర్‌కోరికమేరకు వివిధఅంశాలపై తగుసాయాన్ని అందించడానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ అంగీకరించారు. ఈ మేరకు నిర్దిష్ట ప్రతిపాదనల్ని అందజేయాలని మంత్రి సూచించారు.

# సింహగిరిపై కమిటీ దర్యాప్తు షురూ

>> ఈ నిర్మాణం ప్రసాద్ స్కీం పరిధిలో ఉన్నదా? లేదా? అన్న అంశం కీలక పాత్ర కానుంది. ఈ నిర్మాణం అధికారికంగా చేసిందేనా ? అలా అయితే ఇందుకు సంబంధించి లిఖితపూర్వకంగా ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. అదేవిధంగా నాణ్యత అంశం కూడా క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టనున్నారు. త్రిసభ్య కమిషన్ చైర్మన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సింహాచలం దేవస్థానంలో ప్రమాదం రాష్ట్ర ప్రజలను కలిసి వేసిందని అన్నారు.ఈరోజు దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులు, చందనోత్సవం కు ఏర్పాట్లు చేసిన అధికారులను,కాంట్రాక్టర్ ను విచారించామని, ప్రమాద స్థలాన్ని పరిశీలించి శాంపుల్స్‌ను సహకరించాము. నాసిరకంగా గోడ నిర్మించడం వలనే ప్రమాదం జరిగినట్టు కనిపించింది. వారం పది రోజుల వ్యవధిలోనే గోడ నిర్మాణం జరిగింది. చందనోత్సవం కోసం తాత్కాలికంగా గోడ నిర్మాణం చేసినట్లు చెబుతున్నారు.టెంపులు మాస్టర్ ప్లాన్ నిబంధనలకు అనుకూలంగా జరిగిందా లేదా అనేది నిర్ధారిస్తాం అని, కాంట్రాక్టర్‌తో పాటు అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరు.. వాళ్ళ ప్రమేయం పైన విచారణ జరుగుతుందని అన్నారు. విచారణ పూర్తి చేసి మూడు రోజులలో ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందిస్తాము. వైఫల్యాలు, లోపాలు, సూచనలతో నెలరోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని అన్నారు.

2-5Pg3exHMNWJQE.qxd:2-5Pg3exHMNWJQE.qxd  01/01/01  10:13 AM  Page 1

ఫ్యామిలీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com  WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50

బంగ్లా బోర్డర్ వెంబడి నిరంతర పహారా
ఖనిజాల ఒప్పందంపై ఎట్టకేలకు ఉక్రెయిన్-రష్యా సంతకం 10లో

# ప్రజలు గర్వపడేలా 'అమరావతి' నిర్మాణం



## కృష్ణా నదిపై నాలుగు వంతెనలు, ఇన్నర్‌రింగ్ రోడ్లు

### రాష్ట్ర సమగ్రాభివృద్ధి కూటమి సర్కార్ లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు ఇది మా రాజధాని అని గర్వంగా చెప్పుకునే రీతిలో అమరావతి నిర్మాణం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.స్వయం సంపద సృష్టితోనే అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. రాజధానితో పాటు అన్ని ప్రాంతాల సతమతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పామని గుర్తు చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నందున ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభించటంతో పాటు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తిచేస్తామని పునరు ద్ఘాటించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరే విధంగా రాజధాని నిర్మాణం ఉంటుందని సిఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరిన్ని చేపట్టవచ్చన్నారు. రాజధాని >>2



## జననమరణాలతో ఓటర్ల జాబితా లింకు

### ఎన్నికల సంఘం తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ,మే 1 :** ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. ముఖ్యంగా జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా లింక్ చేస్తున్నట్లుప్రకటించింది. ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు ప్రకటించింది. అయితే ఇందుకోసం జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ) నుంచి మరణాల సమాచారన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని పేర్కొంది. దీని ద్వారా అత్యంత కచ్చితత్వంతో ఓటరు జాబితాను నవీకరించే వీలు ఉంటుందని వెల్లడించింది.

ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. మార్చిలో జరిగిన ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశం తర్వాత.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నాయకత్వంలో ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్ బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సమక్షంలో ఈ సంస్కరణలను ప్రకటించారు. ముఖ్యంగా పత్రికా ప్రకటన ద్వారా గురువారం రోజు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.

నమోదిత మరణాలకు సంబంధించి సమాచారాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ) సకాలంలో పొందే వీలు ఉంటుంది. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంత వరకు వేచి చూడకుండా.. ఆర్జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు వారి గ్రామాల్లోకి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించు కుంటారని ఎన్నికల సంఘం >>2

## వినోదరంగ హబ్‌గా భారత్

### వేవ్స్ సదస్సు ప్రారంభించిన మోడీ



**ముంబయి, మే 1:** అంతర్జాతీయ ప్రతిభ, సృజనా త్మకతల కోసం ప్రపంచ వేదిక నిర్మాణానికి వేవ్స్ పునాది వేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్ర నిర్మాణం, డిజిటల్ కంటెంట్, గేమింగ్, ఫ్యాషన్, మ్యూజిక్, కాన్సర్ట్‌లకు భారతదేశం కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న వేళ ప్రపంచ ప్రతిభకు ఒక వేదికను అందించే సామర్థం వేవ్స్‌కు ఉంటుందని ప్రధాని తెలిపారు. ముంబయిలో తొలి గ్లోబల్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్మెంట్ >>2

## ప్రధాని మోడీ సభకు ఏర్పాట్లు పూర్తి

### మంత్రులు నారాయణ, పయ్యావుల, కొల్లు రవీంద్ర, నాదెండ్లలు సమీక్ష

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని మోదీ అమరాతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసారు.పటిష్టమైన వేదిక నిర్మాణం చేసారు. సభాస్థలంలో మంత్రులు,ప్రముఖులు,ప్రజలు కూర్చుని వీక్షించడానికి ప్రత్యేక ఏర్పాటు చేసారు.మంచినీరు ఇతర అంశాల్లో పూర్తి స్థాయిలోచర్యలు తీసుకున్నారు.ఏపీ సచివాలయ వెనుక ఈ సభ జరుగుతుంది.అక్కడికి చేరుకోవడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు.వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసారు. అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంచారు. ఏర్పాట్లపై వేదిక వద్ద మంత్రుల కమిటీ సమావేశమైంది. సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్ తదితరులు హాజరయ్యారు. శుక్రవారం ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లు, భద్రత, సభకు హాజరయ్యే ప్రజలకు సౌకర్యాలపై మంత్రులు సమీక్షించారు. సమావేశం అనంతరం మంత్రులు మాట్లాడుతూ రాజధాని కార్యక్రమం మనది అనే భావన అందరికీ వచ్చిందని అన్నారు. అమరావతి పునఃప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లు 95 శాతం పూర్తయ్యాయని అంతే కాకుండా సభ కోసం ఏర్పాట్లు కూడా అన్ని బాగా జరిగాయని తెలిపారు. జిల్లాల నుంచి వచ్చేవారికి ఇబ్బందిలేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

**రైతుల త్యాగం మరువలేనిది:**

జగన్ మూడు రాజధానుల పేరుతో పెట్టిన హింస అందరూ చూసామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రులు, అధికారులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 3.20 గంట లకు ప్రధాని వస్తారని తెలిపారు. 29 గ్రామాల ప్రజలను, రైతులను స్వయంగా సీఎం ఆహ్వానించారని అమరావతి నిర్మాణంలో రైతుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. సభా ప్రాంగణం రెడీ అయ్యిందని పార్కింగ్‌కు సంబం ధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

## యానాం 'జిప్‌మెర్'కు ప్రభుత్వ సాయం

### వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** యానాంలోని జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ వైద్య కేంద్రం సేవల్ని అందించడానికి అవసరమైన సహకారాన్ని సమకూర్చటానికి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అంగీకరించారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి (పాండిచ్చేరి)లో భాగమైన యానాంలో ప్రఖ్యాత జిప్‌మెర్ (జవహర్ లాల్ నెహ్రూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్) నిర్మించిన 100 పడకల సూపర్ స్పెషాలిటీ సెంటర్ ద్వారా ప్రజలకు సేవలందించడానికి రాష్ట్ర ప్రభుత్వ సాయాన్ని కోరింది.


ఈ విషయంపై యానాం మాజీ శాసన సభ్యుడు, పుదుచ్చేరి మాజీ ఆరోగ్య శాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు, పుదుచ్చేరి లోని జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ వి.యస్.నేగి ఉన్నతాధికారులు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, డిఎంఇ డాక్టర్ నరసింహం ఇతర ఉన్నతాధికారులతో సచివాలయంలో చర్చించారు.యానాంలో జిప్‌మెర్ సెంటర్ నిర్మాణం పూర్తయిందని, వివిధ మల్టీ స్పెషాలిటీ విభాగాల్లో సేవలందించడానికి అవసరమైన సిబ్బందిని సమకూర్చాలని కృష్ణారావు కోరారు. యానాం జనాభా 80 వేలు మాత్రమే అయినప్పటికీ ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ జిల్లాల నుంచి భారీ స్థాయిలో పలు అవసరాల కోసం ప్రతి రోజూ యానాంకు వస్తారని, జిప్ మెర్ కేంద్రం సేవలు తెలుగు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని, కనుక తగు సాయాన్ని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రూ.91 కోట్ల ఖర్చుతో యానాంలో నెలకొల్పిన జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ కేంద్రం అందించనున్న సేవలు, తద్వారా రాష్ట్ర ప్రజలకు ఒనగూరే మేలు, ఈ కేంద్రాన్ని నడపటానికి అవసర మైన డాక్టర్లు, నర్సులు, పారా టెక్నికల్ సిబ్బంది వివరాల్ని డైరెక్టర్ నేగి మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివరించారు.

ఈ కేంద్రం ద్వారా అందించే సేవల్ని పొందే వారిలో 75 శాతం మంది చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వస్తారు కనుక ఈ కేంద్రాన్ని నడపడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రసూతి సేవలు, పిల్లల వైద్యం, మత్తు వైద్యం, శస్త్ర చికిత్స వంటి వివిధ సూపర్‌స్పెషాలిటీ విభాగాల్లో నిపుణులైన డాక్టర్లను, నర్సులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డెప్యుటేషన్ పై నియమించాలని జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ నేగి కోరారు. అవసరాల మేరకు సీనియర్ రెసిడెంట్ డాక్టర్లను, డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం (డిఆర్‌పి)కింద పీజీవిద్యార్థుల్ని యానాం కేంద్రంలో పోస్ట్ చేయాలని కూడా కోరారు. వారికి తగు వసతి సదుపాయాల్ని కల్పించడంతో పాటు, డెప్యుటేషన్ అలవెన్స్‌తో కూడిన జీత >>2

## సింహగిరిపై కమిటీ దర్యాప్తు షురూ

**సింహాచలం, మే 1, ప్రభాతవార్త :** శ్రీవరహాలక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో చందనోత్సవం సందర్భంగా జరిగిన దుర్ఘటనపై గురువారం దర్యాప్తు మొదలైంది. ప్రభుత్వ నియమించిన ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ గురువారం సింహగిరి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. 72 గంటల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆనంద నిలయంలో విచారణ కొనసాగుతుంది. దేవాదాయశాఖ కమిషనర్, రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్, పలువురు అధికారులు సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణం జరిగిన తీరు అక్కడున్న శిధిలాలను పరిశీలించారు. అనంతరం విచారణ మొదలుపెట్టారు కేంద్ర ప్రభుత్వ ప్రసాద పథకంలో భాగంగా నిర్మాణ బాధ్యత తీసుకున్న పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు సింహాచలం దేవస్థానంఇంజనీరింగ్ అధికారులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. >>2


## భానుడి భగభగలు



### రాష్ట్రంలో పెరిగిన ఉష్ణోగ్రతలు

**విజయవాడ, మే1,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో గురువారం గరిష్ట ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. ఉత్తరాంధ్ర, రాయలసీమ, ఏన్టీఆర్ జిల్లాలో విజయవాడతో సహా పలు పట్టణాలో సగటు ఉష్ణోగ్రతలు 24 డిగ్రీలు ఉన్నాయి,అక్కడ్కక్కడ చిన్నపాటి వానలు పడ్డాయి.దాదాపు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఉక్కపోత కొనసాగుతుంది.వడగాలు అధికంగా ఉన్నాయి. వడగాల్పులకు ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరు మృతి చెందారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా మే నెలలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ తెలిపింది. వర్షాలు కూడా సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని అంచనా వేస్తోంది. ఉత్తర కోస్తా మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కోస్తాంధ్రలో ఆకాశం మేఘావృతమై, అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. శుక్రవారంలో కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. బుధవారం నంద్యాల జిల్లా దొర్నిపాడులో 42.7 ఉష్ణోగ్రత నమోదైంది. అనకాపల్లి, ప్రకాశం, నంద్యాల, కాకినాడ, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. ద్రోణి, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. భూమధ్య రేఖకు సమీపంలో పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయి. రాబోయే నెల రోజుల్లో ఎల్‌నినో తటస్థంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మే నెల మొదటి వారంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి అనంతపురం, చిత్తూరు, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తేలికపాటి వానలకు అవకాశముందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో రాయలసీమలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. శని, ఆదివారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. శుక్రవారం అంటే రేపు పార్వతీపురం మన్యంలో 8 మండలాలు, విజయనగరంలో 5, శ్రీకాకుళంలో 4 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 21 మండలాల్లో వడగాలులు వీయొచ్చన్నారు. గురువారం నంద్యాల జిల్లా దొర్నిపాడులో 43.8, పెద్దదోర్నాల (ప్రకాశం)లో 43.7, అట్లూరు (వైఎస్సార్)లో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## రూ. 100 కోట్లు దాటిన వెంకన్న హుండీ ఆదాయం



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నూతన ఏడాదిలో వరుసగా నాల్గవనెల ఏప్రిల్ లోనూ హుండీ ఆదాయం వందకోట్ల రూపాయలు పైగానే చేకూరింది. గత ఏప్రిల్‌నెలలో భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా 107.56కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. భక్తుల సంఖ్య తగ్గినా కానుకల రూపంలో ఆదాయం మాత్రం తగ్గలేదు. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవం శ్రీవేంకటేశ్వం స్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. పైగా రానున్న మూడు నెలలు వేసవి సెలవుల నేపథ్యంలో మరింతగా భక్తుల రద్దీ పెరిగే అవకాశంఉంది. తమ మొక్కు బడుల్లో భాగంగా భక్తులు కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం జరుగుతుంది. దీనికి నిదర్శనంగా ఏప్రిల్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే ఏప్రిల్ 1న 5.09కోట్లు రూపాయలు, 21వతేదీ హుండీకి 4.79కోట్లు రూపాయలు, 29న 4.35 కోట్లు, 3వతేదీ 4.51కోట్లు రూపాయలు, 7వతేదీ 4.16కోట్లు రూపాయలు, ఏప్రిల్ 8న 3.93కోట్లు, 14న 3.58కోట్లు వరకు ఆదాయం లభించింది.

ఇక నెలలో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయలవరకు ఆదాయం చేకూరింది. సరాసరి 30 రోజులకు సంబంధించి 107. >>2

## రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన మీ సేవలు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ సేవలు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కుల ధ్రువీకరణ పత్రం మొదలుకొని స్కాలర్ షిప్ వరకు ఇలా ప్రతి అవసరానికి దరఖాస్తు చేసుకోవాలంటే మీ సేవ కేంద్రానికి వెళ్లక తప్పదు. మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తరువాతే సంబంధిత కార్యాలయాల నుంచి ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతాయి. ఈ సర్టిఫికెట్లు కూడా మీ సేవ కార్యాలయాల నుంచే తీసుకోవాల్సి ఉంటుంది. ఈప్రక్రియ ప్రస్తుతం నిలిచి పోయింది. ధ్రువీకరణ పత్రాలకోసం ప్రజలు చెప్పు >>2

## లిక్కర్ స్కాం కేసు



### సిఐడి కస్టడీకి రాజ్ కసిరెడ్డి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డికి బిగ్ షాక్ తగిలింది. రాజ్ కసిరెడ్డిని సిఐడి కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఏడు రోజుల పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు రాజ్ కసిరెడ్డి విచారణకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఈ విచారణ ద్వారా రాజ్ కసిరెడ్డి వెనుక ఉన్న సూత్రధారుల వివరాలను రాబట్టాలని సిఐడి అధికారులు చూస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డిని ఇటీవలే పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి కసిరెడ్డికి అనేక మార్లు సిఐడి అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరుకాకుండా >>2

## ఎపిపిఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్సీ) గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలకు చేయవలసిన ఏర్పాట్లపై గురువారం డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం నగరంలోని కలెక్టరేట్ ఆయన చాంబర్లో కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎపిపిఎస్సీ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ఎపిపిఎస్సీ మెయిన్స్ పరీక్షలకు నగరంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేఎస్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల, పడమటలంక, బెంజ్ సర్కిల్. బిఎస్ఆర్కే మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, బిఎస్ఆర్‌కే కాంప్లెక్స్,జమ్మి చెట్టు సెంటర్ మొగల్రాజపురం.గాంధీజీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్ పార్క్ రోడ్ ఎదురుగా వన్ టౌన్. సివిఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, గవర్నర్ పేట,బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల, రెడ్ సర్కిల్.కెవిఆర్ జూనియర్ కళాశాల, మసీద్ స్ట్రీట్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ భవానిపురంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈపరీక్షలకు 1801 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. పరీ >>2

వార్త


ఏ పని అయినా తరచూ చేస్తుంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.

-ఎడ్వర్డ్స్

# ప్రజారోగ్యానికి పొగబెడుతున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. కానీ ఇప్పటికీ అందరికి సంపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు. కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. మొన్న కరోనా సమయంలో మన వైద్యరంగం ఎంతటి దారుణ పరిస్థితుల్లో ఉందో బయటపడింది. కనీసం మనిషి బతకడానికి అవసరమైన ప్రాణవాయువు అందించలేకపోవడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇప్పటికీ ఆ పరిస్థితి నుంచి మన బయటపడినట్టు కన్పించడం లేదు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులు కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగిస్తున్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అనే తేడా లేకుండా బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు, చికిత్సలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. క్షయ, మలేరియా లాంటి వ్యాధులతోపాటు గుండె జబ్బులు, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా పెరిగిపోతున్నాయి. వాస్తవంగా మలేరియాను రూపుమాపుతామని ఏనాడో ప్రకటించారు. కానీ నేటికీ దాని నుండి విముక్తి కలగలేదు. అతి ప్రధానమైన ప్రజారోగ్య సమస్యల్లో మలేరియా ఒకటిగా చెప్పొచ్చు. 1947లో దాదాపు ఏడున్నర కోట్ల మంది దీని బారిన పడగా వారిలో ఎనిమిది లక్షలమంది మరణించారు. వైద్యనిపుణులు చేసిన కృషి కారణంగా రెండువేల నాటికి సగానికి పైగా తగ్గించగలిగారు. గత యేడాది దేశవ్యాప్తంగా రెండు లక్షల ఇరవైఏడువేల మంది ఈవ్యాధిబారిన పడితే ఎనభై మూడు మంది మరణించారు. పట్టణ ప్రాంతాల్లో కొంత మేరకు దీనిని నియంత్రించగలిగినా ఏజెన్సీ ప్రాంతాల్లో పెద్దఎత్తునే ఈవ్యాధి ప్రాణాలను కబళిస్తున్నది. మెదడులో వ్యాపించే పాల్సీఫారం మలేరియా మృతుల్లో డెబ్భైశాతం గిరిజనులే ఉన్నారు. కొండప్రాంతాల్లో అడవుల్లో తేమ,వాతావరణం దోమల వ్యాప్తికి కారణమవుతున్నది. మలేరియానే కాదు, దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. స్వైన్‌ఫ్లూ,ఎబోలా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధకశక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదం,హోమియో తదితర అన్నివిభాగాల డాక్టర్లు, వైద్యనిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధకశక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు?తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజుల్లోనో, వారంలోనో, నెల రోజుల్లో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడ నుండి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటు వేస్తున్నది? కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రధానంగా వాయు, నీటికాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారతదేశంలో రాజధాని ఢిల్లీతోసహా దాదాపు వంద నగరాలకుపైగా వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది.ఇంకొకపక్క ధూమపానంకూడా ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నట్లు చెబుతున్నారు. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. సిగరెట్లు, బీడీలు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా ఈబీడీలకు అలవాటుపడుతున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకు పైగా విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి.మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న విషయం తెలియందికాదు. ఇవే కాదు కల్తీ కూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. ఇలాంటి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. వీటిని కట్టడి చేయకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజారోగ్యాన్ని కాపాడడం సాధ్యమయ్యే పనికాదు.

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### ఎస్జీటీ టీచర్లను కేటాయించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్కూళ్లలో రీస్ట్రక్చర్‌లో భాగంగా విద్యార్థి,ఉపాధ్యాయుల నిష్పత్తిలో ఫౌండేషన్ పాఠశాలలకు బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు తీవ్ర అన్యాయం జరిగింది. ఫౌండేషన్ స్కూల్‌లకు 30లోపు విద్యార్థులకు ఒక ఎస్జీటీ టీచర్, బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు 20 లోపు విద్యార్థులకు ఒక ఎస్జిటి టీచర్ కేటాయిస్తుండగా హైస్కూల్లోని బేసిక్ ప్రైమరీస్కూళ్లలో మాత్రమే10మంది విద్యార్థులకు ఇద్దరు ఎస్జీటీలను, 11నుంచి 30 మంది విద్యార్థులకు ముగ్గురు ఎస్జీటీ కేటాయించడం ఎంతవరకు సమంజసం. వివిధ రకాల ప్రైమరీ స్కూళ్లకు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిలో వ్యత్యాసాలు ఉండటం సరికాదు. దీనివల్ల బేసిక్ ప్రైమరీ స్కూళ్లలో, ఫౌండేషన్ స్కూల్‌లలో అధిక శాతం స్కూళ్ల ఏకోపాధ్యాయపాఠశాలలుగా మారుతాయి.ఆయా స్కూళ్లలో మెరుగైన గుణాత్మక విద్య అందుబాటులో ఉండదు. ఆ ఆలోచనను వెనక్కుతీసుకుని మిగులుటీచర్లను స్కూళ్లకు కేటాయించాలి. ప్రతిబేసిక్ ప్రైమరీస్కూలు, ఫౌండేషన్ స్కూల్స్ లోరెండోటీచరుగాఎస్జీటీటీచరును కేటాయించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూమిని యూనివర్సిటీకే అప్పగించాలని కోరుతూ విద్యావ్యవస్థ బలోపేతంలో భాగంగా యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ అభివృద్ధికే ఉపయోగించాలని తెలుపుతూభవిష్యత్తు తరాలకు సంపూర్ణ విద్యనుఅందించాలి అంటే యూనివర్సిటీలలో ఉన్న భూములను ఉద్యమ వనములు, క్రీడా మైదానాలకు గాను ల్యాబ్ లకు, నూతన కోర్సులు ప్రవేశపెట్టి భవన నిర్మాణాలు చెప్పట్టి ఉన్నత నాణ్యమైన విద్య పేద విద్యార్థులకు అందే విధంగా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### నవ్వుతూ బతకాలి

పరిశోధకుల లాఫర్ స్టడీ ప్రకారం రక్తప్రసరణ బాగుండాల్నా, గుండె సమస్యల బారిన పడినా, మందుల కన్నా నవ్వటమే మేలు అని తేల్చి చెప్పారు. కాబట్టి నవ్వుకు అందరూ ప్రాధాన్యం ఇవ్వాలి. నవ్వించే పుస్తకాలు చదవాలి. నవ్వించే సినిమాలు చూడాలి. అందరూ నవ్వుతూ బతకాలి. అందరిని నవ్విస్తూ ఉండాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### పథకాలతో ప్రయోజనాలు

ఇటీవల తెలంగాణ ప్రభుత్వము తెస్తున్న రెండు పథకాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇది భూమిలేని నిరుపేదల పాలిట వరం. ఎందుకంటే రాజ్యాంగంలో ప్రస్తావించిన అధికరణ 41 ద్వారా పౌరులపనికి హక్కునుకల్పిస్తూ మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా పౌరులను కనీస సమయం పనిలో కచ్చితంగా భాగాస్వాములను చేస్తూ మీవెంట మేమున్నాం అనే భరోసాను కల్పిస్తుంది. మరొకవైపు వడ్డీలేని రుణాలను మహిళలకు పెద్ద మొత్తంలో అందిస్తూ మహిళలలో నాయకత్వ బాధ్యతను సమిష్టితనాన్ని పెంచుతూ మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగాస్వాములను చేస్తూ బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఇలాగే ఈ పథకాలు కొనసాగాలి.

-భారత అవినాష్, జనగామ

### తల్లిదండ్రులను గౌరవించండి

తమ జీవితాంతం పిల్లలకోసం బతికిన తల్లిదండ్రులను చివరకు వృద్ధాశ్రమంలో,రోడ్లపైనావదిలేస్తున్నారు కొందరు.తల్లిగా ప్రేమను పంచిన అమ్మ, కష్టపడి సంపాదించి చదువు చెప్పించి బిడ్డల ఉన్నతికి కారణమైన తండ్రి,రోడ్డుపై , వృద్ధాశ్రమంలో జీవిత చరమాంకంలో ఒంటరిగా,అనాథలా కాలం గడపాల్సి వస్తుంది. అదెంత బాధాకరం అనే విషయాన్ని పిల్లలు తెలుసుకోవాలి. రేపు తమ బిడ్డలు కూడా అలాగే చేస్తే అని ఒక్కసారి ఊహించుకుంటే ఇంకెప్పుడు అలాంటి తప్పు చెయ్యరు. పిల్లలు వృద్ధ తల్లిదండ్రులకు అండగాఉంటే, సమాజం మరింత సంతోషకరంగా మారుతుంది. కాబట్టి తల్లిదండ్రులను గౌరవించండి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### పోస్టులను భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీబీసీ మైనారిటీ గురుకులాలలో ఉపాధ్యాయులు మరియు లెక్చరర్స్ సాంక్షన్ పోస్టులు ఉండి ఆయా సబ్జెక్టులకు సంబంధించిన కోర్సులను కూడా ఆయా విద్యా సంస్థలలో 2025-2026 వచ్చే విద్యాసంవత్సరం 12 జూన్ 2025 నాటికి ఆయా సబ్జెక్టులను విద్యా సంస్థలలో ప్రారంభించాలి. సంబంధిత అధికారుల చేత ఆదేశాలు జారి చేసి ఎక్కడ సాంక్షన్ అయిన పోస్టులను అక్కడనే సంబంధిత కోర్సులను కూడా ప్రవేశపెట్టాలి. పేద విద్యార్థులు గ్రామీణ విద్యార్థులు చదువుకు దూరం కాకుండా విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పార్ట్‌టైం అధ్యాపకులు వెట్టిచాకిరి కూలీలేనా!

**1976లో భారత ప్రభుత్వం ఆమానవీయ వెట్టిచాకిరి నిర్మూలన కోసం చట్టం చేసినా అత్యున్నత విద్యాసంస్థ అయిన విశ్వవిద్యాలయాలలో వెట్టి చాకిరి ఆనవాళ్లు కనిపించటం ప్రజా ప్రభుత్వానికి మాయనిమచ్చగా మిగిలిపోతుంది. కాబట్టి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలి. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో ప్రస్తుతం పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్ స్కేల్‌తో ఉద్యోగ భద్రతను కల్పిస్తూ సుదీర్ఘ బోధనా అనుభవం, విషయ నిపుణత కలిగి ఉన్న పార్ట్ టైం అధ్యాపకులకి అధ్యాపక నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి. విశ్వవిద్యాలయాలలో అత్యంత వివక్షతకి అన్యాయానికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పట్ల డిమాండ్ల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆశిద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

విద్యా నిలయాలుగా విరాజిల్లిన విశ్వవిద్యాలయాలు పాలకుల పట్టింపు లేని వైఖరితో నేడు సమస్యలకు నిలయాలుగా మారి తమ ప్రతిష్టను కోల్పోతున్నాయి. అనేక సామాజిక సమస్యలకు చర్చా వేదికలుగా, నూతన ఆవిష్కరణలకు పరిశోధనలకి ప్రయోగశాలలుగా,ప్రభుత్వ విధాన నిర్ణయాలలో భాగస్వాములుగా తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్న విశ్వవిద్యాలయాలు నేడు అనేక సమస్యలతో పూర్వవైభవాన్ని కోల్పోతున్నాయి.తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో అధ్యాపక నియామకాలు ఒకటి. విశ్వవిద్యాలయాల పరిపుష్టికి కొత్తగా నియామకాలు ఎలా చేపట్టాలి అనేది ఒక సమస్య అయితే, ఇప్పటికే దశాబ్దానికి పైగా విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్, పార్ట్ టైం ప్రాతిపదికన పనిచేస్తున్న వందలాదిమంది అధ్యాపకులను ఏమి చేయాలనేది ప్రభుత్వం ముందున్న ఒక సంక్లిష్ట సమస్య.విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్.21 ద్వారా మార్గదర్శకాలు విడుదల చేసిన నేపథ్యంలో మా ఉద్యోగ భద్రతకి ఎలాంటి హామీ ఇవ్వకుండా, మా సమస్యలకు పరిష్కారం చూపించకుండా జీవోని ఎలా విడుదల చేస్తారని కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులుజీవోకి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన బాటపట్టారు. విశ్వవిద్యాలయాలలో బోధన కోసం రెగ్యులర్, కాంట్రాక్ట్ పార్ట్ టైం ప్రాతిపదికన అధ్యాపక నియామకాలు చేపడతారు. ముగ్గురుకి ఒకే పని భారం కానీ వేతనాల చెల్లింపులో మాత్రం భారీ వ్యత్యాసం ఉంటుంది. ఉన్నత విద్యార్హతలు, అత్యున్నత డిగ్రీలు, జాతీయ, రాష్ట్ర స్థాయి అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులై అన్నిఅర్హతలు ఉన్నవారిని రోస్టర్ పాయింట్‌తో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ పర్యవేక్షణలో వైస్ ఛాన్సలర్ నామినీ చేత ఇంటర్వ్యూలను నిర్వహించి యుజిసి మార్గదర్శకాలతో పార్ట్‌టైం అధ్యాపకులను నియమించుకొని బోధనతో పాటు పరీక్షల,ల్యాబ్‌లనిర్వహణ, మూల్యాంకనం లాంటి అన్ని రకాలైన సేవలకి వారిని ఉపయోగించుకుంటూ సంవత్సరంలో ఆరు నెలలకు మాత్రమే వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరీ చేసే ఒక బాండెడ్ లేబర్‌గా పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు మారినా అటు విశ్వవిద్యాలయ అధికారులు కానీ ఇటు ప్రభుత్వంకానీ పట్టించుకోవడం లేదు. తెలంగాణరాష్ట్ర ఏర్పాటుకు ముందు విశ్వ విద్యాలయాలలో ఫుల్‌వర్క్ లోడ్‌తో పనిచేసే పార్ట్ టైం అధ్యాపకులను ఆటోమేటిక్‌గా కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్ గ్రేడ్ చేయటం వలన కొంత ఉద్యోగ భద్రతతో పాటు ప్రతినెలా ఒక నిర్దిష్ట పరిమాణంలో వేతనం లభించేది కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి కొత్త నియామకాలు చేపట్టరాదని ఒక సర్క్యులర్ విడుదలచేసింది. ప్రభుత్వం విడుదల చేసిన ఆ సర్క్యులర్‌ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వఅధికారులు, విశ్వవిద్యాలయ అధికారులు పార్ట్‌టైం అధ్యాపకులకి న్యాయంగా రావలసిన కాంట్రాక్ట్ అప్ గ్రేడేషన్‌ని నిలిపివేయడం వలన విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకి మరింత అన్యాయం జరిగింది. అతి తక్కువ వేతనాలతో విశ్వవిద్యాలయాలలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న పార్ట్ టైమ్ అధ్యాపకులు నాలుగు పదుల వయసు దాటిన వారే, చేస్తున్న ఉద్యోగంతో వస్తున్న వేతనంతో కుటుంబాలను పోషించలేక పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వలేక పోతున్నామనే ఆందోళన భవిష్యత్తుపై బెంగతో వస్తున్న కన్నీళ్లను కనురెప్పల మాటునే అదిమి తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూ వేలాదిమంది విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యాబోధన అందిస్తున్నారు. భద్రత లేని ఉద్యోగం, సంవత్సరంలో 6 నెలలు అది కూడా నెలనెలా రాని చాలీచాలని జీతం వచ్చినా తీరని అవసరాలతో పార్ట్‌టైం అధ్యాపకుల జీవితాలను కదిలిస్తే కన్నీటి గాథలే కనిపిస్తున్నాయి. ఒక పార్ట్ టైం అధ్యాపకుడి పసిబిడ్డ అనారోగ్యం పాలైతే లక్షల రూపాయలు పెట్టి బిడ్డను బ్రతికించుకోలేక అతను పడిన బాధ వర్ణనాతీతం. మరొక పార్ట్‌టైం అధ్యాపకురాలు భర్త చనిపోతే వస్తున్న జీతంతో తన బిడ్డలను పోషించలేక పని చేస్తున్న విద్యాసంస్థకే ఫినాయిల్ అమ్ముతూ బ్రతుకునీడుస్తున్న ఉదంతం, కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఒక పేద పార్ట్ టైం అధ్యాపకుడు విధులు నిర్వహించి ఇంటికి వచ్చి మరణిస్తే విశ్వవిద్యాలయం కానీ ప్రభుత్వం కానీ ఎలాంటి సహాయం ఆ కుటుంబానికి చేయకపోవటం చూస్తుంటే పార్ట్‌టైం అధ్యాపకుల జీవితాలు వ్యవస్థ మిగిల్చిన ఒక విషాదంగానే కనిపిస్తున్నాయి. పనిచేయటానికి (విద్యాబోధన) పనికివస్తున్న మేము అవకాశాలకు పనికిరామా అనే ఆవేదన పార్ట్ టైం అధ్యాపకుల మనసుని కలిచివేస్తుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాల కోసం విడుదల చేసిన జీవో నెంబర్. 21 మార్గదర్శకాలలో పార్ట్‌టైం అధ్యాపకుల సర్వీసెస్ కూడా పరిగణలోకి తీసుకోకపోవడం పార్ట్ టైం అధ్యాపకులను మరింత ఆవేదనకి,ఆందోళనకి గురిచేస్తుంది. విశ్వవిద్యాలయాలలో వివక్షతకి అత్యంత శ్రమ దోపిడికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల పట్ల విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఉదాసీన వైఖరి భారత రాజ్యాంగ స్ఫూర్తికి, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తుంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హార్వర్డ్ విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తిని తన చేతులలోకి తీసుకోవాలని ప్రయత్నించినప్పుడు హార్వర్డ్ విశ్వవిద్యాలయ అధ్యక్షులు అలెన్‌గార్బర్ వ్యవహరించిన స్ఫూర్తితో తమ స్వయం ప్రతిపత్తి కలిగిన అధికారాలతో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లు పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించే చొరవ తీసుకోవాలి. విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేయటమంటే ఉద్యోగాల భర్తీ మాత్రమే కాదు విద్యాబోధన చేస్తున్నఅధ్యాపకులకి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దటం కూడా అని ప్రభుత్వాలు గుర్తించకపోవడం శోచనీయం. రెగ్యులర్ అధ్యాపకుల రిటైర్మెంట్ వయోపరిమితిని 60నుండి 65 సంవత్సరాలకు పెంచిన ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో శ్రమ దోపిడీకి గురవుతున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పట్ల స్పందించకపోవడం ప్రజాపాలన అనిపించుకుంటుందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన నష్టపోయిన పార్ట్‌టైం అధ్యాపకులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రభుత్వానిదే. 1976లో భారత ప్రభుత్వం ఆమానవీయ వెట్టిచాకిరి నిర్మూలన కోసం చట్టం చేసినా అత్యున్నత విద్యాసంస్థ అయిన విశ్వవిద్యాలయాలలో వెట్టి చాకిరి ఆనవాళ్లు కనిపించటం ప్రజా ప్రభుత్వానికి మాయని మచ్చగా మిగిలిపోతుంది. కాబట్టి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలి. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో ప్రస్తుతం పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్ స్కేల్‌తో ఉద్యోగ భద్రతను కల్పిస్తూ సుదీర్ఘ బోధనా అనుభవం, విషయ నిపుణత కలిగి ఉన్న పార్ట్ టైం అధ్యాపకులకి అధ్యాపక నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి. విశ్వవిద్యాలయాలలో అత్యంత వివక్షతకి అన్యాయానికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పట్ల డిమాండ్ల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆశిద్దాం. •



# అడవితల్లి బాటతో ఆదివాసీల డోలీ మోతలకు ముగింపు

ఎస్.సీతారామయ్య

కట్టుబాట్లతో జీవనం, విల క్షణమైన ఆహారం, గొప్ప ఐక్యత, అడవితల్లి ఒడిలో నిత్యం ఒదిగిసాగే పయనం. ఇలా ప్రత్యేక జీవనశైలి ఆది వాసీల సొంతం, వాళ్లే దేశానికి మూలవాసులు పచ్చని ప్రకృతి ఒడిలోఅడవి తల్లినే నమ్ముకొని, తరతరాలుగా జీవనం సాగిస్తున్న అడవి బిడ్డలే ఆదివాసీలు, ప్రపంచ వ్యాప్తంగా 90దేశాల్లో 37కోట్ల మంది ఆదివాసీలు నివసిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. మన దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6 శాతం ఆదివాసీలు న్నారు. ఆంధ్రప్రదేశ్లో అటు శ్రీకాకుళం నుంచి ఇటు చిత్తూరు వరకూ విస్తరించిన తూర్పు కనుమల్లోనూ, వాటి సాణువుల్లోనూ ఆదివాసీలు జీవిస్తున్నారు. అల్లూరిసీతారామ రాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వీరి సంఖ్య ఎక్కువ. గత జనాభా లెక్కల ప్రకారం వీరు 27.39 లక్షలుగా ఉన్నారు. పాలకుల తీరుతో ఆదివాసీలు నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. చాలా గ్రామాలకు నేటికీ సరైన రోడ్డు సదుపాయం లేదు. వైద్య సదుపాయాలు మృగ్యం. ఏదైనా రోగమొస్తే డోలీ మోతలే దిక్కవుతున్నాయి. మార్గం మధ్య లోనే తనువు చాలిస్తున్న ఘటనలు కోకొల్లలు. చిన్నారులు చదువుకునేందుకు కిలోమీటర్ల దూరం పొలాల గట్లపైనా, కొండకోనల వెంబడి నడిచి వెళ్లాల్సిన దుస్థితి. ఇటువంటి దుస్థితి నుంచి అదివాసిలను భవ్య ప్రపంచం వైపు నడిపించడానికి ఆదాయం, రాజకీయ ప్రయోజనాలు వంటివి ఆశించకుండా గిరిజన బిడ్డలకు మేలుచేయాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది వారి బాధలు తీర్చడానికి పెట్టిన గొప్ప కార్యక్రమం 'అడవితల్లి బాట'. ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం క్రింద 206 రహదారులు, 612.72 కిలోమీటర్ల మేరరోడ్లు, 239అనుసంధాన గ్రామాలు, రూ.555.61కోట్ల నిధులు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం 343 రోడ్లు,367 అనుసంధాన గ్రామాలు, 471.63 కిలోమీటర్ల రోడ్లు, రూ.399.66 కోట్ల నిధులు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నిధులు 9 రోడ్లు, 19 అనుసంధాన పంచాయతీలు, 48.85 కిలోమీటర్లమేర రోడ్లు, రూ.49.73 కోట్ల నిధులను సమకూర్చుకుని ఈ కార్యక్రమం ద్వారా ఆదివాసి గ్రామాల్లో ఎన్నాడు లేనివిధంగా అభివృద్ధిని పరుగులు పెట్టించాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉంది. అడవితల్లి బాట కార్యక్రమం గిరిజన గ్రామాల రూపురేఖలు మార్చే వరకు నిరంతరం కొనసాగించే విధంగా కార్యాచరణ చేయడం చూస్తే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి కనిపిస్తుంది. గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రోడ్లు ఉండాలి. గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో తక్కువ మంది జనాభాతో ఉంటాయి. వాటిని అనుసంధించాలనే గొప్ప సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్‌మన్ కార్యక్రమం తీసుకువచ్చింది. 500 జనాభాలోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలంటే ప్రధాన మంత్రి జన్‌మన్ ఎంతగానో ఉపయోగపడుతున్నది. ప్రభుత్వంలో నిధులు లేని సమయంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చూస్తే నిధులు లేకపోయినా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభి వృద్ధికి రోడ్లు వేయాడానికి రూ.49 కోట్లు కేటాయించడం చూస్తే అతనికి గిరిజన గ్రామాలంటే ఎంత అభిమానమో అర్థం అవుతున్నది. అడివితల్లికి ఏదో చేయాలన్న ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమమే అడవితల్లి బాట కార్యక్రమం. గిరిజన ప్రాంతం ఒక అద్భుతం. టూరిజం పూర్తి స్థాయిలో ఇక్కడ అభివృద్ధి చెందితే, దేశం మొత్తం గిరిజన ప్రాంతాల వైపుచూస్తాయి. ప్రభుత్వలెక్కల ప్రకారం నేడు మన రాష్ట్రం లో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీలేదు. ప్రస్తుతం మొదటి విడత అడవితల్లిబాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నారు. మిగిలిన గ్రామాలకు కూడా సమీప కాలంలో పూర్తిచేస్తాం అని, ఆదివాసిల బిడ్డల బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వానికి అవసరం. ఆదివాసి ప్రజల మనసులు గెలుచుకోవాలంటే వారికి వారి అవసరాలు, సౌక ర్యాలు, వసతులు తీర్చేప్రభుత్వం కావాలి. అలాంటి ప్రభు త్వమే కూటమి ప్రభుత్వం అన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం అడవితల్లి బాట కార్యక్రమం ద్వారా రోడ్లు వేసి ఆదివాసిలకు డోలీ మోతల కష్టలు,మరణాలు నుంచి విముక్తికి ఆదివాసీ ప్రాంతంలో పట్టిపీడిస్తున్న అనేక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఈ ప్రభుత్వ కృషికి ఆదివాసి సమాజం ఎప్పుడు రుణపడి ఉంటుంది. •

# కులగణన సామాజిక న్యాయానికి తొలి అడుగా?

డి జె మోహన రావు

స్వాతంత్ర్యం అనంతరం సమగ్ర కులగణన జరుగుతుంది. భారతదేశంలో కులగణన ఒక సంక్లిష్టమైన సామాజిక రాజకీయ చర్చాంశం. స్వాతంత్ర్యం అనంతరం ఇతరకులాల సమగ్ర గణన జరగకపోయినా, 2025లో జరగనున్న జనాభా లెక్కల్లో కులగణన ఉంటుందని ప్రభుత్వం ప్రకటించడం ఈ అంశానికి మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. కులగణన ఆవశ్యకత, దాని అమలులో ఎదురయ్యే సవాళ్లు ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లోతైన విశ్లేషణ అవసరం. కులగణన ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. ఇది ముఖ్యంగా సామాజిక న్యాయం సమానత్వం సాధించే దిశలో ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం విద్యా ఉద్యోగరంగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం పాత జనాభా అంచనాలపై ఆధారపడి ఉంది. కులగణన ద్వారా ప్రతి కులం ఖచ్చితమైన జనాభా సంఖ్యతెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని మరింత సమర్థవంతంగా న్యాయంగా పునఃపరిశీలించే అవకాశం ఉంటుంది. ఏయే కులాలకు ఎంత ప్రాతినిధ్యం అవసరమో గుర్తించి ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అసమానతలను తగ్గించవచ్చు. అంతే కాకుండా కులగణన వివిధ కులాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం ప్రతి కులం ప్రత్యేక అవసరాలను గుర్తించి వారికి లక్షిత అభివృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాలు రూపొందించవచ్చు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన కులాలను గుర్తించడం సులభమవుతుంది. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరింత దోహదపడుతుంది. కులగణన వెనుకబడిన కులాల వాస్తవ పరిస్థితిని సమాజానికి తెలియజేస్తుంది. ఇది సమాజంలో వారి స్థానాన్ని మెరుగుపరచడానికి వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి వారి సాధికారతను పెంపొందించడానికి అవసరమైన చర్యలు అడుగుగా పరిగణించవచ్చు. వనరుల కేటాయింపులో కూడా కులగణన కీలక పాత్ర పోషిస్తుంది. వివిధ కులాల జనాభా నిష్పత్తి వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటే ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటిరంగాలకు నిధులను మరింత సమర్థవంతంగా కేటాయించగలదు.ఇది ప్రాంతీయంగా కులాల వారీగా ఉన్న అభివృద్ధి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. చివరగా కులగణన డేటా సామాజిక శాస్త్రవేత్తలు ఆర్థికవేత్తలు ఇతర పరిశోధకులకు



కుల వ్యవస్థ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడానికి వివక్ష మూలాలను గుర్తించడానికి సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడానికి ఒక విలువైన వనరుగాఉపయోగపడుతుంది. ఇది విధాన రూపకర్తలకు ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.భారతదేశంలో విశాలజనాభా భౌగోళిక వైవిధ్యం కారణంగా సమగ్రమైన కులగణన నిర్వహించడం ఒక పెద్దసవాలు. దేశంలో వేలసంఖ్యలో కులాలు ఉపకులాలు ఉన్నాయి. వాటిని కచ్చితంగా వర్గీకరించడం ఒక పెద్ద సమస్య. ఒకే పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సామాజిక స్థానాలు కలిగిన కులాలు ఉండవచ్చు. కాలక్రమేణా వ్యక్తులు సమూహాలు తమ కులగుర్తింపును మార్చుకునే అవకాశం ఉంది. డేటా సేకరణలో పక్షపాతం సామాజిక రాజకీయ ఒత్తిడులు లాజిస్టికల్ సమస్యలు ప్రజల్లో అవగాహన లేమి సేకరించిన డేటా గోప్యత భద్రత వంటి అనేక సవాళ్లు ఈ ప్రక్రియలో ఎదురవుతాయి. సాంకేతికత సమగ్ర ప్రణాళిక ఈ సవాళ్లను అధిగమించడానికి సమగ్రమైన వ్యూహాలు అవసరం. కులాల వర్గీకరణ కోసం స్పష్టమైన మార్గదర్శకాలు సాంకేతికత వినియోగం కీలకం. ప్రజల స్వీయ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడం గణన సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వడం పక్షపాతాన్ని తగ్గించగలదు. పారదర్శక ప్రక్రియలు స్వతంత్ర పర్యవేక్షణ రాజకీయ జోక్యాన్ని నివారిస్తాయి. ఆధునిక సాంకేతికత డేటా సేకరణ నిర్వహణను సమర్థవంతం చేస్తుంది. విస్తృత అవగాహన కార్యక్రమాలు ప్రజల సహకారాన్ని పెంచుతాయి. కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లు డేటా గోప్యతను కాపాడతాయి. కులగణన విజయవంతం కావాలంటే ప్రభుత్వం అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. స్పష్టమైన లక్ష్యాలు పరిధిని నిర్దేశించడం సమగ్రమైన ప్రణాళికవ్యూహం రూపొందించడం కచ్చితమైన వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, పారదర్శకత పాటించడం, డేటా గోప్యతను నిర్ధారించడం ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, రాజకీయ జోక్యాన్ని నివారించడం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం క్రమానుగత పర్యవేక్షణ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. కులగణన భారతదేశ సామాజిక రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు. ఇది కేవలం సంఖ్యల లెక్కకాదు సమానత్వం సామాజిక న్యాయంవైపు ఒక చారిత్రాత్మక అడుగు. ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించి సరైన జాగ్రత్తలు తీసుకుంటే కులగణన వెనుకబడినవర్గాల సాధికారతకు ఒక శక్తివంతమైన సాధనంగా మారగలదు. ఇది లక్షిత విధా నాల రూపకల్పనకు వనరుల సరైన కేటాయింపునకు అంతి మంగా ఒక సమగ్రమైన న్యాయమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. ఈ చారిత్రాత్మక ప్రక్రియను విజయ వంతం చేయడం మనందరి బాధ్యత. •

# ఘనంగా మే డే వేడుకలు

**ఒంగోలు టౌన్, మే 1, ప్రభాతవార్త**





ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని వివిధ రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు ఘనంగా నిర్వహించాయి. ప్రభుత్వ కార్యాలయాల కాంప్లెక్స్ సమీపంలో మంచి పుస్తకం వద్ద ఎర్ర జెండాను సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు లింగా వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.

**ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో...**

అంతర్జాతీయ కార్మిక దీక్ష దినం ఆవశ్యకత వివరిస్తూ కలెక్టరేట్ ఎదుట అరుణోదయ బృందం దృశ్యమాలిక ప్రదర్శించింది. అనంతరం సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసి రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిందేనన్నారు.

**ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో...**





ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఆధ్వర్యంలో ఒంగోలు డివిజన్ ప్రాంగణంలో జరిగిన మే డే వేడుకలలో డిస్కం అధ్యక్షులు రాచగర్ల సంజీవరావు యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటిక్ ఇంజనీర్ మాకినేని హరిబాబు పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.

**క్రేన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో...**

బండ్లమిట్టలో క్రేన్ వర్కర్స్ యూనియన్ మే డే వేడుకలలో మాజీ కౌన్సిలర్ కొండూరి విశ్వసేన్ జెండా ఎగురవేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**సుందరయ్య భవనంలో...**

మే డే సందర్భంగా సుందరయ్య భవనంలో సిపిఎం జెండాను సీనియర్ నాయకులు వై సిద్దయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

**సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో...**

ఈమనిపాలెంలో జరిగిన మే డే సభలో సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి మాట్లాడుతూ త్యాగాలతో సాధించుకున్న కార్మిక,రైతు కూలీల హక్కుల అమలు కోసం మే డే స్ఫూర్తితో పోరాడదామని అన్నారు.

# ఉగ్రవాదం మానవత్వానికి మాయని మచ్చ

**ఒంగోలు టౌన్, మే 1, ప్రభాతవార్త**

కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి మానవత్వానికి మాయని మచ్చ అని జమియత్ ఉలేమా ఎ హింద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మౌలానా మహ్మద్ రఫీ, సయ్యద్ ఆసిఫ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదులకు మతం ఉండదని, అమాయకులను చంపడం అంటే సర్వమానవాళికి ముప్పు తలపెట్టినట్లేనని పవిత్ర ఖురాన్ చెబుతుందన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని, ఉగ్రవాదం అంతమొందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

# ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఉచిత శిక్షణా తరగతులు

**ఒంగోలు టౌన్, మే 1, ప్రభాతవార్త**

రూడ్‌సెట్ నందు ఈనెల 20 నుండి ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ పి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రామీణ యువత శిక్షణకు అర్హులని, నెలరోజుల శిక్షణా కాలంలో ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించబడతాయని తెలిపారు. ఆసక్తి గలవారు 9573363141 సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# వైవి పుట్టినరోజు వేడుకలు

**చీమకుర్తి, మే 1, ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రిజినల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి పుట్టినరోజు సందర్భంగా చీమకుర్తి మునిసిపల్ ఐదవ వార్డ్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. చీమకుర్తి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ దివ్య,హాస్పిటల్ హెడ్ నర్స్ విజయ లక్ష్మీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు జంద్రాజుపల్లి ఆంజనేయులు మల్లవరపు సాయి, పాటిబండ్ల రవి,పాటిబండ్ల యువరాజు పాల్గొని జయప్రదం చేశారు.

# కుల గణన పట్ల బీసీ సంఘం హర్షం

**చీమకుర్తి, మే 1, ప్రభాతవార్త**



జనాభా లెక్కలతో పాటుగా కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని ఆహ్వానిస్తున్నట్టుగా చీమకుర్తి బీసీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మర్రి లక్ష్మీనారాయణ, కరేటి మోహన్రావులు తెలిపారు. స్వాతంత్రం తరువాత చేపట్టబోతున్న ఈ కులగనన కు నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి మోడికు వారు ధన్యవాదాలు తెలిపారు. దీని ద్వారా ప్రజలకు జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు ఏర్పాటు అవ్వటానికి అవకాశాలు ఏర్పడ్డాయి అన్నారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కొత్రపు రాఘవరావు, పిన్నిక శ్రీనివాస్, బలగాని ఆంజనేయులు, బొత్తుల మల్లికార్జునరావు, దోమల పుల్లయ్య, చల్లా శ్రీనివాస్ తదితరులు హర్ష వెలిబుచ్చారు.

# వైవీ సుబ్బారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చింతలచెరువు

**కనిగిరి,మే 1, ప్రభాతవార్త**



కనిగిరి నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, మాజీ టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని వైవీ సుబ్బారెడ్డి నివాసంలో గురువారం వైవీ సుబ్బారెడ్డిని చింతలచెరువు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. వైవీ సుబ్బారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి వైవీ సుబ్బారెడ్డికి చింతలచెరువు సత్యనారాయణరెడ్డి కేక్ తినిపించారు. ఇలాంటి పుట్టిన రోజులు వైవీ సుబ్బారెడ్డి మరెన్నో జరుపుకోవాలని చింతలచెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. కార్యక్రమంలో మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ బన్నీ పాల్గొన్నారు.

# ముండ్లమూరు మండలంలో ఘనంగా జరుపుకున్న మేడే

**ముండ్లమూరు, మే 1, ప్రభాతవార్త**



మండలంలో మారెళ్ళ శంకరరావు ముండ్లమూరు ఆర్ఆర్ నగర్ గ్రామాల్లో సీఐటీయు వ్యవసాయ కార్మిక సంఘం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే జరుపుకున్నారు. బీజేపీ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ విధానాలను వేగంగా అమలు చేస్తుందని కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక వర్గంపై బానిసత్వాన్ని రుద్దటానికి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌లు తెచ్చింది. నష్టదాయకమైన ఈ కోడ్స్‌ను నోటీపై చేయాలని ప్రయత్నం చేస్తుంది. కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న చట్టాలన్ని బ్రిటీష్ కాలంలోనే పోరాడి సాధించుకున్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రైవేటీకరణ కాంట్రాక్టు వల్ల తక్కువ వేతనాలతో పని చేయటం పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం నేటికి ఇబ్బందులు పడుతున్నది కార్మిక హక్కులు లేకుండా దోపిడిని తీవ్రతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఈ లేబర్ కోట్లను తెచ్చింది రోజుకు అతి తక్కువగా 178 రూపాయలుగా నిర్ణయించింది. ధరలు పెరుగుతున్న వేతనాలు పెరగడం లేదు, అంతర్జాతీయ కార్మిక సంస్థ వారానికి 35 గంటలు పని చేయాలని చెప్తుంటే యాజమాన్యం 90గంటలు పనిచేయమంటున్నారు. ఆంజనేయులు, బి.హనుమంతరావు, తిరుపతమ్మ, ఎర్రయ్యలు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## వైసీపీ కార్యాలయంలో మేడే వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



జిల్లా వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో మేడే సందర్భంగా జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ఎం.గురవయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైవీ సుబ్బారెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ చుండూరి రవిబాబు, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్, మాదాసి వెంకయ్య, సిటీ ప్రెసిడెంట్ కటారి శంకర్, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# పేదప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- దేశంలోనే అత్యధిక పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఎపి
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాలవిరాంజనేయ స్వామి

**సింగరాయకొండ,మే 1, ప్రభాతవార్త**



పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గురు వారం మండలంలో ని ఊళ్లపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తొలుత పింఛన్లను మంత్రి స్వామి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రజల వద్దకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. భారతదేశం లో ఏ రాష్ట్రము ఇవ్వని విధంగా అత్యధిక పించను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఈ రాష్టంలో 63 లక్షల మందికి 2717 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2,83 700 పింఛన్లకు 123 కోట్లు, నియోజకవర్గంలో 8900 మంది పింఛన్లకు మూడుకోట్లు 24 లక్షలు ఖర్చుచేస్తూ, ఈ గ్రామంలో 894 మందికి పింఛన్‌ను అందిస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి సాధ్యమైనదన్నారు. మొదట్లో 30 రూపాయలు ఉన్న పింఛన్‌ను నాలుగు వేలకు పెంచి, మత్స్య కారులుకు 50 సంవత్సరాలుకు పింఛన్ ఇచ్చి, మొదట్లో వేట నిషేధ సమయంలో 4000 ఇస్తున్న భృతిని ఎన్నికల హామీలు ఇచ్చిన హామీ మేరకు 20వేల రూపాయలను అందించడం జరిగిందన్నారు. తమిళనాడుకు చెందిన మత్స్యకారులు సోనా బొట్లు ద్వారా ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని మత్స్య సంపదను దోచుకుని వెళుతున్నారనే సమాచారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లగా వారిపై కేసులు నమోదు చెయ్యమని చెప్పరు. వెంటనే తమిళనాడు ప్రభుత్వం స్పందించి,సోనా బొట్లు ఏ లొకేషన్ కు వస్తున్నాయో ఫోటోలు తీసి పెడితే వారిపై చర్యలు తీసుకోవడానికి తమిళనాడు ప్రభుత్వం ముందుకు రావడం శుభ పరిణామం ఇది ఎన్డిఏ సాధించిన విజయంగా గుర్తు చేశారు. పేద ప్రజలు సొంత ఇంటికి కలను నిజం చేయాలని బీసీ పల్లికారులుకు 3లక్షలు, ఎస్సీలకు 3 లక్షలు, ఎస్టీలకు 3 లక్షలు 25వేలు,మిగిలిన కులాలుకు 2.50లక్షలు రూపాయి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. చాపల చెరువులకు ఒక్క రూపాయి యాభై పైసలుకు రాయితీ పై విద్యుత్ ను ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా బొట్లు మోటర్లు సబ్సిడీపై ఇస్తే గత ప్రభుత్వం అన్ని విస్మరించిందన్నారు. అదేవిధంగా అన్నిరకాల వృత్తులు వారిని గుర్తించి పింఛన్ మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య,ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ, మురళి, కార్యదర్శి సైదులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలను త్వరితగతిన పరిష్కారిస్తాం

- స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇన్‌ఛార్జ్ సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు

**మద్దిపాడు, మే 1, ప్రభాతవార్త**





మండలంలో స్పెషల్ చీఫన సెక్రటరీ జోనల్ ఇన్‌ఛార్జ్ సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఆయన నాగులుప్పలపాడు మండలంలోని కొత్తకోట గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మండలంలోని గుండ్లపల్లి గ్రోత్ సెంటర్లో ఉన్న అంజలీ గ్రానైట్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. గ్రానైట్ ఎగుమతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన గుండ్లకమ్మ రిజార్వాయర్ వద్దకు చేరుకుని అక్కడ స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు. ఈ క్రమంలో వారు తాము చేపలు పట్టుకుంటున్న రిజర్వాయర్‌లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి చేపలు పడుతున్నారని వారిని పంపివేయాలని కోరారు. రిజర్వాయర్ పరిసరాలలో తాము చేపలు అమ్ముకోవడానికి ఎక్కడా నీడ లేకుండా పోయిందని అందువలన తమకు షెల్టర్లు ఏర్పాటు చేస్తే అక్కడే చేపలు అమ్ముకుంటామని వారు స్పెషీఫ్ సెక్రటరీని కోరారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆయన కలెక్టర్ తమీమ్ అన్సారియాకు సూచించారు. అనంతరం ఆయన నేరుగా మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఔట్ పేషెంట్లను రిజిస్ట్రేషన్ చేసే విధానం గురించి ప్రత్యేక యాప్‌ల గురించి ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం ల్యాబ్‌ను పరిశీలించి ఎన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎంత సమయం తీసుకుంటుంది అన్న విషయాలను దగ్గరగా పరిశీలించారు. అనంతరం ఫార్మసీ రూమ్‌ను సందర్శించి అక్కడ రోగులకు ఇస్తున్న మందులను పరిశీలించి ఆన్‌లైన్ చేస్తున్నారా లేదా అన్న అంశాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మండవ జయంతిబాబు, మత్స్యకార జేడీ శ్రీనివాసరావు, డీఎం హెచ్‌ఓ టి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వరప్రసాద్, డీటీ డి.అజయ్‌కుమార్‌రెడ్డి, స్థానిక పంచాయతీ సెక్రటరీ షేక్ నూరుల్లా, మండల, గ్రామ స్థాయి వైద్య రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషిచేస్తా

- రాష్ట్ర కమ్మ సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ మురళీకృష్ణ

**ఒంగోలు, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఉన్న అన్ని కమ్మ సంఘాలను కలుపుకుని, అందరిక సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతన రాష్ట్ర కమ్మ సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్మల్‌నగర్‌లోని కార్యాలయంలో పత్రికా సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్‌గా ఎన్నికైన మండవ మురళీకృష్ణకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 12 హాస్టల్స్ ఉన్నాయని ఈ సంఖ్య నీ పెంచుతామని అన్నారు. ఈ ట్రస్ట్ ప్రధానంగా 4 అంశాలకు ప్రాధాన్యత ఇస్తుందని విద్య, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని, ఎవరైతే మెరిట్‌లో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని అన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ మురళీకృష్ణ సమర్ధవంతంగా సేవా కార్యక్రమాలు చేపడతారని నమ్మకంతో వారికి ఈ బాధ్యతలు పెద్దలు ఇచ్చారని, అనతి కాలంలో ప్రకాశం జిల్లా సంఘానికి గుర్తింపు తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిడిపోతు వెంకటేశ్వర్లు, అలా హనుమంతరావు, కాట్రగడ్డ రఘుపతి రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, అబ్బూరి నవీన్, నాగుబోయిన భాస్కరరావు,పావులూరి పద్మజ, వద్దెంపూడి సుజాత, మండవ సుబ్బారావు, బొడ్డపాటి వెంకట్, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, అంగళకుర్తి నరసింహారావు, కరిచేటి చంద్రశేఖర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నగరంలోని వివిధ సంఘాల ప్రముఖులు మురళీకృష్ణని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## అడ్మిషన్లకు తిరగలేక.. డీఎస్సీ చదవలేక ప్రైవేటు ఉపాధ్యాయులు..అధ్యాపకుల సతమతం

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఐదేళ్లుగా ఉద్యోగార్ధులు ఆశగా ఎదురు చూస్తున్న మెగా డీఎస్సీ నోటీఫికేషన్‌ను ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పాఠశాలలో 16347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. ప్రకాశం జిల్లాలో 682 పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో అభ్యర్ధులు డీఎస్సీ సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కొందరు కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటుంటే మరికొందరు ఇంటి వద్దనే ఉండి చదువుతున్నారు. అయితే డీఈడీ పూర్తి చేసి ప్రైవేటు పాఠశాలలో, కళాశాలల్లో టీచర్లు, అధ్యాపకులుగా పని చేస్తున్న కొందరు అభ్యర్ధులు మాత్రం అడ్మిషన్ల పేరుతో గ్రామాల్లో తిరుగుతున్నారు. అడ్మిషన్ల పేరితో సంబంధిత స్కూల్ యాజమాన్యాలు ఒత్తిడి తెస్తుండటంతో వారు సతమతమవుతున్నారు. జూన్ 6వ తేదీ నుండి జూలై 6వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో డీఎస్సీ పరీక్షలు జరగనున్నాయి. అంటే పరీక్షల ప్రారంభానికి మరో నెల రోజులు సమయం మాత్రమే ఉంది. ఈ నెల రోజులు ఇంటి వద్దనే ఉండి చదువుకోవాలని అనుకుంటున్నా తమకు కుదరడం లేదని ప్రైవేటు టీచర్లు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో 825 వరకు ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ఇందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై అడ్మిషన్ల ఒత్తిడి ఉండటంతో ఏమి చేయాలో తెలియడం లేదని అంటున్నారు. పోని ప్రైవేటు ఉద్యోగం వదిలేసి చదువుకుందామంటే డీఎస్సీ రాకుంటే తరువాత పరిస్థితి ఏమిటనే సందిగ్ధంలో ఉన్నారు. వచ్చే ఏడాది విద్యాసంవత్సరంలో టీచర్‌గా కొనసాగాలంటే వేసవి సెలవుల్లో అడ్మిషన్లు తీసుకురావాలని సంస్థలు టార్గెట్ పెడుతున్నాయి. అలా తెచ్చిన వారికి కొన్ని సంస్థలు పూర్తిస్థాయి జీతాలు ఇస్తుండగా మరికొన్ని సంస్థలు మాత్రం సగం జీతాలు ఇస్తున్నాయి. అడ్మిషన్లకు తిరగని వారి విషయంలో స్కూళ్లు రీఓపెనింగ్ సమయంలో విద్యాసంస్థలు తీసుకున్న నిర్ణయమమే శిరోధార్యం. డీఎస్సీ అనేది నిరుద్యోగ యువతకు ఒక వరం. రాష్ట్ర ప్రభుత్వం 16347 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రతి ఒక్క అభ్యర్థి ప్రిపరేషన్ కావాలని కోరుకుంటున్నారు. కానీ ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేస్తున్న కొందరు అభ్యర్ధులు మాత్రం అడ్మిషన్ల కోసం తిరగాల్సి వస్తుంది. వారు డీఎస్సీకి చదువుకునేలా మేనేజ్‌మెంట్ అవకాశం ఇవ్వాలి. ప్రైవేటు విద్యా సంస్థల మధ్య పోటీతో సిబ్బంది నగిలి పోతున్నారు. అడ్మిషన్ల పేరుతో వారిని తీవ్రంగా ఒత్తిడికి గురి చేయడం తగదు. ఎండలు తీవ్రంగా ఉన్నా అడ్మిషన్లకు పంపిస్తున్నారు. దీని వల్ల వారు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. డీఎస్సీకి చదువుకునేలా చూడాల్సిన బాధ్యత వారిపై కూడా ఉంది.

## బ్యాంకు ఈఎంఐలు కట్టలేక చోరీ

- అప్పు తీర్చాలని నిందితులు పథకం ప్రకారం చోరీ
- ఇద్దరు నిందితులు అరెస్టు
- 125 సవర్ల బంగారం, రూ.1.50 లక్షల నగదుస్వాధీనం
- రూ.1 కోటి విలువు గల సొత్తు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు

**చీరాల, మే 1, ప్రభాతవార్త**




బ్యాంకులో తీసుకున్న నగదు ఈఎంఐలు కట్లలేక ఇద్దరు యువకులు దొంగతనానికి పాల్పడ్డారు. వాళ్లే కరెంటు కట్ చేసి మరలా కరెంటు పని చేస్తున్నట్లు ఇంటి యజమానులను నమ్మించి వెళ్లిపోయి తిరిగి వచ్చి దొంగతనానికి పాల్పడి ఆధారాలు దొరకకుండా కారం పొడి సైతం చల్లి వెళ్లారు. యువకులు ఇద్దరిది మొదటి నేరం కావడం ఆపై పోలీసులు తమదైన శైలిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ విషయంపై చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషనలో గురువారం అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వరరావు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. చీరాల మండలం పువ్వాడ వారి వీధిలో నివాసం ఉంటున్న మువ్వల శివప్రసాదరావు అనే వ్యక్తి ఇంటిలో చీరాల పట్టణం నవాబుపేట ఆరో లైన్‌కు చెందిన షేక్ ఆజాద్, పటాన్ మున్నీర్ చోరీకి పాల్పడ్డారని అన్నారు. నిందితులు ఇద్దరు వివిధ బ్యాంకులలోను, సోషల్ యాప్‌లోను, ఒక్కొక్కరు రూ.8లక్షల లోన్లు తీసుకున్నారు. లోన్ల ఈఎంఐ ఒత్తిడి ఎక్కువ కావడంతో కట్టేందుకు డబ్బులు లేక ఏదైనా దొంగతనం చేసి కట్టాలని ఇద్దరు యువకులు నిర్ణయించుకున్నారు. అదే తడువుగా నిందితులలో ఏ 1 షేక్ ఆజాద్ అనే వ్యక్తి బాధిత కుటుంబంతో ఆ ఇంటిలో కరెంటు పనిచేస్తూ సన్నిహితంగా ఉండేవాడు. ఈ నేపథ్యంలో బిర్యాని పాయింట్ నడుపుతున్న స్నేహితుడు మున్నీర్‌తో కలిసి చోరీ చేసేందుకు పథకం రచించారు.



పథకం ప్రకారమే బాధితుడు శివప్రసాదరావు ఇంటిలో గత నెల 30వ తేదీ రాత్రి 8గంటల సమయంలో నిందితుడు ఆజాద్ విద్యుత్ వైరు తొలగించారు. దీంతో బాధితుడు ఇంటిలో కరెంటు పోయిందని తెలిసిన వ్యక్తి అని బాధితుడు ఆజాద్‌ను ఇంటికి పిలిపించుకుని భాగు చేయాలని కోరారు. అయితే ఆ పాటికే ఆజాద్ తన స్నేహితుడైన మున్నీరును చీకటిలో బాధితుడు ఇంటిలోని ఓ గదిలో రాకోమని మున్నీరుకు సలహా ఇచ్చారు. అనంతరం కరెంట్ బాగు చేయడంతో బాధితుడు ఉడ్ నగర్‌లోని హాస్పిటల్‌కు బయటకు వెళ్తుండగా వారితో పాటే ఆజాద్ కూడా ఏమి తెలియనట్లు బయటికి వచ్చేశాడు. ఆ పాటికే ఇంటిలో ఉన్న మున్నీర్ కబోర్డులో ఉన్న బంగారు నగదు, నగదు తీసుకుని పోలీసులకు ఆనవాలు లభించకుండా సినిమా పట్టిలో కారంపొడి చల్లి బయటకి వచ్చాడు. ఆజాద్ వద్ద ఉన్న స్కూటి పైన ఇద్దరు అక్కడ నుండి పరారయ్యారు. అయితే బాధితుడు హాస్పిటల్ నుండి ఇంటికి తిరిగి వెళ్లే సరికి ఇందులో కారం పొడి చల్లి ఉండటం, కబోర్డులో ఉన్న నగదు, బంగారం కనిపించకపోవడంతో దొంగతనం జరిగిందని పోలీసులకు వెంటనే సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వన్ టౌన్ సీఐ సుబ్బారావు సూచనలతో ఎస్సై రాజ్యలక్ష్మీ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి క్లూస్ టీం ద్వారా దర్యాప్తు చేపట్టింది. అయితే గురువారం కొత్తపాలెం వద్ద నిందితులు సంచరించినట్లు సీఐ సుబ్బారావుకు సమాచారం అందటంతో సిబ్బంది సాయంతో నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 125 సవర్ల బంగారం, రూ.1.50 లక్షల నగదు, మొత్తం సుమారు రూ.1 కోటి విలువ గల సొత్తును, రెండు స్కూటీలు స్వాధీనం చేసుకున్నారు. అయితే కేసు నమోదైన 24 గంటల్లోపు నిందితులను అరెస్టు చేయడంతో పాటు చోరీ సొత్తు మొత్తాన్ని స్వాధీనం చేసుకున్న సీఐ సుబ్బారావును, ఎస్సై రాజ్యలక్ష్మీ, సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు. అయితే యువత ఈజీ మనీ కోసం సోషల్ యాప్, బ్యాంకు రుణాలను తీసుకుని ఈఎంఐలు తిరిగి చెల్లించలేక కొందరు ఆత్మహ్యతలకు పాల్పడుతుండగా మరికొందరు దొంగతనాలకు పాల్పడుతూ జీవితాలు పాడు చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

# ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి

**- గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల**



**బల్లికురవ, మే 1, ప్రభాతవార్త**
మే 2వ తేదీన అమరావతిలో జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన బల్లికురవ గ్రామంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. అమరావతి నిర్మాణం రాజధానికి పూర్వ వైభవం మహాకూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లినీడి గోవిందరావు, మంత్రి వ్యక్తిగత సహాయకులు కుక్కపల్లి శ్రీనివాసరావు, ఎంపీడీఓ కుసుమకుమారి, తహశీల్దార్ రవినాయక్, సీనియర్ నాయకులు గొట్టిపాటి లక్ష్మయ్య, బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు, పార్టీ అధ్యక్షులు ఇజ్రాయిల్, యువత అధ్యక్షుడు హనుమంతరావు, నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి, కోయి పేరయ్య, పావులూరు ఏడుకొండలు, దద్దాల అంజయ్య, దద్దాల విజయ్, మండలపు సుధాకర్, ఇప్పల అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్పౌజ్ పెన్షన్ పంపిణీ



**బల్లికురవ, మే 1, ప్రభాతవార్త**
మండలంలోని నక్కబొక్కలపాడు పంచాయతీ పరిధిలో సోమలకృష్ణ గతనెల 6వ తేదీన మరణించారు. కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం స్పౌజ్ పెన్షన్ ఆప్షన్స్ తీసుకురావడంతో అతని భార్య సోమల వెంకటలక్ష్మీ అర్హురాలుగా భావించి అప్లై చేయడం జరిగింది. ఈ నెలలోప్రభుత్వం ఆమెకు రూ.4వేలు మంజూరు చేయడం జరిగింది. దానితో పాటు కూతురికి వికలాంగుల పెన్షన్ రూ.6వేలతో కలిపి మొత్తం రూ.10వేలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూళిపాళ్ల బుల్లిరామయ్య,మండలం తెలుగు యువత అధ్యక్షుడు దూళిపాల హనుమంతరావు, నీటిసంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి, పంచాయతీ సెక్రటరీ షేక్ మీరావలి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన గ్రంధాలయ సంస్థ చైర్మన్



**బల్లికురవ, మే 1, ప్రభాతవార్త**
రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట కోటేశ్వరరావు, స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వృద్ధాప్య పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి మోడీ పాల్గొని అమరావతి పునర్నిర్మాణ సభకు పార్టీశ్రేణులను సమాయత్తం చేసే కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం బల్లికురవ వచ్చారు. కార్యక్రమం అనంతరం పెన్షన్ పంపిణీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుసుమకుమారి, పార్టీనేతలు లక్ష్మయ్య, బల్లికురవ సర్పంచ్ పందిరి అంజిబాబు, నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి, దద్దాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ఆధారంగా పంటలు వేసుకోవాలి



**తాళ్లూరు, మే 1, ప్రభాతవార్త**
భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగుచేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు సూచించారు. మండలంలోని తాళ్లూరు ,కొర్రపాటివారిపాలెం, మల్కాపురం గ్రామాల్లో గురువారం ఆయన భూసార పరీక్షల కోసం మట్టి నమూనాలు వీఏఏలు సేకరించారు. మండలంలోని 14 రైతు సేవా కేంద్రాల్లో 804 మట్టి నమూనాలు సేకరించేందుకు టార్గెట్ ఇవ్వగా 56 నమూనాలు స్వీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. భూసార పరీక్షలతో మట్టిలో ఉన్న పోషఖాల విలువ తెలుస్తుందని, తదనుగుణంగా ఎరువులు వేస్తే పెట్టుబడి తగ్గి, దిగుబడి పెంచుకోవచ్చన్నారు.మట్టి నమూనా పరీక్షించేందుకు నిర్దేశించిన యాప్‌లో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న రైతుల పొలాల్లో నమూనాలు సేకరించి భూసార పరీక్షల ఆధారంగా ప్రభుత్వం సూక్ష్మపోషకాలను రాయితీపై అందిస్తుందని తెలిపారు.మట్టి నమూనా ఫలితాలు తెలుసుకుని రైతులు తమ పొలాలకు పోషక విలువలు ఎంత మేరకు ఉన్నాయో, ఎంత మోతాదులో ఎరువులు వాడుకోవాలో తెలుసుకుని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు వెంకట్రావు, అశోక్, రైతులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య కోసం దరఖాస్తు చేసుకోవాలి



**తాళ్లూరు, మే 1, ప్రభాతవార్త**
అర్హులైన పిల్లల కోసం మండలంలోని 8 ప్రైవేటు పాఠశాలలో 1వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ జి.సుబ్బయ్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 25 శాతం సీట్లు బలహీన వర్గాలకు కేటాయించాలని, 2025-26 విద్యాసంవత్సరంలో పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2019 జూన్ 2 నుండి 2020 మే 31 మధ్యన జన్మించి ఐదు సంవత్సరాలు నిండిన బాలలు అర్హులని తెలిపారు. మే 2 నుండి 19వ తేదీ వరకు గ్రామ సచివాలయాలు,మీ సేవా సెంటర్లలో సీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని ఆయన కోరారు.


# కొందరి జన్మలు ఏదో ఒక మేలు కలిగిస్తూనే ఉంటాయి

**- ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో రక్తదానాలు**




**పెద్దదోర్నాల, మే 1, ప్రభాతవార్త**
సూదినిమూట గట్టిన ఎలా దాగదో దానధర్మాలు చేసే వ్యక్తులు కూడా దాగరనేది రుజువు చేశారు ఇద్దరు జర్నలిస్టులు. ఆ ఇద్దరు యర్రగొండపాలెంలో గురువారం జరిగిన ఎమ్మెల్యే చంద్రశేఖర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని రక్తదానం చేసి తమ దాతృత్వం చాటుకున్నారు. అదే క్రమంలో కొందరి జన్మలు సమాజానికి ఏదో ఒక మేలు కలిగించే దిశగా ఉంటాయని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు రుజువు చేశాయి. ఆయన పుట్టిన రోజును పురస్కరించుకొని వివిధ రక్తదానాలు చేసారు. ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడిన వారవుతారనేది వైద్యోక్తి, రక్తదానం ఒక పవిత్రమైన ప్రాణాలను నిలబెట్టే వర్మ. ఒక సారి రక్తదానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చు. పెద్దదోర్నాల మండలానికి చెందిన టీవీ 7 ఎల్లక్సాన్ మీడియా జర్నలిస్టు డోలు శ్రీకాంత్, అక్షర ప్రతిభ ప్రింట్ మీడియా రిపోర్టర్ దగ్గుల శివప్రసాదరెడ్డి(బిట్టు)లు యర్రగొండపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. యువకుల ఇటువంటి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు.

# విజయమ్మ ఆదరణ స్తుతి కూడికకు విచ్చేసిన మాజీ మంత్రి సురేష్



**జరుగుమల్లి, మే 1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన జరుగుమల్లిలో వైఎస్సార్సీపీ నాయకులు తగరం రామేసు తల్లి గారైన తగరం విజయమ్మ ఆదరణ స్తుతి కూడికకు మాజీ మంత్రి, రాష్ట్ర పీఏసీ సభ్యులు, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ విచ్చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కుటుంబ సభ్యులకు ఆదరణ, ఓదార్పు కలిగించే మాటలను అందించారు. ఈకార్యక్రమంలో మండలకన్వీనర్ఎన్నిక శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి పున్నారావు, గ్రామ ఉప సర్పంచ్ దుంపా అనిల్ కుమార్‌రెడ్డి, బత్తిన మదన మోహన్‌రావు, రామచంద్రయ్య, జైపాల్, నదరం గోవింద, జి.ఏలిషా, కల్లగుంట శ్రీనివాసరావు, కిరణ్, మండలంలోని వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైవీ, పల్లెర్ల జన్మదిన వేడుకలు



**మర్రిపూడి, మే 1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన మర్రిపూడిలో గురువారం రాజ్యసభసభ్యులు వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర ఆగ్రో అభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ పల్లెర్ల నరసింహారెడ్డిల జన్మదిన వేడుకలు మర్రిపూడిలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ మండల అధ్యక్షుడు ఇనుకుల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన కేకును కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పల్లక ఐనిరెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, ఇనుకొల్లు వెంకటేశ్వర్లు, పూనూరు బ్రహ్మానందరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దదోర్నాల ఎమ్మెల్యే చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు



**పెద్దదోర్నాల, మే 1, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గ శాసన సభ్యులు, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు పెద్దదోర్నాల మండలవైకాపా శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దదోర్నాల మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి, యర్రగొండపాలెం నియోజక వర్గ వైకాపా టీయుసీ అధ్యక్షుడు షేక్ షేక్షావలి ఆధ్వర్యంలో తొలుత స్థానిక నటరాజ్ సెంటర్లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దదోర్నాల మండలంలోని వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఒకటవ తరగతి ప్రవేశానికి
# పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయింపు

**పొన్నలూరు, మే 1, ప్రభాతవార్త**
విద్యా హక్కు చట్టం 2009 12(1)సీ ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి పొన్నలూరు మండలంలో కల 2 ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతికి 25 శాతం సీట్లు ఉచిత ప్రవేశాలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నెల 2వ తేదీ నుండి 19వ తేదీ వరకు దరఖాస్తులు హెచ్‌టీటీపీఎస్://సీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్ ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. 2/6/2019 నుండి 31/5/2020 మధ్య జన్మిచి ఉండాలి. పాఠశాల సమీప ప్రాంతంలో నివసించేవారు అయి ఉండాలి. అనాథ పిల్లలు, హెచ్ఐవీ బాధితులు, దివ్యాంగులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ మైనార్టీ, ఓసీలలో అల్పాదాయ వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు సమర్పించడానికి తల్లిదండ్రుల ఆధార్ కార్డు ఓటర్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర కార్డు సమర్పించవలసి ఉంటుంది. కావున అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా మండల విద్యాధికారి రవిచంద్రబాబు కోరారు.

# దేశాభివృద్ధికి విద్యా విజ్ఞానం కీలకం

**- రాష్ట్ర ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న)**



**మద్దిపాడు, మే 1, ప్రభాతవార్త**
దేశాభివృద్ధికి విద్యా విజ్ఞానం కీలకం అని రాష్ట్ర ప్రజా నాట్యమండలి గౌరవ అధ్యక్షులు నల్లూరు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పెద్దకొత్తపల్లి పంచాయతీ మారెళ్ళగుంటపాలెం ఆసరా నందు 9,10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషన లెక్కలలో సమ్మర్ కోచింగ్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆసరా అధ్యక్షుడు చిడిపోతు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజం,దేశం అభివృద్ధి చెందాలంటే విద్య అత్యంత ప్రధానమైనదని అన్నారు. చదువుతో పాటు ఇంగ్లీష్‌లో మాట్లాడటం చక్కగా వ్రాయగలిగినప్పుడు కార్పొరేట్ సంస్థలు ఉద్యోగాలు ఇస్తాయని చెప్పారు. అదేవిధంగా లెక్కలు కూడా అత్యంత ప్రధానమైనది అని ఇంజనీర్లు ఎక్కువగా ఉంటే దేశాభివృద్ధి అవుతుందని ఆయన చెప్పారు. మేధావి వర్గం అధికంగా ఉన్న యూరప్, అమెరియాలో ప్రపంచంలో ముందున్నాయని గుర్తు చేశాడు. కాబట్టి 9,10వ తరగతిలో విద్యార్థులకు ఇంగ్లీష్ లెక్కలలో సమ్మర్ కోచింగ్ ఇవ్వడానికి ఆసరా నిర్ణయించిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని నల్లూరి వెంకటేశ్వర్లు కోరారు. ప్రముఖ పర్యావరణ వేత్త ఎన్విరాన్‌మెంట్ మాసపత్రిక సంపాదకులు పొత్తూరు నారాయణ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో తన విజ్ఞానాన్ని ప్రత్యేకించి ఇంగ్లీషు నైపుణ్య స్థాయి పెంచుకోగలిగినప్పుడే రాణించగలదని స్పష్టం చేశారు. పెద్దకొత్తపల్లి హైస్కూల్ హెడ్‌మాస్టర్ మాట్లాడుతూ పిల్లలు హైస్కూల్ విద్యలోనే గట్టి పునాది ఏర్పరచుకుంటే కాలేజీలలో ఇంజనీరింగ్ మెడికల్ తదితర సాంకేతిక విద్యలలో ప్రావీణ్యం సంపాదిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసరా ట్రెజరర్ సింగయ్య, రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ సందేశాలు ఇచ్చారు. సభ ప్రారంభానికి ముందుగా ఆసరా సహాయ కార్యదర్శి ఎంసీ వెంకటేశ్వర్లు, ఇంగ్లీషన లెక్కలలో సమ్మర్ కోచింగ్ యొక్క ప్రాధాన్యతను గురించి వివరించి అతిధులకు స్వాగతం పలికారు. ఉచిత వేసవి శిక్షణ తరగతులకు 27 మంది విద్యార్థులు హాజరైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఇంగ్లీషన మాస్టర్ ఆదినారాయణ లెక్కల మాస్టర్ చంద్రమౌళి క్లాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆశా కేంద్రం కమిటీ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రీసార్ట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**- టీడీపీ మండల అధ్యక్షులు మండవ జయంతిబాబు**




**మద్దిపాడు, మే 1, ప్రభాతవార్త**
గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర రాజధాని అయినటువంటి అమరావతి నిర్మాణం ఏర్పాట్లలో భాగస్వామ్యం కాకపోగా మూడు రాజధానుల పేరుతో అమరావతి నిర్మాణాన్ని నిర్వీర్యం చేసిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంతిబాబు పేర్కొన్నారు. శుక్రవారం నాడు రాజధాని అమరావతిలో నిర్వహించబోయే రాజధాని పున:ప్రారంభం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సందర్భంగా స్థానిక మండల పరిషత్ సమావేశం హాల్ నందు మండలంలోని వివిధ శాఖ అధికారులతో ఎంపీడీఓ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక మండల కేంద్రం నుంచి రాజధాని అమరావతికి వెళ్లే క్రమంలో కూటమి ప్రభుత్వం బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని రాజధాని పున:ప్రారంభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జయంతిబాబు మండల ప్రజలను కోరారు. ఉదయం 8గంటలకు స్థానిక మండల కేంద్రం నుంచి బస్సులు బయలు దేరుతాయని ఎంపీడీఓ, డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశం నందు స్థానిక డీటీ బి.అజయ్‌కుమార్‌రెడ్డి, ఏటీఎం కాకుమాను సుబ్బారావు, ఏపీవో ధనుంజయ్ వర్మ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ విభాగ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుమ్మిత అంజిరెడ్డి



**దర్శి, మే 1 ,ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పదవుల భర్తీలో భాగంగా పలు నియామకాలను చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్ర మున్సిపల్ విభాగ కమిటీలో వివిధ హోదాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుండి పలువురి పేర్లను ప్రకటించింది.దర్శి నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డిని రాష్ట్ర మున్సిపల్ విభాగ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ కమిటీలో అన్ని జిల్లాల నుండి 19మంది సభ్యులను ప్రకటించగా అందులో మొట్టమొదటి వ్యక్తి కుమ్మిత అంజిరెడ్డి కావడం విశేషం. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుండి పార్టీకి ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం రాష్ట్ర మున్సిపల్ విభాగ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నేడు ప్రకటించింది. ఈ సందర్భంగా దర్శి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకి,ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డికి, వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ విభాగంలో పార్టీని బలోపేతం చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కుమ్మిత అంజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కుమ్మిత అంజిరెడ్డి, దర్శి నియోజకవర్గం వైసీపీ నాయకులు, దర్శి మండల వైసీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

# దాచూరి రామిరెడ్డి స్మారకోపన్యాస సభకు తరలిరండి



**దర్శి, మే 1, ప్రభాతవార్త**
స్థానిక యూటీఎఫ్ భవన్ వద్ద మేడే సందర్భంగా యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు దర్శి డివిజన్ పక్షాన శుభాకాంక్షలు తెలియజేసి యూటీఎఫ్ నిర్మాత, ఎస్‌టీఎఫ్ఐ జాతీయ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ అయిన దాచూరి రామిరెడ్డి 9 వ వర్ధంతి సందర్భంగా దర్శి డివిజన్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా యూటీఎఫ్ శాఖ పక్షాన స్మారకోపన్యాస సభను నిర్వహిస్తున్నామని జిల్లా కార్యదర్శులు మీనిగ శ్రీను, టి.రాజశేఖర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ వస్తున్నారని ఈ సభలో విద్యారంగ పరిణామాలు, 2025 బదిలీల చట్టం, రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం, దాచూరి ఉపాధ్యాయ ఉద్యమమానికి చేసిన సేవలను స్మరించుకోవడం మొదలైన అంశాలపై వివరించడం జరుగుతుంది. కావున దర్శి డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి తరలి రావాలని ఉదయం 9గంటలకు పాతకోట ఆవరణలో దాచూరి పేరు మీద దర్శి యూటీఎఫ్ డివిజన్ తరుపున చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తదుపరి గడియారస్తంభం వద్ద గల పీజీఎన్ కాంప్లెక్స్‌లో స్మారకోపన్యాస సభ జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కే.శ్రీనివాసరావు,ప్రధానకార్యదర్శి పి.కాశీం,కోశాధికారికే.రామారావు, గౌరవ అధ్యక్షులు ఎం.యల్ల మందారెడ్డి, కార్యదర్శి విజయ్ భాస్కర్, కే.రోశయ్య, రామాంజనేయులు, వీరాంజనేయులు, సీనియర్ బాధ్యులు వి.రామిరెడ్డి, ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపాలెంలో ప్రసన్నాంజనేయస్వామి ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠ



**పొన్నలూరు, మే 1, ప్రభాతవార్త**
మండలంలోని నాగిరెడ్డిపల్లిపాలెం గ్రామంలో గురువారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో, భక్తులు హనుమాన్ చాలీసా పారాయణాలతో గ్రామ ప్రారంభంలో 23 అడుగుల ప్రసన్నాంజనేయస్వామి వారి ఏకశిలా విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. భక్తిశ్రద్ధలతో మండలంలోని భక్తులు, గ్రామంలోని ప్రజలు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

# రాతి ముఖమండపానికి విరాళం



**అద్దంకి , మే 1, ప్రభాతవార్త**
ప్రసిద్ధపుణ్యక్షేత్రమై సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి రాత్రి ముఖమండప నిర్మాణం కొరకు అద్దంకికి చెందిన చల్లాపల్లి శ్రీనివాసరావు ధర్మపత్ని వీరాంజమ్మలు ఆలయ ఎసి తిమ్మానాయుడుకు రు.1,00,116లు గురువారం ఆలయ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి బంధువులు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# పెన్షన్‌లు పంపిణీలో జగన్‌మోహనరావు



**జె.పంగులూరు , మే 1 ,ప్రభాతవార్త**
మండలంలోని ముప్పవరం గ్రామంలో రాష్ట్రవిద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ అదేశాల మేరకు గురువారం పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముప్పవరం ఎస్.సి. కాలనీలో టిడిపి నాయకులు గరివిడి జగన్‌మోహన్‌రావు పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో రోడ్ల పునర్‌నిర్మాణానికి 9.85 కోట్ల మంజూరు

**అద్దంకి , మే 1, ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గంలో రోడ్ల పునర్ నిర్మాణానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నుండి 9.85కోట్ల మంజూరు చేస్తూ ప్రభుత్వం జిఒను విడదల చేసింది. అద్దంకి మండలంలోని శాంతినగర్, వెంపరాల, ఉప్పలపాడు, మైలవరం రోడ్లకు 5.10కోట్లు, బల్లికురవ మండలంలోని కొప్పెరపాడు నుండి కొత్తూరు, వెలమవారిపాలెం, జమ్మలమడక వరకు 4.75కోట్లు మంజూరు చేసినట్లు 309 జిఒలో పేర్కొన్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# సిబిజి ప్లాంట్ కొరకు ఆస్ట్రేలియ సంస్థ ఆర్వ్సిస్ 150 కోట్ల పెట్టుబడి

**- మంత్రి గొట్టిపాటితో ఆస్ట్రేలియ ప్రతినిధుల భేటి**



**అద్దంకి ,మే 1, ప్రభాతవార్త**
ఆస్ట్రేలియకు చెందిన ఆర్వ్సిస్ గ్రూపు ఆంధ్రప్రదేశ్‌లో కంప్రెస్ట్ బయోగ్యాస్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఆమేరకు గురువారం తాడేపల్లిలో మం త్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఆ సంస్థ ప్రతినిధులు బేటి అయి చర్చించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటు వున్న విస్తృతమైన అవకాశాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆ సంస్థల ప్రతినిధులకు వివరించారు. 12 నుండి 20 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్లాంట్‌లను సుమారు 150 కోట్ల పెట్టుబడితో నెలకొల్పుతామని ఆగ్రూపు ప్రతినిధులు మంత్రి వివరించారు. వీరిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందించారు.

# మత్స్యకారుల సమస్యలను త్వరితగతిన పరిష్కారిస్తాం

**- స్పెషల్ చీఫ్ సెక్రటరీ జోనల్ ఇన్‌ఛార్జీ సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు**



**మద్దిపాడు, మే 1, ప్రభాతవార్త**
మండలంలో స్పెషల్ చీఫన సెక్రటరీ జోనల్ ఇన్‌ఛార్జ్ సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఆయన నాగులుప్పలపాడు మండలంలోని కొత్తకోట గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మండలంలోని గుండ్లపల్లి గ్రోత్ సెంటర్లో ఉన్న అంజలీ గ్రానైట్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. గ్రానైట్ ఎగుమతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన గుండ్లకమ్మ రిజార్వాయర్ వద్దకు చేరుకుని అక్కడ స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు. ఈ క్రమంలో వారు తాము చేపలు పట్టుకుంటున్న రిజర్వాయర్‌లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి చేపలు పడుతున్నారని వారిని పంపివేయాలని కోరారు. రిజర్వాయర్ పరిసరాలలో తాము చేపలు అమ్ముకోవడానికి ఎక్కడా నీడ లేకుండా పోయిందని అందువలన తమకు షెల్టర్లు ఏర్పాటు చేస్తే అక్కడే చేపలు అమ్ముకుంటామని వారు స్పెషీఫ్ సెక్రటరీని కోరారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆయన కలెక్టర్ తమీమ్ అన్సారియాకు సూచించారు. అనంతరం ఆయన నేరుగా మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఔట్ పేషెంట్లను రిజిస్ట్రేషన్ చేసే విధానం గురించి ప్రత్యేక యాప్‌ల గురించి ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం ల్యాబ్‌ను పరిశీలించి ఎన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఎంత సమయం తీసుకుంటుంది అన్న విషయాలను దగ్గరగా పరిశీలించారు. అనంతరం ఫార్మసీ రూమ్‌ను సందర్శించి అక్కడ రోగులకు ఇస్తున్న మందులను పరిశీలించి ఆన్‌లైన్ చేస్తున్నారా లేదా అన్న అంశాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మండవ జయంతిబాబు, మత్స్యకార జేడీ శ్రీనివాసరావు, డీఎం హెచ్‌ఓ టి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వరప్రసాద్, డీటీ డి.అజయ్‌కుమార్‌రెడ్డి, స్థానిక పంచాయతీ సెక్రటరీ షేక్ నూరుల్లా, మండల, గ్రామ స్థాయి వైద్య రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు



**సీఎస్‌పురం, మే 1, ప్రభాతవార్త**
గుంటూరు జిల్లా లామ్‌లోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను సీఎస్‌పురం కదిరి బాబురావు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కిషోరి బాలికలకు సమ్మర్ క్యాంపులు నిర్వహించాలి

**- సిడిపివో యం.పద్మవతి**



**యర్రగొండపాలెం,మే 1,ప్రభాతవార్త**
కిషోర్ వికాసం జీఎంఎస్‌కెలు ఎ.డబ్ల్యు,డబ్ల్యు, ఆశాలకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌ల సహకారంతో కిషోరి బాలకిలకు సమ్మర్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని యర్రగొండపాలెం సిడిపివో యం.పద్మవతి తెలిపారు.11 నుండి 18 సంవత్సరాల కిషోరి బాలికలను సర్వే చేసి వారిని గ్రూపులుగా విభజించి కిషోరి బాలికలకు సమ్మర్ క్యాంపులు నిర్వహించచాలని ఒక గ్రూపు ఐదు నుండి 20మంది ఉండాలని చిన్నగ్రూపులు అయితే ఒక లీడర్ పెద్ద గ్రూపు అయితే ఇద్దరు లీడర్స్‌ను పెట్టాలి గ్రామ కమిటీ కన్వీనర్ జీఎంఎస్‌కె,ఏడబ్ల్యు,డబ్ల్యు మరియు ఏఎన్ఎం,ఆశ,వివోఏలు,కమిటీ సభ్యులుగా ఉంటారని అమె తెలిపారు.

# సుందరయ్య భవన్‌కి కుర్చీలు బహుకరణ చేసిన ఎస్టీఆర్ మార్కెటింగ్ అధినేత సానికొమ్ము తిరుపతిరెడ్డి



**దర్శి, మే 1, ప్రభాతవార్త**
దర్శి సుందరయ్య భవన్ కి దర్శి ప్రముఖ వ్యాపార వేత్త ఎస్‌టీఆర్ మార్కెటింగ్ అధినేత సానికొమ్ము తిరుపతిరెడ్డి 10 కుర్జీలను బహుకరించారు. ఆయన మాట్లాడుతూ సుందరయ్య పేద ప్రజల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడం కోసం సుందరయ్య భవనం పని చేయడం ఆనందంగా ఉందని అందు కోసం మీ ఆఫీసు కుర్చీలు బహుకరణ మా అమ్మ సానికొమ్ము వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం చేస్తున్నామని తెలిపారు. సీపీఎం నాయకులు తాండవ రంగారావు మాట్లాడుతూ మా శక్తి మేరకు పేదల పక్షాన, సుందరయ్య ఆశయాల సాధనకు పని చేస్తున్నామని సానికొమ్ము తిరుపతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సీపీఎం జిల్లా నాయకులు కంకణాల ఆంజనేయులు, ఎల్ఐసీ యూనియన్ రాష్ట్ర నాయకులు రాగిపిండి రామకోటిరెడ్డి, సందు వెంకటేశ్వరరావు, పుల్లయ్య, తాండవ లక్ష్మి, కేవీ పిచ్చయ్య, ఉప్పు మోహన్‌రావు, షేక్ కాలేభాషా పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు



**దర్శి, మే 1, ప్రభాతవార్త**
దర్శి పట్టణంలోని ఎన్టీఆర్ భరోసాపెన్షన్ల పంపిణీ కార్యక్రమం గురువారం జరగగా ఈ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్‌దారులకి పెన్షన్‌ని పంపిణీ చేసిన దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు. ఈ సందర్భంగా ఆయన దీనిని ప్రతి అవ్వ తాతలు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, యాదగిరి వాసు, దారం సుబ్బారావు,సంగా తిరుపతిరావు, నారపుశెట్టి మధు,కౌన్సిలర్ వలిబాబు,శోభారాణి, బెల్ల శ్రీనివాసరావు, ఇత్తడి దినకర్, ఊరుపిండి మధు, కోటయ్య, చిన్న కాశీం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మహిళ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన లయన్స్‌క్లబ్



**దర్శి, మే 1, ప్రభాతవార్త**
లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో మే 1న గురువారం ఉదయం దర్శి మండలం లంకోజనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ చెందిన సారమ్మ అనే మహిళ రోజువారి పనుల నిమిత్తం ఆటోలో వెళ్తూ ఆటో బోల్తా పడి మృతి చెందింది. మృతి చెందిన మహిళ కుటుంబ సభ్యులను పరామర్శించి లయన్స్‌క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ సభ్యుల సహాయ సహకారంతో రూ.11000 రూపాయల నగదును ఆర్థిక సమ్మాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రూ.6వేలు ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మేడికొండ మల్లారెడ్డి, డాక్టర్ సద్ది తేజస్విని శివారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి వారిని సందర్భంగా క్లబ్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే ఈ కార్యక్రమానికి మరి కొంత ఆర్థిక సహాయం అందించిన లయన్ బిజ్జం నాగార్జునరెడ్డి లయన్ యనముల నర్సారెడ్డి లయన్ చింతా తిరుపతిరెడ్డి, సీనియర్ లయన్ మూదాటి ఆంజనేయులు,లయన్ చేరెడ్డి, ఇక్కారెడ్డి,లయన్ కల్లూరి,విద్యాసాగర్‌రెడ్డి,జిల్లా ఎన్విరాన్ మెంట్ చైర్‌పర్సన్ వీరిని కూడా క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన డాక్టర్ మల్లారెడ్డి, హాస్పిటల్స్ దర్శి,లయన్స్‌క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ధనిరెడ్డి వెంకటరెడ్డి, సిరి చాపల కాశీం సాహెబ్, జే.సుశీల, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతి ఎయిడెడ్ పాఠశాల కరస్పాడెంట్ మద్దులేటి మృతి



**అద్దంకి , మే 1,ప్రభాతవార్త**
అద్దంకి పట్టణంలోని బంగ్లారోడ్డులో గల రవీంద్రభారతి ఎయిడెడ్ పాఠశాల కరస్పాడెంట్ తోట మద్దులేటి (83) గురువారం మృతిచెందారు. ఈయన అద్దంకి ప్రాంతంలో 1969లో ఎయిడెడ్ పాఠశాలను ప్రారంభించారు. ఈ ప్రాంతంలో పలువురు ఉపాధ్యాయులు, ప్రముఖులు, విద్యావంతులు ఈయన ఎయిడెడ్ పాఠశాల నుండి వచ్చిన వారు కావడం విశేషం. మద్దులేటి మృతి పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రకాశం ఎయిడెడ్ పాఠశాల కరస్పాడెంట్ టంగుటూరి ప్రకాశం తదితరులు సంతాపాం తెలియజేశారు. శుక్రవారం ఉదయం 10.30గంటలకు మద్దులేటి అంతిమ సంస్కార కార్యక్రమం జరుగుతుందని కుటుంబసభ్యులు తెలియజేశారు.

## ఘనంగా వైవి జన్మదిన వేడుకలు



**అద్దంకి ,మే 1,ప్రభాతవార్త**
వైసిపి సీనియర్ నాయకులు, రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి జన్మదిన కార్యక్రమం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, 5మండలాల పార్టీ కన్వీనర్లు,కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని వైవి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా అద్దంకి పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం సమీపంలో వైవి జన్మదిన వేడుకల సందర్భంగా జువ్వి రాము ఆధ్వర్యంలో 3వేలమందికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామారావు, నాయక్, సిద్దార్ధ, శ్రీనివాసరావు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మిక దినోత్సవం వేడుకలు



**మద్దిపాడు, మే 1, ప్రభాతవార్త**
కార్మిక, కర్షక విధానాలకు వ్యతిరేకంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ విమర్శించారు. గురువారం మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి, మారెళ్ళ గుంటపాలెం, నర్సయపాలెం, అంజయ్య నగర్, తదితర గ్రామాలలో కార్మిక దినోత్సవం పురస్కరించుకుని సీపీఐ జెండాలను ఆవిష్కరించారు. మారెళ్ళగుంటపాలెం నల్లూరి అంజయ్య స్తూపం వద్ద గ్రామ శాఖ కార్యదర్శి నల్లూరి రామారావు, నర్సాయపాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద గ్రామ శాఖ సహాయ కార్యదర్శి నల్లబోతు శ్రీనివాసరావు, అంజయ్య నగర్ సీపీఐ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి అంగలకుర్తి వెంకటరావు, బస్టాండ్ సెంటర్ వద్ద జిల్లా సమితి సభ్యులు మద్దులూరి అంజయ్య, పెద్దకొత్తపల్లి గ్రామంలోని వంగలవారిదిబ్బ పార్టీ సీనియర్ సభ్యులు బండి కోటిరెడ్డి, బొడ్రాయి సెంటర్ వద్ద గ్రామ శాఖ సహాయ కార్యదర్శి నాతాని కోటిలింగం, అరుంధతి నగర్ వద్ద పార్టీ సీనియర్ సభ్యులు పూనూరి లేవి, మాజీ సర్పంచ్ కామ్రేడ్ నల్లూరి రామస్వామి విగ్రహం వద్ద గ్రామ శాఖ కార్యదర్శి నల్లజర్ల శ్రీనివాసరావు సీపీఐ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వతంత్ర ఉద్యమ కాలం నుండి కార్మికులు సాధించుకున్న పలు చట్టాలను రద్దు చేసి నాలుగులేబర్ కోడ్లను రూపొందించి కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. అదే విధంగా రైతుల వ్యతిరేక చట్టాలను రూపొందించి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పరం చేస్తుందని అన్నారు. మే నెల 20వ తేదీన కేంద్ర ప్రభుత్వం విధానాలకు నిరసనగా దేశ అర్ధ సమ్మెకు కార్మిక కర్షక సంఘాలు పిలుపునిచ్చాయని, కార్మిక, కర్షక శ్రేణులు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చీరాలలో ఘనంగా మేడే వేడుకలు



**చీరాల, మే 1, ప్రభాతవార్త**
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఏఐటీయుసీ ఆధ్వర్యంలో చీరాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ముంతావారి కూడలి వద్ద జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీ ప్రారంభించారు. డీజే కోలాహాలంతో ప్రపంచ కార్మికులారా ఏకం కండి నినాదాలతో జెండాలు చేతబూని కార్మికులు కధం తొక్కారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కోటి దాసును ఘనంగా సత్కరించారు. ఆనందోత్సహాల నడుమ నృత్యాలు చేస్తూ గులాంలు చల్లుకుంటూ ముందుకు కదిలారు. రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లు, అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేసిన జెండాను యూనియన్ అధ్యక్షులు కే.నాగరాజు జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ బోర్డును కార్యదర్శి భాను ఆవిష్కరించారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటీయుసీ చీరాల నియోజకవర్గ కార్యదర్శి బాసి పైడియా జెండాను ఆవిష్కరించారు. అనంతరం మేడే ప్రాధాన్యత గురించి బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు సందేశాన్ని ఇచ్చారు. సీపీఐ జెండాను సీనియర్ నాయకులు మేడా వెంకటరావు, ఏఐటీయుసీ జెండాను అనంతరం ర్యాలీగా బయలుదేరి చీరాల గడియారస్తంభం కూడలి వద్ద సీపీఐ 100 సంవత్సరాల వసంతంలో అమరవీరుల స్థూపాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయుసీ ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ ఆవిష్కరించారు. చీరాల నియోజకవర్గ సమితి శిలాఫలకాన్ని జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు మేడ వెంకటరావు, చీరాల పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్, అమరవీరుల శిలాఫలకాన్ని బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవ్గ సభ్యులు, ఏఐటీయుసీ ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ మాట్లాడారు. అనంతరం నూకరత్నం సుభాకర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అచ్యుతుని బాబురావు, కే.వీరాంజనేయులు, శ్రీమన్నారాయణ, ఎస్.శ్రీకాంత్, పున్నారావు, నాగమణి, మల్లేశ్వరి, సూరాడ శాంతి బత్తుల వీరమ్మ, మున్సిపల్ వర్కర్స్, సీపీఐ ఏఐటీయుసీ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం



**మార్కాపురం,మే 1,ప్రభాతవార్త**
ఏఐటియుసి రాష్ట్ర నాయకులు అందే నాసరయ్య, జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశింల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో కార్మిక జెండా లను ఆవిష్కరించడం జరిగింది. స్థానిక పూల సుబ్బయ్య కాలనీ, పాత బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, ఎల్ఐసి ఆఫీస్ ఏరియా, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఏరియా, పాత కూరగాయల మార్కెట్ సెంటర్, ఆర్టిసి డిపో, మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్,మార్బుల్ టైల్స్ అండ్ వర్కర్స్ తదితర ఏరియాలలో కార్మిక జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అందే మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం జరిపిన పోరాటంలో భాగంగా చికాగో నగరంలో రక్తాన్ని చిందించి రోజుకు 8 గంటల పనిదినాన్ని సాధించుకున్న సందర్భంగా మే ఖిడేఖి ను పండుగగా చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన గుర్తు చేశారు. కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా నేడు బిజెపి పాలకవర్గం కుట్ర పన్నుతుందని విమర్శించారు. అందులో భాగంగానే కార్మిక చట్టాల్లో అనేక మార్పులు తీసుకొస్తూ కార్మికులకు తీవ్ర నష్టాన్ని తెచ్చే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. నేడు తిరిగి కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తూ, మరోవైపు పేదలపై విపరీతమైన పన్నుల భారాన్ని మోపుతుందని విమర్శించారు. మరోవైపు లాభాలతో నడుస్తున్న ఎల్ఐసి, ఎయిర్ ఇండియా, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, ఉక్కు పరిశ్రమ, పోర్టులు, అలాగే 16 లక్షల మంది కార్మికులు కలిగి దేశ ప్రజలకు విశిష్టమైన సేవలు అందిస్తున్న రైల్వే తదితర ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాల బూచి చూపుతూ ఆదాని,అంబానీలకు కారు చౌకగా అప్ప జెప్పేందుకు తహతహలాడుతుందని నాసరయ్య విమర్శించారు. జిల్లా ఏఐటీయూసీ సెక్రెటరీ ఎస్ కె .కాసిం మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మోడీ హయాంలో కార్మిక రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున రాజీలేని పోరాటాలను చేపట్టాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న,పార్టీ నాయకులు ఎం. వెంకయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వై.వెంకట రెడ్డి,పండ్ల వ్యాపారుల అసోసియేషన్ నాయకులు రంగస్వామి, లాయర్ కడియం రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

### బల్లికురవలో...



కార్మిక దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ కార్యకర్తలు, ఉన్నత పాఠశాల వద్ద సీపీఎం కార్యకర్తలు కార్మిక దినోత్సవ పథకాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మే 1, 1886న పాలకవర్గాల దమనకాండలో కార్మికవర్గం రక్తం చింధించింది. ఉరి కొయ్యలను సైతం లెక్కచేయక సాధించిన పోరాట ఫలితంగానే ఎనిమిది గంటల పని దినం ప్రపంచం ఆమోదించాల్సి వచ్చింది. కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌తో ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారుతున్నారన్నారు.కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రతకై జీవించడానికి సరిపడే వేతనాలు, పెన్షన్ పెంపు, కార్మిక వ్యతిరేక లేబర్‌కోడ్స్‌తో అమలుస్ఫూర్తితో కార్మికులంతా సమిష్టిగా పోరాడా లన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల అప్పయ్య, బొంత వీరయ్య, షేక్ కాదర్ సాహెబ్, నాతని అంజయ్య, కొండలు, నాగమోయిన శివయ్య తదితరులు పాల్గొన్నారు.

### పొన్నలూరులో...



స్థానిక విద్యుత్ స్టేషన్ సమీపంలో గురువారం ఏపీ 1104 యూనియన్ విద్యుత్ కార్మిక సోదరులు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కందుకూరి డివిజన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జండా ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో మేమూ మనషులమే, మా శక్తికి కూడా పరిమితులుంటాయి. ఈ చాకిరీ మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పనిదినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా తృజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం, 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఇంకా ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కేసీహెచ్ నాగయ్య, డి.మనోహర్ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు వి.మనీష్‌బాబు,ఏ.రమణారెడ్డి, వై.ఏకోనారాయణ, పి.వెంకటేశ్వర్లు, డివి కిషోర్, జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### దర్శిలో...




కార్మిక హక్కుల కోసం ఎర్రజెండా పోరాడుతుందని మేడే ప్రారంభించి 140 సంవత్సరాలు అయినా నేటికి స్ఫూర్తిగా నిలుస్తుందని కంకణాల ఆంజనేయులు అన్నారు . దర్శిలో శ్రీనివాస థియేటర్ వద్ద సీఐటీయు నిర్వహించిన సభకి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. అమెరికాలోని షికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం ఆనాడు పోరాడి కార్మికులు ప్రాణ త్యాగం చేసి సాధిస్తే బీజేపీ మోదీ ప్రభుత్వం వచ్చి 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేక, కార్పొరేట్లకు అనుకూలంగా 4 కోడ్ బిల్లుల అమలు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుందని 8గంటల పని విధానం పోతుందని తెలిపారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మి, ఉద్యోగ, ప్రజా సంఘాలు ఐక్యంగా మే 20న జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని అన్నారు. సీఐటీయు మేడే ప్రదర్శన డప్పుల దరువులతో కార్మిక గీతాలతో మహిళలు, కార్మికులు ఉత్సాహంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దర్శి పొదిలి రోడ్డుఎల్ఐసీ కార్యాలయం వద్ద ఎల్ఐసీ ఏజెంట్లు జెండాను షేక్ కాలేభాషా, ఆటో వర్కర్స్ జెండాని ఇత్తడి కోటయ్య, అంకాల నాగయ్య, గడియారస్తంభం వద్ద సీఐటీయు జెండాని ఆలూరి ఇస్సాయిల్, సీఐటీయు ఆఫీసు వద్ద ఆశా, అంగన్‌వాడీల జెండాని జాలా సుశీలా, రత్నకుమారి, సీపీఎం ఆఫీసు వద్ద కేవీ పిచ్చయ్య, రాగిపిండి రామ కోటిరెడ్డి, పొట్లూరి పుల్లయ్య, ఎన్‌జీ రంగా అగ్రికల్చర్స్ ఆఫీసు వద్ద ఎన్‌వీ రామ్‌మోహన్‌రావు, సంఘాల జెండాలను ఆవిష్కరించారు.

### జర్నలిస్టులు ఆధ్వర్యంలో ...



దర్శి ప్రెస్ క్లబ్ దగ్గర దర్శి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరులు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల మేడే దినోత్సవం సందర్భంగా గురువారం జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మికులు ఐక్యంగా ఉండాలని ప్రపంచ కార్మికుల దినోత్సవం వర్ధిల్లాలని వారు కొనియాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టు మధుమంచి శ్రీనివాసరావు,రాగిపిండి కేవీ.పిచ్చయ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మధుమంచి శ్రీనివాసరావు, అన్నమనేని బాలకృష్ణ, రాగిపిండి రామకోటిరెడ్డి, పూరిమెట్లవెంకట్, సీహెచ్ నర్సారెడ్డి,కేవీ పిచ్చయ్య, వంకాయలపాటి శ్రీనివాసరావు, కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి, గంటేన మీరావలి, ఇత్తడి కాంతారావు, పి.నాగు, ఇరుగుల సుబ్బారెడ్డి, జి.ప్రేమ్ కిషోర్, చిన్న బ్రహ్మయ్య, డి.రాజాశేఖర్‌రెడ్డి, రాము,శివ,రాజు, కిరణ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

### ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ...




ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమాన్ని ఏఐటీయుసీ దర్శి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.హనుమంతరావు మాట్లాడుతూ చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం సాధించడం కోసం శ్రామికులు పోరాటం చేసి ప్రాణాలు అర్పించి ఎనిమిది గంటల పని దినాలు సాధించారు. కార్మికులకు కనీస వేతనం కావాలని ఏఐటీయుసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సాధించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కరుణానిధి, రామాంజి యాదవ్, సింగరకొండ శ్రీను, విజయ్, ఇత్తడి ఇర్మియా, శ్రీకాంత్, నవీన్, ఒడిసె నాగేశ్వరరావు, వెంకటయ్య, బాబు,శేఖర్,కోటేశ్వరరావు, వెంకటరావు,శ్రీను,శివయ్య,సుబ్బారెడ్డి, అరుణ,అంజమ్మ, ఏఐటీయు సీ అనుబంధ ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

### అద్దంకిలో...



మేడే దినోత్సవం సందర్భంగా గురువారం అద్దంకి పట్టణంలో సి.ఐ.టి.యు. నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్మికులకు ఏకైక పండుగ మేడే అని తంగిరాల అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్,ఆటోవర్కర్సు,ఫ్రూట్‌వెండర్స్,సివిల్ సప్లైయిర్స్ గోదాం సిబ్బంది, మార్కెట్‌యార్డు కార్మికులు, సిమెంటు ముఠా వర్కర్స్ పాల్గొన్నారు. భవానీసెంటర్‌తోపాటు ఆరు ప్రాంతాలలో మేడే జెండాను అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భీష్మ, తోట వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, ఆదాం, స్యామేలు, జాన్, మారుతీ, వెంకటరావు, అలివేలమ్మ, ఎస్‌కె బాషా తదితరులు పాల్గొన్నారు.

### మార్టూరులో...



అంతర్జాతీయ కార్మిక వర్గ విప్లవ దీక్ష దినం మేడేను గన్నవరం రోడ్డు మార్టూరులో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముందు గా రిటైర్డ్ బ్యాంకు ఎంప్లాయి గోగులమూడి రాధాకృష్ణమూర్తి మేడే ఎర్ర జెండాను ఎగురవేసి అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రెడ్ స్టార్ నాయకులు మహ్మద్ భాషా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సుజాత, తస్లిమా, నస్రిన్, అంబేద్కర్ జ్ఞాన సొసైటీ అధ్యక్షులు మైలా చిన్న నాగేశ్వరరావు, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు ఖాదర్ వలి, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి అచ్యుత రామరాజు,కులనిర్మూలన ఉద్యమం నాయకులు పల్లెపోగు ఇశ్రాయేలు, పవన్,జాన్‌వెస్లీ, ఆంజనేయులు, అంజయ్య, చిన్నయ్య, పేతురు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

### కొనకనమిట్లలో...




కొనకనమిట్లలోని గుజ్జుల యలమందారెడ్డి స్మారక భవనం లో సీపీఐ, ఏఐటీయుసీ ఆధ్వర్యం లో మేడే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా జెండాను సీపీఐ మండల కార్యదర్శి కే.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి పి.కొండయ్యలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం రక్త తర్పణం చేసిన రోజే మేడే అని, 20 పని గంటల నుంచి మిముక్తి అయి 8 గంటల వరకు కుదించడం జరిగిందన్నారు. చికాగోలో పెద్ద ఎత్తున కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె నిర్వహించారని, ఆ సమ్మెలో ఎందరో పోలీసు కాల్పులకు బలి అయ్యారన్నారని గుర్తు చేశారు. అనంతరం మేడే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఏకం కండి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పి.పిచ్చయ్య,సిగనంశ్రీను, ఎం.రాఘవయ్య, పి.కాంతా రావు, వెంకట నారాయణ, గురవయ్య, వెంకటేశ్వర్లు, బాలస్వామి, సీహెచ్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

### సీఐటీయు ఆధ్వర్యంలో ...

సీఐటీయు ఆధ్వర్యంలో మండల సముదాయం వద్ద మేడే వేడుకలుఘనంగా నిర్వహించారు.సీపీఎం నాయకులు పి.బాల నరసయ్య గురువారం జెండా ఆవిష్కరించారు.మేడే విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు ఆరికట్ల శ్రీను, లింగోజి,ప్రసాద్, మాజీఎంపీటీసీ పెద్దన్న,భవన నిర్మాణ కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. గొట్లగట్టు బస్టాండ్ సెంటర్లో సీఐటీయు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### సంతనూతలపాడులో...



ప్రపంచ కార్మిక దినోత్సవం లో భాగంగా మేడేను పురస్కరించుకుని మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ టీఎన్‌టీయేసీ కమిటీ, మండల టీఎన్‌టీయుసీ కమిటీల ఆధ్వర్యంలో గురువారం నాడు టీఎన్‌టీయుసీ కార్మిక సంఘ జెండాను బాపట్ల పార్లమెంట్ టీఎన్‌టీయుసీ ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకట సుబ్బయ్య ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, నందమూరి తారక రామారావుల చిత్రపటాలకి వారు పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టీఎన్టీయుసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, బాపట్ల పార్లమెంట్ టీఎన్‌టీయుసీ ఆర్గనైజేషన్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్‌బాబు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నే మాధవిలత, సంతనూతపలాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డుశంకర్‌బాబు,టీడీపీ నాయకులు సాదినేని శ్రీరామమూర్తి,కొప్పోలు శ్రీనివాసరావు,పొన్నంభాస్కరరావు, మార్పుడి అంజయ్య,నల్లగట్లసుబ్బారావు, బొడ్డపాటి చంద్రశేఖర్ రావు, బొడ్డపాటి శేషయ్య, నాదెండ్ల ఆంజనేయులు చెరుకూరి బోస్, చెరుకూరి సుబ్బారావు, కామినేని సుబ్బారావు, తన్నీరు సుబ్బారావు, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, మట్టా పోలిశెట్టి , నల్లగట్ల శ్రీనివాసరావు, ఆర్.జార్జ్, షేక్ మక్బుల్, షేక్ నాయబ్ రసూల్, షేక్ నజీర్, తదితరులు పాల్గొన్నారు.

### అద్దంకి యుటిఎఫ్ కార్యాలయంలో ...




పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల, వారి సమర్ధనకు, హక్కుల పరిరక్షణకు ప్రతీకకు నిలిచే విశిష్టమైన రోజు మేడే అని యునియన్ ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్రరరావు అన్నారు. అధ్యక్షులు సుధాకరరావు మాట్లాడుతూ సమాన వేతనము, పనిలో భద్రత, శ్రమ చట్టాల అమలు కోసం ఇప్పటి వరకు పోరాటాలు సాగుతున్నాయని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, రాజశేఖర్, హనుమంతరావు, చంద్రశేఖర్,బివిరత్నం,క్రిష్ణారావు,శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### సంతనూతలపాడులో...



సీఐటీయు ఆధ్వర్యంలో సంతనూతలపాడు మండలంలోని మైనంపాడు,పేర్నమిట్ట, సంతనూతలపాడు, మంగమూరు, ఎండ్లూరు గ్రామాలలో ఘనంగా మేడే వేడుకల్లో భాగంగా జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మిక్క వర్గం తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీల అధిపతులు ఎనిమిది గంటల పని దినాన్ని వారానికి 90 గంటలు చేయాలని అంటున్నారని, ప్రభుత్వాలు దానికి తగ్గట్టు కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్ తీసుకొస్తూ కార్మికులను నయా బానిసలుగా మార్చటానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం మే 20న జరుగు సార్వత్రిక సమ్మెలో పాల్గొని ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్ఫర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీలు గత ప్రభుత్వ కాలంలో 42 రోజులు సమ్మె చేస్తే ప్రభుత్వ ఒప్పందంతో సమ్మె విరమించామని, ఈ ప్రభుత్వం వచ్చి పది నెలలు గడుస్తున్న సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ 11 సంవత్సరాల కాలంలో జీతాలు పెంచలేదని, ధరలు మాత్రం రోజు రోజుకు పెంచుతుందన్నారు. మరో వైపు పని భారం పెంచుతున్నాయని విమర్శించారు. మేడే స్ఫూర్తితో సమ్మె కాలపు ఒప్పందాల కోసం, వేతనాల పెంపు కోసం పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కార్యదర్శి షేక్ మస్తాన్, సంఘన ఆయకులు షేక్ నాగూర్, అద్దంకి భగవత్ సింగ్, పి.శ్రీమన్నారాయణ, వి.సంపత్, దాసరి చిన్నబాబు, టి.సుబ్బారావు, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నూకతోటి వెంకటేశ్వర్లు, దారా రాఘవులు, పి.జాన్, టి.వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ కార్యదర్శి ఎన్.ధనలక్ష్మి, నాయకులు పి.అనురాధ, బి.అంజమ్మ, ఆటో వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కే.ప్రసాద్, పి.శ్రీను, నాయకులు రాఘవ, శ్రీను, రైతు సంఘం నాయకులు కిలారి పెద్దబ్బాయి. అబ్బూరి వెంకటేశ్వర్లు, అన్న వెంకట సుబ్బారావు, కే.హనుమంతరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, మహిళా సంఘం మండల కార్యదర్శి ఎన్.మాలతి కార్మికులు కే.ఎలీషా, జీవీ సుబ్బారావు, కే.కోటేశ్వరరావు, కే.వెంకటరావు, ఈ.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### నాగులుప్పలపాడులో...



మండలంలోని ఉప్పుగుండూరు, నాగులుప్పలపాడు, నిడమానూరు, చదవలవాడ, కనపర్తి, ఒమ్మెవరం, మట్టిగుంట, ఈదుమూడి తదితర గ్రామాల్లో గురువారం సీఐటీయు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పుగుండూఉలో బస్టాండ్ సెంటర్‌లో సీఐటీయు జెండాను ఆవిష్కరించి అనంతరం వాటర్ ప్లాంట్ వద్ద ఉన్న పార్కు వరకు ర్యాలీ నిర్వహించి మెకానిక్ వర్కర్స్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. పాలపర్తి బాబు సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా తదితర గ్రామాల్లో సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నేడు కేంద్ర ప్రభుత్వం కాల రాస్తుందని విమర్శించారు. అదే విధంగా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20వ తేదీన కార్మికులు చేపట్టే సమ్మెలో అందరూ ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు జే.జయంతిబాబు, ఎన్.రామారావు, పాలపర్తి బాబు, కందుల చిరంజీవి, అంకమ్మ, అన్నవరపు చిరంజీవి, స్టాలిన్, ఏ.వెంకట సుబ్బయ్య, పసుపులేటి ఆంజనేయులు, కొమ్మూరి లక్ష్మయ్య, కాకాని సుబ్బారావు, భవన నిర్మాణ కార్మికులు, మెకానిక్ వర్కర్లు, పంచాయతీ కార్మికులు, ఆటో వర్కర్లు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ప్రత్యేక ప్రార్థనలు చేసిన దేవుని దాసులు



**జరుగుమల్లి, మే 1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన జరుగుమల్లి విచ్చేసిన మాజీ మంత్రి, రాష్ట్ర పీఏసీ సభ్యులు, కొండపి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు దేవుని దాసులు స్థానిక సంఘ కాపరి నంబూరియోహాను సమక్షంలో దోసకాయల పాడు గ్రామానికి చెందిన దేవుని దాసులు కొలకలూరి పౌలు, సింగన్నపాలెం గ్రామానికి చెందిన గంధం యేసు, ఒంగోలు పట్టణానికి చెందిన రాబర్ట్ పలువురు ప్రత్యేకమైన ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దేవుని దాసులు పలువురు ఆ దేవుని దీవెనలు, ఆశీర్వాదాలు, కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని, వారి ప్రయాణ విషయాలలో, వారికి వారి కుటుంబ సభ్యులకు మంచి ఆయురారోగ్యాలు ఆ ఏసు ప్రభువు వారి దీవెనలు సదాకాలం వారికి తోడుగా ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.

# మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తా

**- బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్**



**మార్టూరు, మే 1, ప్రభాతవార్త**
కొలలపూడిలో రోడ్ల అభివృద్ధితో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని బాపట్ల పార్లమెంటు సభ్యులు కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం పెన్షన్ల పంపిణీలో భాగంగా కొలలపూడి వచ్చిన ఎంపీకి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, నాగార్జున, కొండలరావులు గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ద్రోణాదుల వైపు వెళ్లే నెరేడు కాలువ వద్ద బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిందని, ఏ రోజు కూలిపోతుందో చెప్పలేమని, రైతులు నష్టపోవడంతో పాటు, ద్రోణాదులకు రాకపోకలకు అంతరాయం కలగుతుందని తెలిపారు. ఎస్సీ కాలనీలో స్మశాన వాటిక చుట్టూ ప్రహరి గోడ నిర్మించాలని, సిమెంటు రోడ్లు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్పందించిన ఎంపీ నేడు కాలువ వద్ద బ్రిడ్జిని పరిశీలించారు. నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఎస్సీ కాలనీలో స్మశాన ప్రహరి గోడ నిర్మాణానికి, సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఎస్సీ యాక్షన్ ప్లాన్ ద్వారా నిధులు మంజూరుకు పంచాయతీ ఏఈ ద్వారా అంచనాలు తయారు చేసి ఎమ్మెల్యే ద్వారా లేబర్ పంపండని తెలిపారు. పెన్షన్ దారులు రేకుల షెడులో ఉండడం గమనించిన ఎంపీ స్పందించి రేఖుల షెడ్‌లో ఉండేవారిని, ఇల్లు లేని వారిని గుర్తించి నివేదిక ఇస్తే అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తానని తెలిపారు. మంచానికే పరిమితిమైన వికలాంగులకు జిల్లా వైద్య సిబ్బంది పరిశీలించి పెన్షన్లు పెంచే ఏర్పాటు చేయాలని సెక్రటరీ సుధాకర్‌ను కోరారు. అనురాధ, గోపయ్య, శివ నందిని, ప్రమీల, హనుమంతరావులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ ఆర్‌కే రాజన్, వెల్ఫేర్ అసిస్టెంట్ జెస్సీ, గోపి, అశ్వని తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు ఇది శుభవార్త




**దొనకొండ,మే 1,ప్రభాతవార్త**
స్వయం సహాయక బృందాల సభ్యులకు ఆర్థిక సాయం చేసేలా ఎన్డీయే ప్రభుత్వం రుణ ప్రణాళికను కొత్తగా రూపొందించింది. 2026 మార్చి వరకు 88,48,109 మంది సభ్యులకు రూ.61,964 కోట్లను రుణంగా అందించనున్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 1.25 లక్షల మంది సభ్యులను ఎన్యుమరేటర్లుగా ఎంపిక చేసి శిక్షణ ఇస్తారు.

## 94.56 శాతం మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**సంతనూతలపాడు, మే 1, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలో గురువారం సాయంత్రం 5గంటల 30 నిమిషాలు వరకు 94.56 శాతం మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు తెలిపారు. సంతనూతలపాడులో మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఎంపీడీఓ డి.సురేష్‌బాబు లబ్దిదారులకు ఈ పెన్షన్లను పంపిణీ చేశారు. మొదట మధ్యాహ్నం 3గంటల వరకు 92.30 శాతం మేరకు ఈ పెన్షన్లు పంపిణీ చేసి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో సంతనూతలపాడు మండలం నిలిచింది. గురువారం సాయంత్రానికి సంతనూతలపాడు మండలంలో 6664 ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు గాను 6206 పెన్షన్లకు సంబంధించి రెండు కోట్ల 86 లక్షల 43 వేల 500 రూపాయలు గాను రెండు కోట్ల 67 లక్షల 40 వేల రూపాయలను ఈ మేరకు పంపిణీ చేసినట్లుఎంపీడీఓ డి.సురేష్‌బాబు పేర్కొన్నారు. మొదట ఎంపీడీఓ సురేష్‌బాబు మండలంలోని రుద్రవరం గ్రామంలో పెన్షన్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి సంతనూతలపాడులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు లబ్దిదారులకు పంపిణీ చేశారు. సంతనూతలపాడులో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, సచివాలయం ప్రతినిధులు నాగార్జునరెడ్డి, ప్రసన్నలు, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు సాదినేని శ్రీరామమూర్తి, ఎస్‌కే మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్, కంప్యూటర్ శిక్షణ పోస్టర్ ఆవిష్కరణ



**హనుమంతునిపాడు, మే 1, ప్రభాతవార్త**
యువత ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువార కనిగిరి పట్టణంలోని స్థానిక అమరాతి గ్రౌండ్స్ టీడీపీ కార్యాలయంలో సీడాప్ స్కిల్‌కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్, కంప్యూటర్ శిక్షణ ఉపాధికి సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు.అదేవిధంగా పూర్తి వివరాలు కొరకు 9063678906, 9063678907ఈ నంబర్లను సంప్రదించాలని సీడాప్ స్కిల్ కాలేజీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్పా రంగ సాయి యాదవ్, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, ముప్పా రంగ, కూడలి రోశయ్య, పెన్నా గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాలిక మిస్సింగ్ పై కేసు నమోదు



**సింగరాయకొండ, ఏప్రిల్ 1,ప్రభాత వార్త**
స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో మూడు సంవత్సరాల బాలిక మిస్సింగ్ పై కేసు నమోదు చేసిన సంఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలం లోని పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని బాలిరెడ్డి నగర్ కు చెందిన చిలకూరి హరికృష్ణ కుమార్తె ఐశ్వర్య మూడు సంవత్సరాల బాలికను స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి అపహరించుకొని పోయినట్లు తండ్రి హరికృష్ణ స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు.ఈ ఘటన పై కిడ్నాఫ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై బి.మహేంద్ర తెలిపారు. రైల్వేరోడ్డులోని దుకాణాలువద్ద ఉన్నా సిసిపుటేజ్ ఆధారంగా నిందితుడు బాలికను అపహరించుకుపోయే సిసి పుటేజి ఫోటోను మీడియాకు రిలీజ్ చేశారు. ఎవరికైనా ఈ ఫోటోలోని వ్యక్తి ని గుర్తిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని ఎస్సై కోరారు.

## ఘనంగా మేడే వేడుకలు



**టంగుటూరు, మే 1, ప్రభాతవార్త**
మండలంలోని టంగుటూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు సీహెచ్ వెంకటేశ్వర్లు మేడే సందర్భంగా ఎర్ర జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా నాయకులు జి.శ్రీనివాస్, వేసుపోగు మోజెస్, పంచాయతీ ఈవో హరిబాబు, ఉప సర్పంచ్ మక్కెన కోటేశ్వరరావు, మద్దిరాల వెంకటరావు, పి.శ్రీనివాసరావు, ఎం.యానాది, టి.మల్లేలు మాట్లాడుతూ ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు జరుపుకునే పర్వదినం మేడే అని తెలిపారు. ఏ విధంగా ఎర్ర జెండా పుట్టిందని తెలిపారు. దోపిడి ఉన్నంత వరకు ఎర్ర జెండా ఉంటుందని తెలిపారు.

## రిక్షా కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలు




**టంగుటూరు, మే 1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన టంగుటూలోని బస్టాండ్ సెంటర్‌లో రిక్షా కార్మికులు ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులందూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్మికులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ మండల పార్టీ అధ్యక్షుడు వి.ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా రైతు సంఘ నాయకులు వీరారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి నరసింహ, బాలకోటయ్య, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికకు పెద్దలు వివాహం చేశారు...

**- బాలికను అధికారులు బాలసదన్‌కు తరలించారు...!**





**రాచర్ల మే 1,ప్రభాతవార్త**
మైనర్ బాలికకు పెద్దలు వివాహం చేయగా విషయం తెలుసుకున్న అధికారులు ఆ బాలికను ఒంగోలు బాలసదన్‌కు తరలించిన సంఘటన మండలంలో గురువారం జరిగింది రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు కథనం మేరకు పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం బొల్లాపల్లి గ్రామానికి చెందిన పిక్కిలి మణెమ్మ అనే 16 సంవత్సరాల బాలికకు ఆమె మేనమామ సమ్మని ఆంజనేయులు రవణలు, రాచర్ల మండలం యడవల్లి గ్రామానికి చెందిన మండ్ల ఆదినారాయణ లక్ష్మీదేవిల, కుమారుడు వీరాంజనేయులుకు ఇచ్చి గురువారం వివాహం జరిపించారు మైనర్ బాలికకు వివాహం జరిపిస్తున్నారని కొందరు అజ్ఞాత వ్యక్తులు ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అందించడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి వెంటనే స్పందించి మైనర్ బాలికతో వివాహం జరిపించవద్దు అది చట్టరీత్యా నేరం అని ఇరు కుటుంబాల పెళ్లి పెద్దలకు ఫోన్ ద్వారా తెలపడంతోపాటు సమాచారాన్ని రాచర్ల పోలీసులకు సంబంధిత అధికారులకు ఎన్జీవో ప్రతినిధులకు తెలియజేశారు సమాచారం అందుకున్న సిడిపిఓ జ్యోతి రాచర్ల ఏ ఎస్ ఐ వై ఆదిశేషయ్య ఎన్జీవో ప్రతినిధులు కత్తి అనోజిరావు చిట్లూరు ఏలియా తదితరులు యడవల్లి గ్రామానికి చేరుకొని వివాహానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించారు ఆధార్ కార్డు ప్రకారం బాలికకు 16 సంవత్సరాలు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో అధికారులు బాలికను అదుపులోకి తీసుకున్నారు దీంతో అధికారులకు ఇరుపక్షాల పెళ్లి పెద్దలకు కొద్ది సమయం వాదోపవాదాలు జరిగాయి ఎటికేలకు అధికారులు బాలికను పెళ్లి చేసిన వారిని చేపించిన వారిని రాచర్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు పోలీస్ స్టేషన్ లో ఎస్సై కోటేశ్వరరావుతో పాటు రాచర్ల తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో ఎస్ వెంకట్రామిరెడ్డి ఐసిడిఎస్ అధికారులు తదితరులు చర్చించిన అనంతరం ఇరుపక్షాల పెళ్లి పెద్దల నుండి పోలీసులు వాంగ్మూలాలు తీసుకొని బాలికను ఒంగోలులోని బాలసదన్ కు తరలించారు ఈ కార్యక్రమంలో యడవల్లి సచివాలయ కార్యదర్శి టి.గురునాథ్‌రెడ్డి మహిళా పోలీస్ నిర్మల వీఆర్వో ఎస్ రంగయ్య అంగన్వాడీ కార్యకర్త కందుల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.బాలికకు తల్లిదండ్రులు లేకపోవడంతో మేనత్త మేనమామలు పోషిస్తూ బాలిక పోషణ బరువు కావడంతో వరుసకు బంధువైన వీర వసంతరావుకు ఇచ్చి వివాహం చేసి తమ బాధ్యతను నిర్వర్తించినట్లు బాలిక తరపు వారు తెలపడం గమనార్హం...!

# అంబులెన్స్ ఢీ కొని వ్యక్తి మృతి





**రాచర్ల మే 1,ప్రభాతవార్త**
అంబులెన్స్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గిద్దలూరు ఒంగోలు జాతీయ రహదారి పై చాణిక్య స్కూల్ వద్ద గురువారం జరిగింది మండలంలోని సత్యవోలు గ్రామానికి చెందిన కత్తి కిషోర్ 33 అను వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై సత్యవోలు నుండి గిద్దలూరు వెళ్లి తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు చాణిక్య స్కూల్ సమీపంలోకి రాగానే మోటు వైపు నుండి గిద్దలూరు వెళ్తున్న అంబులెన్స్ దాని ముందుగా వెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న కిషోర్ ను ఢీ కొట్టింది దీంతో కిషోర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే 108 ద్వారా కిషోర్ ను గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు ప్రథమ చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించాలని సూచించడంతో వారి సూచన మేరకు కిషోర్ ను కుటుంబ సభ్యులు నంద్యాలకు తరలించగా మార్గమధ్యంలో మృతి చెందాడు సమాచారం అందుకున్న గిద్దలూరు పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతుడు కిషోర్ కు భార్య బాలమేరి ఏడేళ్ల కుమార్తె ఐదేళ్ల కుమారుడు ఉన్నారు కిషోర్ మృతితో కిషోర్ తల్లిదండ్రులు శామ్యూల్ అన్నమ్మ భార్య పిల్లలు కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దద్దాల



**కనిగిరి, మే 1, ప్రభాతవార్త**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకల్లో కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ను దుశ్శాలువా కప్పి సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీకి, ప్రజలకు చేస్తున్న సేవలు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. ఆయన నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి కొత్త దిశగా ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. వేడుకల్లో రాష్ట్ర వాలంటర్ విభాగం జనరల్ సెక్రటరీ ఆవుల భాస్కర్ రెడ్డి, ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి కూడా పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# ఘనంగా మేడే వేడుకలు



**కనిగిరి, మే 1, ప్రభాతవార్త**
మేడేను పురస్కరించుకుని కనిగిరి పట్టణంలో సీఐటీయు జిల్లా నాయకులు పీసీ కేశవరావు ఆధ్వర్యంలో కార్మికశ్రేణులు గురువారం భారీర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీ సుందరయ్య భవనం నుంచి సుగుణావతమ్మ హాస్పిటల్ సెంటర్, ఆర్డిఓ ఆఫీసు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సీఐటీయు జెండాలను ఆయన ఆవిష్కరించారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు. అన్నివర్గాల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యూటీఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి,కృష్ణమూర్తిలు పాల్గొని ప్రసంగించారు.సీఐటీయు నాయకులుఎస్‌కేబసీర్,ప్రసన్న,శాంతకుమారి,నరేంద్ర, ఏడుకొండలు, మాలకొండయ్య,సీహెచ్‌ప్రసాద్,మార్క్,బొర్రయ్య,పద్మ,రమాదేవి,సీత,పిచ్చయ్యతదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- మండల టీడీపీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి**



**హనుమంతునిపాడు, మే 1, ప్రభాతవార్త**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యవేక్షణలో నేడు అనగా శుక్రవారం జరిగే రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి కూటమి నాయకులు, అభిమానులు, మహిళలు, ప్రజలు విరివిగా తరలిరావాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలు మేరకు మండల టీడీపీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ముప్పళ్లపాడు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా దిరిశనం వెంకటేశ్వరరెడ్డి



**హనుమంతునిపాడు, మే 1, ప్రభాతవార్త**
మండల పరిధిలోని ముప్పళ్లపాడు గ్రామంలోని శివాలయం నందు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనలు మేరకు గ్రామ కమిటీ సమావేశం నిర్వహించినట్లు టీడీపీ సీనియర్ నాయకులు కోటపాటి శేషయ్య తెలిపారు. టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా దిరిశనం వెంకటేశ్వరరెడ్డిని, ఉపాధ్యక్షునిగా కుమ్మరి తిరుపతయ్యని ప్రధాన కార్యదర్శిగా కోలా గువయ్యతో పాటు మరో ఏడుగురిని కలిపి మొత్తం 10మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యవేక్షణలో నేడు అనగా శుక్రవారం జరిగే అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమానికి టీడీపీ అభిమానులు, నాయకులు, మహిళలు, ప్రజలు విరివిగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## మండలంలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న రాష్ట్ర చీఫ్ ప్రిన్సిపల్ సెక్రటరీ



**నాగులుప్పలపాడు, మే 1, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు మండలం కొత్తకోట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ఏపీ ప్రభుత్వం, రీజనల్ స్పెషల్ ఆఫీసర్ ఎంటీ కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్,ప్రాజెక్టు డైరక్టర్‌డీఆర్‌డీఏ, జడ్పీ సీఈఓలు పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

## ముప్పవరపు వీరయ్య చౌదరికి నివాళులర్పించిన బాపట్ల ఎంపీ తేనేటి



**నాగులుప్పలపాడు, మే 1, ప్రభాతవార్త**
ముప్పవరపు వీరయ్య చౌదరి చిత్రపటానికి బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణప్రసాద్ గురువారం అమ్మనబ్రోలు గ్రామానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మనోజ్ కుమార్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరయ్య చౌదరి కుటుంబానికి న్యాయం చేయమని సీఎంకు చెప్పండి



**నాగులుప్పలపాడు, మే 1, ప్రభాతవార్త**
మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబానికి న్యాయం చేయమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు చెప్పండి అంటూ అమ్మనబ్రోలు గ్రామస్తులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కోరారు. రాజకీయంగా ఎదుర్కోలేక హత్యా రాజకీయాలకు పాల్పడ్డారని పరిటాల సునీతకు వివరించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఇక్కడ పరిస్థితులను చంద్రబాబుతో వివరిస్తానని హామీ ఇచ్చారు. సునీత వెంట ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు



**పెద్దదోర్నాల, మే 1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో కార్మిక, కర్షకులు ఉద్యోగ నాయకులు గురువారం ఘనంగా మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ నటరాజ్ ముఠా వర్కర్స్ యూనియన్, ఏపీ ఎస్ఆర్‌టీసీ ముఠావర్కర్స్ యూనియన్, ఏఐటీయుసీ అనుబంధ సంఘాలు సీపీఐ ఆఫీసు వద్ద ఏఐటీయుసీ జెండాను మస్తాన్, రాములు, పాపయ్యలు ఎగురవేశారు.తదుపరి ఏపీఎస్ ఆర్టీసీ ముఠావర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, వెంకటస్వామిలు జెండాను ఎగురవేశారు. సీపీఐ మండల కార్యదర్శి విశ్వరూపచారి, సీపీఐ నాయకులు పూర్ణకంటి తిరుమలయ్యలు ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి దేవేండ్ల శ్రీనివాస్, పుర ప్రముఖులు బొగ్గరపు రమేష్, తోమండ్రు వెంకటేశ్వర్లు, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

**యూటీఎఫ్ ఆధ్వర్యంలో :**
యూటీఎఫ్ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురు కార్మిక జెండాను ఎగురవేశారు. ఉద్యోగుల సంఘం నాయకులు వీరారెడ్డి మొద్దు నాగేశ్వరరావు, షేక్ షరీఫ్, కాశీ రాములు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. అలాగే శ్రీలక్ష్మీ నరసింహస్వామి తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి తాపి వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, అధ్యక్షులు రామిశెట్టి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు షేక్ మక్బుల్, చిన్నకాశయ్య, కార్యదర్శి షేక్ మజ్ను భాష, కోశాధికారి కటికల శ్రీనివాసరావు, బెల్ల రమేష్, తాపీ వర్కర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్లు

**కొత్తపట్నం,మే 1 ప్రభాతవార్త**
మండలంలో ప్రవేట్ స్కూల్ నందు ఉచిత ప్రవేశాలు నేటి నుండి దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాధికారి టి.పద్మావతి తెలియజేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం 2025 26 విద్యాసంవత్సరానికి ఒకటవ తరగతిలో విద్యార్థులు చేరడానికి కొత్తపట్నం మండలంలో ఆరు ప్రైవేటు స్కూల్స్‌ను గుర్తించామని వాటిలో 25 ఉచితఅడ్మిషన్లు పొందవచ్చని తెలియజేశారు. విద్యాహక్కుచట్టం ప్రకారం మూడు కిలోమీటర్లలో పరిధిలో ఉన్న విద్యార్థులు అర్హులని ఆమె తెలియజేశారు. వీరు 2/6/2019 నుండి31/5/2020 మధ్యలో జన్మించి ఉన్నవారు అర్హులవుతారని తెలియజేశారు. ప్రధానంగా అనాథ పిల్లలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులు పిల్లలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, బీసీ మైనారిటీ తదితర వంటి కులాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. దరఖాస్తుకు తల్లిదండ్రులు ఆధార్ కార్డు ఓటర్ కార్డ్ రేషన్ కార్డ్ తదితర వంటివి గుర్తింపు కార్డులు సరిపోతాయని తెలిపారు. సచివాలయం, ఇంటర్నెట్ మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

## మేడే సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ



**కొత్తపట్నం, మే 1, ప్రభాతవార్త**
కొత్తపట్నం మండలంలో మేడే సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ కొత్తపట్నం బస్టాండ్ సెంటర్లో ఆటో యూనియన్ నాయకులు భాస్కర రావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకులు కె.రమాదేవి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ చరిత్రను 1886 అమెరికాలోని చికాగో కార్మిక తిరుగుబాటుతో మలుపు తిరిగింది కార్మిక పోరాటానికి తలంగి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు 8 గంటల పనిపై చట్టాన్ని చేయవలసి వచ్చింది మరోవైపు బ్రిటిష్ కాలం నుండి పోరాడు సాధించుకున్న చట్టాలు, హక్కులు హరించి కేంద్రంలో మోడీ బిజెపి ప్రభుత్వం లేబర్ కోడులు కార్మికులపై బలవంతంగా ఉండటానికి ప్రయత్నం చేస్తుంది ఈ లేబర్ కోడ్.లు అమల్లోకి వస్తే సంఘం పెట్టనివ్వరు కార్మికులు సమ్మె చేస్తే జీతాలు కట్, ఎస్మా ప్రయోగించి నాయకులను జైల్లోకి పెడతారు అందుకే ఎనిమిది గంటలు పని నిలబెట్టుకోవటం లేబర్ కోడ్.లు అమలకాకుండా అడ్డుకోవడం కోసం మే డే స్ఫూర్తితో కార్మికు వర్గం పోరాటాల కుసిద్ధపడాలని పిలుపునిచ్చారు సిఐటియు మండల కార్యదర్శి ఎస్ స్వామి రెడ్డి మాట్లాడుతూ మనిషి మనిషిగా బతకాలంటే ఎనిమిది గంటల పని ఎనిమిది గంటలు విశ్రాంతి ఎనిమిది గంటలు దిన చర్య ఉండాలి పెట్టుబడుదారులు అత్యధిక లాభాల కోసం నిరుద్యోగుల్ని అవకాశంగా తీసుకొని అన్ని రంగాల్లోనూ 12 లేదా 16 గంటలు పని దినాల్ని అమలు చేస్తున్నారు మన దేశంలో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉంది గ్రామాల నుండి భారీగా పట్టణాలకు వలసలు పోతున్నారు దీన్ని అవకాశంగా తీసుకొని కార్మికులు జీతాలు తక్కువగా ఇచ్చి ఎక్కువ పని గంటలు పనిచేయించుకొని దోపిడి సిద్ధాంతాన్ని పెట్టుబడుదారులు అమలు చేస్తున్నారు లేబర్ కోట్స్ పై యావత్ కార్మిక వర్గం మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మెకు సిద్ధమవుతుంది యూనియన్ ఉన్న లేకున్నా లేబర్ కోర్సు‌ను అడ్డుకోకపోతే కార్మికుల యొక్క భవిష్యత్తు అంధకారమే స్వతంత్రానంతరం కార్మికులపై ఇంత తీవ్రదాడి ఎన్నడూ లేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అడ్డుకోవాలని కార్మికులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, పి.ఏడుకొండలు మరియమ్మ సుజాత వెంకటలక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు

## సమ్మర్ వాలీబాల్,పవర్ లిఫ్టింగ్ సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం



**టంగుటూరు, మే 1, ప్రభాతవార్త**
టంగుటూరు మండలం జమ్మలపాలెం హైస్కూల్ నందు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి యొక్క సహకారంతో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ రాజేశ్వరి యొక్క సూచనలతో న్విహించబడుతుందని సమ్మర్ వాలీబాల్ కోచింగ్ క్యాంప్, పవర్‌లిఫ్టింగ్ సమ్మర్‌కోచింగ్ క్యాంప్‌కోచ్ అభిషేక్ ప్రారంభించినట్లు పిడి తులిబిల్లి అశోక్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని, చుట్టు పక్కల గ్రామాల్లో ఉన్నటువంటి యువత పాల్గొని ఇలాంటి యువతను ప్రోత్సహించినటువంటి కార్యక్రమం పెట్టడం సంతోషధాయకమని వ్యక్తం చేశాఉ. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ఆటలు వల్ల కేవలం ఆరోగ్యమే కాకుండా శారీరక దారుఢ్యాన్ని, మానసిక వికాసాన్ని, ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయని, అదే విధంగా ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనేటువంటి సామాజిక సమస్ఫూర్తిని అందజేస్తాయని జూన్ 10 దాకా జరిగేటటువంటి ఈ యొక్క సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ని చుట్టు పక్కల ఉన్నటువంటి విద్యార్థులు గాని, యువకులు ఉపయోగించుకోవాలని పీడీ అశోక్ తెలిపారు.

## సీఐటీయు జెండా ఆవిష్కరణ



**మద్దిపాడు, మే 1, ప్రభాతవార్త**
మండల పరిధిలోని గ్రోత్ సెంటర్ మద్దిపాడు గ్రామాలలో మేడే సందర్భంగా సీఐటీయు జెండాను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల అధ్యక్ష, కార్యదర్శులు కాశీం,ఆదిలక్ష్మి, రైతు సంఘం నాయకులు కనపర్తి సుబ్బారావు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉబ్బావెంకటేశ్వడ్లు ఆటో యూనియన్ నాయకులు బెగ్,హుస్సేన్ సుభాన్,ఠాగూర్,సాయి, తిరుపతిరావు, ఆశావర్కర్ వసంత, ఆనంద్, కోటి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

10 ONG .qxd:2-5Pg6exHMNWJQE.qxd 01/01/01 11:04 AM Page 1



# యోగసాధనతో అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చు : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

## - యోగా ఆసియన్ స్వర్ణపతక విజేత బాలశిరీషకు సన్మానం



**జగ్గయ్యపేట, మే 1, ప్రభాతవార్త :** నేడు ప్రపంచమంతా భారతీయ యోగాను అభ్యసిస్తూ, సాధనకు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో యోగా ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన విస్తరిస్తోందని, యోగసాధనతో అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చునని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని లయన్స్‌క్లబ్ సమావేశ మందిరంలో గాయత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన అభినందన, సన్మాన సభకు రాజగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇటీవల భారతదేశం తరపున ఢిల్లీలో జరిగిన రెండవ ఆసియన్ యోగ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకాన్ని సాధించిన విజయవాడకు చెందిన యోగసాధకురాలు బాలశిరీషను ఎంఎల్ఏ రాజగోపాల్ అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో యువత ఇలాంటి విజయాలను సాధించి మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్య క్రమంలో రాష్ట్ర సూర్య యోగ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు కరణం ఉగేంద్ర పిళ్ళై, జగ్గయ్యపేట టిడిపి నేత మైనేని రాధాకృష్ణ, గాయత్రి మహిళా సంఘ అధ్యక్షురాలు సిరిపిరెడ్డి లీలావతి, సంఘ సభ్యులు, సాధకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# తిరుమల పాపవినాశనం అడవిలో మంటలు

**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవులు విస్తరించిన తిరుమలలోని పాపవినాశనం ప్రాంతంలో గురువారం రాత్రి మంటలు వ్యాపించాయి. రాత్రి 9గంటల ప్రాంతంలో మంటలు వ్యాపించగా డ్యామ్‌వైపునుండి అగ్నికీలలు అడవిని దహిస్తున్నాయి. సమాచారం అందుకున్న టిటిడి అటవీశాఖ, విజిలెన్స్, అగ్నిమాపక సిబ్బంది భారీసంఖ్యలో అక్కడకు చేరుకుని మంటలు అదుపుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చీకటికావడం, దట్టమైన అడవికావడంతో వేసవిలో ఎండిన చెట్లు, ఆకులు మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి.

# ఇంద్రకీలాద్రిలో నేడు శంకరజయంతి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, మే 1, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి వేడుకలను సందర్భంగా మే 2న ఉదయం 8 గంటలనుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఇఓ కె రామచంద్రమోహన్ తెలిపారు. నూతనంగా నిర్మించిన పూజామండపంలో జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 5 గంటలకు మహామండపం నుండి నగరోత్సవం జరుగుతుందన్నారు. అర్జునవీధి, రథం సెంటర్, కెనాల్‌రోడ్, వినాయక ఆలయం మీదుగా ఈ నగరోత్సవం తిరిగి దేవస్థానం చేరుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని ఆదిశంకరాచార్య స్వామి వారి కృపకు పాత్రులవ్వాలన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన జి నాగకుమారి రు.1లక్ష విరాళం, మరియు చెన్నయ్‌కు చెందిన డి ఫణీంద్రరావు రు.1లక్ష 116ల విరాళాలను గురువారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు మరియు వారి కుటుంబ సభ్యులకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో, ప్రసాదాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు అనుమతి



**అనంతపురం, మే 1, ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ నేత, అనంతపురం జిల్లా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడపత్రి లో నివాసం ఉండేందుకు, తాడపత్రి నియోజకవర్గంలో పర్యటించేందుకు గురువారం రాష్ట్ర హై కోర్టు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఊరట కలిగించి నట్లు అయ్యింది.. ఇప్పటివరకు శాంతి భద్రతల సమస్యగా ఉంటుందని చెబుతూ తాడపత్రిలో పర్యటించేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి జిల్లా పోలీసు అధికారులు అనుమతి నిరాకరిస్తూ వచ్చారు.. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు చర్చనీయాంశంగా మారింది. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత రాష్ట్ర హైకోర్టు జడ్జి హరినాథ్ తీర్పిస్తూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ను తాడపత్రి నియోజకవర్గంలో తిరిగేందుకు అనుమతి ఇవ్వడంతోపాటు శాంతి పద్ధతుల సమస్య తలెత్తకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని తీర్పు చెబుతూ ఉత్తర్వులు ఇచ్చారు. ఐదు వాహనాల కంటే ఎక్కువగా వెళితే తాడపత్రి డిఎస్పీ అనుమతి తీసుకోవాలని హైకోర్టు తీర్పించింది. రిట్ పిటిషన్ నెం: 23241/2024 మేరకు ఇరు వర్గాల వాదన విన్న తర్వాత పై విధంగా హైకోర్టు తీర్పించింది. 2024 శాసనసభ ఎన్నికల తర్వాత తాడపత్రి నియోజకవర్గంలోకి అనుమతించడం లేదని, తాడపత్రిలో తన ఇంటికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, తాడపత్రిలో తన ఇంటి పై దాడి జరిగిన పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. ఈ పిటిషన్ పై ఇరువర్గాల వాదనలు హైకోర్టు జడ్జి విన్న తర్వాత పై మేరకు తీర్పించినట్లు సమాచారం.

# రైలు ఢీకొని మహిళ మృతి

**నెల్లూరు క్రైమ్, మే 1, ప్రభాతవార్త :** రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన నెల్లూరు నగరంలోని సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. సుమారు 35 - 40 ఏళ్ళ మధ్య వయసు కలిగిన మృతురాలు నలుపు తెలుపు టాప్, బ్లాక్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టెం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# కార్మిక, కర్షక సోదరులకు సిఎం చంద్రబాబు మేడే శుభాకాంక్షలు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక, కర్షక సోదరులకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు ట్విట్టర్ వేదికగా తెలిపారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాటాల ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిందన్నారు. "ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఇది. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదు." అని అన్నారు. కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. నాలా చట్టం రద్దు, ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాణాలకు, లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో ఇప్పటికే నిర్మాణ రంగాన్ని నిలబెట్టి లక్షల మంది జీవితాలకు భద్రత కల్పించామన్నారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, అన్ని ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా, కష్టజీవుల ప్రభుత్వంగా ఉంటుందన్నారు.

# పాముకాటుతో బాలుడు మృతి

**చేజర్ల (నెల్లూరు), మే 1, ప్రభాతవార్త :** చేజర్ల గిరిజన కాలనీలో గత రాత్రి పాముకాటుకి గురై 8 సంవత్సరాల బాలుడు నాగులూరు . ఉమామహేష్ గిరిజన బాలుడు మృతి చెందడం జరిగింది. ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా పాముకాటుకు గురై మృతి చెందాడు. దీంతో బాలుడు తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగి పోయారు.

# జి.అయ్యవారిపల్లెలో పిడుగు పాటు

**ఉదయగిరి (నెల్లూరు), మే 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండ కింద గ్రామాలలో ఒకటైన జి.అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం భారీగా పిడుగు పాటు చోటు చేసుకుంది. ఇప్పుడు పాటు వల్ల మానవాళికి జంతుజలానికి ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికి వ్యవసాయ పొలాల కంచ మాత్రం పూర్తిగా దగ్ధమైపోయింది. అంతే కాకుండా ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాలలోని విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. పిడుగు పడిన ప్రదేశాన్ని చూసి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా విరివిగా తరలివచ్చారు. ప్రతినిత్యం కంచె వెంబడి గేదులు, ఆవులు మేస్తూ ఉంటాయని అదృష్టవశాత్తు ఈ రోజు అవి లేకపోవడంతో అపార నష్టం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు.

# హత్యకేసులో ఇద్దరికి యావజ్జీవకారాగారశిక్ష

**నంద్యాల, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి**

డోన్ మండలం గుండాల గ్రామానికి చెందిన బోయగుడిమిరాళ్ల కౌలుట్లను 2016 మే 15న రైల్వేస్టేషన్ సమీపంలో మురికికాలువ వద్ద తలపై బండరాయితో విచక్షణా రహితంగా కొట్టి హత్య చేసి కాలువలో పడవేశారు. ఈ మేరకు మృతుడి కుమారుడు బోయగుడిమిరాళ్ల కాంతారావు ఫిర్యాదు మేరకు డోన్‌మండలం మాదిగనరేష్, బాలమద్దులేటి కేసు నమోదైంది.

# పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేటకు ఎన్నో అవకాశాలు

## పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి

ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుకునేందుకు పుష్కలంగా అవకాశాలున్నట్లు పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. గురువారం జగ్గయ్యపేటలోని ప్రాచీన బౌద్ధస్తూపాన్ని ఆయన సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీమంత్రి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ సూచనలతో తాము జగ్గయ్యపేట బౌద్ధస్తూపాన్ని పరిశీలించేందుకు విచ్చేసినట్లు విలేకరులకు తెలిపారు. 2,000 సంవత్సరాల నాటి బౌద్ధక్షేత్రానికి రవాణా, పర్యాటక సౌకర్యాలు కల్పించేందుకు తగు ప్రణాళికలను సిద్ధం చేయటంలో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర పర్యాటక, కేంద్ర పురావస్తు శాఖలతోపాటు జగ్గయ్యపేట మున్సిపాల్టీతో కలిసి తగిన అంచనాలతో నివేదిక రూపొందించి కేంద్రం ద్వారా కూడా నిధులు మంజూరు చేయించేందుకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సహకారం కూడా తీసుకుంటామన్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలోని సుప్రసిద్ధ హిందూ ఆధ్యాత్మిక క్షేత్రాలు కూడా ఉండటంతో పర్యాటకులను మరింతగా ఆకర్షించే అవకాశాలపై కూడా అధికారులు దృష్టి సారిస్తున్నారు. యుగాల నాటి వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనరసింహక్షేత్రం, తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి క్షేత్రాలతోపాటు, ముక్త్యాల భవానీ ముక్తేశ్వరస్వామి క్షేత్రం, పెనుగంచిప్రోలు గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మవారి క్షేత్రాలు, ముక్త్యాల కోటిలింగ హరిహర మహాక్షేత్రాలకు నిత్యం ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివస్తున్న నేపథ్యాన్నికూడా అధికార యంత్రాంగం పరిగణలోకి తీసుకోవాల్సివుంది. కాగా సిఇఓ పర్యటనలో మీసాల బాలాజీరావు, సుంకర సాంబశివరావు, వెంకటరెడ్డి కూడా పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలోని ప్రాచీన బౌద్ధస్తూపాన్ని పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఓ డాక్టర్ ఈమని

# రాష్ట్రంలో 50ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం



పైలాన్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**ఆత్మకూరు,(నెల్లూరు) మే1,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మొదటిదశలో 50 ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలోని నెల్లూరుపాళెం గ్రామ ఎస్టీ కాలనీలో పేదల నివాసాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గురువారం ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా చలంచర్ల సుస్మితకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతువు పెన్షన్ నగదును ఆయన అందజేశారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖా ముఖి మాట్లాడారు. అనంతరం నారంపేట వద్ద ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంయు పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 50ఎంఎస్ఎంఇ పార్కులకు గాను అభివృద్ధిచేసిన 10 ఎంఎస్ఎం పార్కులకు ప్రారంభోత్సవాలు చేశారు. 40ఎంఎస్ఎంఇ పార్కులను నారంపేట నుంచి పర్చువల్‌గా ముఖ్యమంత్రి శంఖుస్థాపన గావించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 175నియోజకవర్గాల్లో ఎన్‌డిఎ ప్రభుత్వం 175 ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలకు కట్టు బడి ఉందన్నారు. నారంపేటలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు రైతాంగం సహకారం ఎంతో అవసరమన్నారు. మొత్తం 40నియోజకవర్గాల్లో మొదటి దశలో ఈ పార్కులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఎంఎస్ఎంఇ పార్కుతో మొత్తం 2వేల కోట్లుకు పైగా పెట్టుబడులు కార్యరూపం దాల్చునున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 2027-28 ఆర్థిక సంవత్సరానికి 15వేల ఎంఎస్ఎంఇ యూనిట్లు నెలకొల్పడం ద్వారా 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రైతులు పారిశ్రామిక వేత్తలుగా కావచ్చన్నారు. 20లక్షల మందికి ఉపాది కల్పిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దీనివలన యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. రైతులు పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని, రైతులు కూడా ఎంఎస్ఎంఇ పార్కులు పెట్టవచ్చని అందుకు అవసరమైన అనుమతులను ఇస్తామన్నారు. మనదేశంలో 80శాతం అసంఘటిత కార్మికులున్నారని ఇందులో 65శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. కేంద్రం ద్వారా పేదలకు 100రోజులు పనిచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కష్టాలను తాను స్వయంగా చూశానని, మండుటెండలో ఇనుపరాడ్లతో వారు పనిచేస్తున్నారన్నారు.

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు

**అనంతపురం, మే 1, (ప్రభాతవార్త బ్యూరో)** (ప్రభాతవార్త బ్యూరో) వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్ రెండో తేదీన రామగిరి మండల టూర్లో హెలికాప్టర్ దెబ్బతిన్న సంఘటన సంబంధించి వైసీపీ నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ప్రకాశ్ రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టడం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని పోలీసులు అనుమానిస్తూ ప్రకాష్ రెడ్డి పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసారు. ప్రకాష్ రెడ్డి రెచ్చగొట్టలేదు మా వద్ద వీడియోలే సాక్ష్యం ఉన్నాయని వైసిపి వారు చెబుతున్నప్పటికీ పోలీసులు మాత్రం తమదైన శైలి లో ప్రకాశ్ రెడ్డి పై కేసు నమోదు చేసి పోలీసు బృందాలు విచారణకు రంగంలో దిగాయి. అయితే తనపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సెల్లు స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు తెలియ వచ్చింది. తగిన ఆధారాలతో కోర్టుకు సమర్పించి ముందస్తు బెయిల్ కోసం ప్రకాష్ రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇదిలా ఉండగా వైఎస్ జగన్ పర్యటనలో దెబ్బతిన్న హెలికాప్టర్ కి సంబంధించి ఇప్పటికే ఒకసారి సికె పల్లె పోలీసులు బెంగళూరులోని సంబంధిత సంస్థ పైలెట్ కు, కో పైలెట్ కు విచారణకు రావాలని నోటీసులు ఇవ్వగా కో పైలట్ మాత్రమే విచారణకు హాజరయ్యారు. పైలెట్ విచారణకు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మే నెల రెండో తేదీన విచారణకు రావాలని సంబంధిత పైలెట్ కు, కో పైలెట్ కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. మే రెండో తేదీ అంటే శుక్రవారం అయినా పైలెట్ విచారణ కు హాజరవుతారా లేదా అన్నది సస్పెన్స్ గా ఉంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన హెలికాప్టర్ దెబ్బతిన్న ఘటనపై శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు చేపట్టిన విచారణ ఇంకా కొనసాగుతోంది. బెంగళూరులోని చిప్సన్ ఏవియేషన్ హెలికాప్టర్ కో పైలెట్ లను సుమారు నాలుగున్నర గంటల పాటు గతంలో పోలీసులు విచారించారు. ఇప్పుడైనా పైలెట్ విచారణకు వస్తే విచారణ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఇటీవల దారుణహత్య కు గురయ్యారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 8వ తేదీన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా కుంటిమద్ది వద్ద హెలిపాడ్ ఏర్పాటు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను చూసేందుకు వేలాది గా తరలివచ్చిన ప్రజలు, వైఎస్సార్ సీపీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఇదే సమయంలో కుంటిమద్ది హెలీపాడ్ వద్ద కు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాగానే.. హెలీకాప్టర్ ను వేలాది మంది చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో హెలీకాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతింది. విషయాన్ని గుర్తించిన పైలెట్... తిరుగు ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తీసుకెళ్లలేమని చెప్పడంతో రోడ్డు మార్గాన బెంగళూరుకు తిరిగి వెళ్ళారు. వైఎస్ జగన్ అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ హెలికాప్టర్ లోనే పైలట్ కో పైలట్లు బెంగళూరుకి వెళ్లిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన చిప్సన్ ఏవియేషన్ హెలీకాప్టర్ పైలెట్ అనీల్ కుమార్, కో పైలెట్ శ్రేయాస్ జైన్ లు పోలీసుల విచారణలో ఏమి చెప్తారు అన్నది ఆసక్తికరంగా ఉంది.

# రూ.400 కోట్లతో రోడ్ల ఆధునీకరణ : మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,మే 1,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారులకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖమంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు.రాష్ట్రంలోగ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రూ.400కోట్లతో రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.నాబార్డు పథకంలో భాగంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి నిధి ద్వారా రూ.400కోట్లతో 192 పనులను చేపట్టి 1246కిమీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.రాష్ట్ర వ్యాప్తంగా గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా ధ్వంసమైన రహదారులు-ఇంకా మరమ్మత్తులు చేయాల్సి ఉన్న రోడ్లను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత,ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే ఆలోచనలతో మా ప్రభుత్వం నిరంతరం శక్తివంచన లేకుండా పనిచేస్తుంది.రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా,ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రూ.861కోట్లతో దాదాపు 20వేల కిమి రోడ్లను గుంతల రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు.అలాగే రూ.600కోట్లతో అభివృద్ధి చేస్తున్నరు.

# ప్రధాన వేదికపై 14 మందికే చోటు..

**విజయవాడ మే 01 ప్రభాతవార్త ప్రతినిధి:** భద్రతా కారణాల దృష్ట్యా ప్రధాని సభలో ప్రధాన వేదికపై 14 మందికే చోటు కల్పించనున్నారు. ప్రధాని నరేంద్రమోదీతో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్, రాష్ట్ర మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రులు కె రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పురపాలక శాఖమంత్రి పి నారాయణ, పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధ్వేరి వేదికపై ఉంటారని అధికారులు చెబుతున్నారు. మొత్తం 31 గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అమరావతి రైతుల కోసం ఐదు గ్యాలరీలను సిద్ధం చేశారు. ముఖ్యమైన పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఆహ్వానాలు పంపించింది. దాదాపు 500 మంది వస్తారని అంచనా వేస్తున్నారు. హెలిప్యాడ్ నుంచి ప్రధాని నేరుగా వేదిక పైకి చేరుకుంటారు. అక్కడి నుంచే వేదిక వెనుక వైపు ఉన్న పైలాన్‌ను రిమోట్ ద్వారా ఆవిష్కరిస్తారు. ప్రధాని రోడ్డుషోను రద్దు చేశారు. సభావేదిక వరకు కారు నుంచే రాజధాని రైతులు ప్రజలకు అభివాదం చేస్తారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యే ఏ ఒక్కరికి చిన్నపాటి ఇబ్బంది కూడా తలెత్తడానికి వీల్లేదని ఏర్పాట్లన్నీ పక్కాగా జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మొత్తం అధికారుల మీదే వదిలేయకుండా మంత్రులు, ప్రజాప్రతినిదులు చొరవ తీసుకుని పనిచేయాలని సృష్టం చేశారు. ఆయన మంత్రులు ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులు రేపు (శుక్రవారం) పున: ప్రారంభం కానున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొనే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది.

# కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చంద్రబాబు పాలన: మంత్రి సవిత..

**విజయవాడ,మే1.ప్రభాతవార్తప్రతినిధి:** కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తన కుటుంబ సభ్యుల మాదిరిగా కార్మికుల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారన్నారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. సంపద సృష్టికి మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులను మరింత బలో పేతం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కార్మికుల ఆరోగ్య భద్రత, కాలుష్య నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, దీనిలో భాగంగా ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్ చేయిస్తున్నామని తెలిపారు. ఇబ్రహీం పట్నం థర్మల్ విద్యుత్ ప్లాంట్ (వీటీపీఎస్) కాలుష్యం నియంత్రణతో పాటు ప్లాంట్ నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాలను తగ్గించడానికి రూ.600 కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు.



గొల్లపూడి ఇంటికి ఇంటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

# కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్ టెండర్లు పిలిచిన అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవార్త** రాష్ట్ర రాజధానికి తలమానికంగా మారనున్న అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ఎట్టకేలకు ముందడుగు పడింది. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ గురువారం అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్ రూపొందించేందుకు టెండర్లు పిలిచింది. కృష్ణా నదిపై ఈ ఐకానిక్ బ్రిడ్జిని భారత దేశంలోనే ఒక వినూత్నంగా అద్భుత డిజైన్తో రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే పలు ఆకృతులను ఎల్ అండ్ టి సంస్థ, ఎస్పీ సింగ్లా మరో సంస్థ కలిసి రూపొందించాయి. వివిధ యూనివర్సిటీకు చెందిన ఐఐటి విద్యార్థులు కూడా ఈ ఆకృతులను రూపొందించారు. ఈ ఆకృతులను ఇప్పటికే సీఎం ముందు ఉంచారు. ఈ నేపథ్యంలో ఏడిసిఎల్ తాజాగా టెండర్లను ఆహ్వానించింది. కృష్ణా నదిపై నిర్మించే ఈ ఐకానిక్ బ్రిడ్జి హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారితో అనుసంధానం చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు ప్రకటన
నిట్ నెం.ఓ/08 నుండి 09/2025-26, తేది: 28.04.2025
కార్యపాలక ఇంజనీరు, గ్రామీణ నీటి సరఫరా (ప్రాజెక్ట్) విభాగము, పొదిలి పరిధిలో "JJM" నిధులు క్రింద ఆన్‌లైన్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. 2 పనులకు అంచనా మొత్తం : రూ.19.50 లక్షలు. టెండర్లు తేది: 05.05.2025 నుండి. ఇ ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు. ఫోన్: 08499-242252, 9100121663.
సం/-. కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స. (ప్రా) విభాగము, పొదిలి.
DIPR.NO. 16260/CL/ADVT/1/1/2022-23 తేది: 01.05.2025

2-05pg5.qxd:2-05pg5.qxd 01/01/01 9:47 AM Page 1



# పహల్గాంకు ముందు 3 ప్రాంతాలు టార్గెట్



**శ్రీనగర్, మే 1:** పహల్గాం దాడికి రెండు రోజుల ముందు నుంచే బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని తెలుస్తోంది. వాస్తవానికి ఉగ్రవాదులు వేరే మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని నిర్ణయించుకున్నారు. అసలు దాడి చేయాలనుకున్నది ఈ మూడు చోట్ల.. 2 రోజుల ముందే పహల్గాంకు ఏప్రిల్ 22న, జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై సాయుధ ఉగ్రవాదులు కాల్పులు జరిపిన ఘటనకు సంబంధించి సంచలన విషయాలు ఒక్కక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డ పహల్గాంలోని బైసరన్ లోయకు రెండు రోజుల ముందే చేరుకున్నట్టు తెలుస్తోంది. ఏప్రిల్ 22 దాడికి రెండు రోజుల ముందు బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని కూడా నివేదిక పేర్కొంది. అంతేకాదు, వాస్తవానికి ఉగ్రవాదులు మరో మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని భావించినట్టు తెలుస్తోంది. అరు వ్యాలీ, ఎమ్యూజ్ మెంట్ పార్క్, బేతాబ్ వ్యాలీ ప్రదేశాలపై దాడి చేయాలని ఉగ్రవాదులు మొదట ప్రణాళిక వేసుకున్నారని నిఘా వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ ప్రదేశాలలో భద్రతా దళాలు ఉండటం వల్ల వారి ప్రణాళిక విఫలమైందని సమాచారం. బైసరన్ లోయ దాడికి సంబంధించి ఉగ్రవాదులకు నలుగురు భూగర్భ కార్మికులు సహాయం చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి అధికారులు దాదాపు 20 మంది ఉగ్రవాదులను గుర్తించగా, మరికొందరిని కూడా అరెస్టుచేశారు. దాడికి సంబంధించి మొత్తం 186 మందిని విచారిస్తున్నారు. బైసరాన్ వ్యాలీలో నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులు ఇంకా జమ్ము కశ్మీర్‌లోనే ఎన్ఐఎ అధికారులు అనుమానిస్తున్నారు. ఉగ్రఘటన జరిగి వారం రోజులు గడిచినా దాడికి పాల్పడిన

## భద్రతా దళాలతో వెనుకంజవేసిన ముష్కరులు

ముష్కరులు మాత్రం ఇంకా కశ్మీర్‌లోనే దాగి ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు ఎన్ఐఎ వర్గాలు తాజాగా వెల్లడిం చాయి. ముష్కరులు దక్షిణ కశ్మీర్‌లో తలదాచుకు న్నట్లు ఎన్ఐఎ వర్గాలు భావిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలు ఉన్నట్లు తాజాగా వెల్లడించాయి. ఒకవేళ భద్రతా బలగాలు వారిని గుర్తించి కాల్పులు జరిపితే.. కవర్ ఫైర్ చేసేలా మరింతమంది ముష్కరులను వీరికి బ్యాకప్‌గా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ ఉనికి బయటపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు సదరు వర్గాలు గుర్తించాయి. ఆహార సామగ్రితోపాటు ఇతర ముఖ్యమైన వస్తువులను తమవెంట తీసుకెళ్లినట్లు గుర్తించామని ఎన్ఐఎ వర్గాలు తెలిపాయి. అటవీ ప్రాంతంలో ఎక్కువ కాలం గడిపినా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లూ చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అంతేకాదు దక్షిణ కశ్మీర్ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు దాక్కుని ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**మరో ఉగ్రకుట్ర గుట్టురట్టు**

దేశంలో మరో ఉగ్రదాడి గుట్టు చేసారు. పంజాబ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్తో ఈ ముప్పు తప్పింది. పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లోని భరోపాల్ గ్రామంలో ఈ ఉగ్రమూక బాగోతం బట్టబయలైంది. దుండగులు ఆయుధాల అక్రమ రవాణాకు ఉపక్రమిస్తోన్న తరుణంలో బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు చాకచక్యంగా ఉగ్రమూక ఉనికిని పసిగట్టి పెద్ద ముప్పును తప్పించారు. సరిహద్దు భద్రతా దళం, పంజాబ్ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో భాగంగా అమృత్‌సర్ జిల్లాలోని సదరు గ్రామం నుండి రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఇవాళ బిఎస్ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. భరోపాల్ గ్రామం సమీపంలో ఈ ఆపరేషన్ జరిగింది. స్వాధీనం చేసుకున్న వస్తువులలో రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఆరు మ్యాగజైన్‌లతో మూడు పిస్టళ్లు ఇంకా 50 లైవ్ రౌండ్లు ఉన్నాయి. పంజాబ్ పోలీసులతో వేగంగా సమన్వయం చేసుకోవడం వల్లే ఒక పెద్ద ఉగ్రవాద ఘటన జరగకుండా నిరోధించాం" అని బిఎస్ఎఫ్ అధికారి తెలిపారు. గత వారం రోజుల్లో భారత అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో భారీగా పట్టుబడ్డ ఆయుధాలు, పేలుడు పదార్థాల రికవరీలలో ఇది ఒకటి. కొన్ని రోజుల క్రితం, అమృత్‌సర్‌లోని సహోవాల్ గ్రామంలో ఇలాంటి ఉమ్మడి ఆపరేషన్‌లో ఐదు హ్యాండ్ గ్రెనేడ్‌లు, 4.50 కిలోల ఆర్‌డిఎక్స్, నాలుగు పిస్టళ్లు, 220 రౌండ్లు, రెండు రిమోట్ కంట్రోల్‌లు, బ్యాటరీ ఛార్జర్ స్వాధీనం చేసుకున్నారు.



# బంగ్లా బోర్డర్ వెంబడి నిరంతర పహారా

## మరింత భద్రతాకార్యాచరణ పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మరిన్ని అలజడులు సృష్టించేందుకు పాకిస్థాన్ ప్రయత్నించే అవకాశాలున్నాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆక్రమంలో పొరుగునున్న బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల వద్ద సైతం భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. బంగ్లాదేశ్‌లో కొలువు తీరిన మహ్మద్ యూనస్ సర్కార్ పాకిస్థాన్‌తో స్నేహ సంబంధాలను కొనసాగిస్తోంది. అదీకాక బంగ్లాదేశ్‌లోని తీవ్రవాద వర్గాలతో సంబంధాలు బలోపేతం చేసుకొనేందుకు పాకిస్థాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని స్పష్టం చేశాయి. దీంతో బంగ్లాదేశ్‌ను స్థావరంగా చేసుకొని ఈతీవ్రవాద గ్రూప్‌ల ద్వారా భారత్‌లో అలజడులు రేపే అవకాశ ముందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ సరిహద్దు ప్రాంతంలో గస్తీని మరింతపెంచాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు సూచించాయి. అదీకాక భారత్‌లో వక్ఫ్ సవరణ బిల్లు ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందింది. సదరు బిల్లు ఆమోదాన్ని పొందడాన్ని వ్యతిరే కిస్తూ.. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు.. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో పలు హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ముగ్గురు మరణించగా.. వంద లాది మంది తీవ్రంగాగాయపడ్డారు. మర్షిదాబాద్ జిల్లాలో ఈ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోవడానికి బంగ్లాదేశ్‌లోని దుండగులుకారణమంటూ కేంద్రానికి నిఘా వర్గాలు ఇప్పటికే నివేదిక అందించింది. ఇదే విషయాన్ని ఆర్మీ అధికారులకు నిఘా వర్గాలు తాజాగా వివరిం చాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మళ్లీ అలజ డులు జరిగే అవకాశముందని అభిప్రాయం వ్యక్త మవుతోంది. దీంతో బంగ్లాదేశ్, మయన్మార్ దేశా లతో సరిహద్దులుగా ఉన్న భారత్ భూభాగంగా మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా దాడికిముందు మిలిటెంట్లలో ఒకరితో బంగ్లాదేశ్ కేర్‌టేకర్ ప్రధాని మహ్మద్ యూనస్‌మాట్లాడారన్న వార్తలు గుప్పుమన్నాయి. ఈపరిణామాల నేపథ్యంలో ఇపుడు బంగ్లాదేశ్ భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతోంది. అటుచైనా, ఇటు పాకిస్థాన్‌లు బంగ్లాకు చేరు వయ్యేందుకు తహతహలాడుతున్న క్రమంలో భారత్ సరిహద్దు మొత్తం గస్తీని, భద్రతను మరింతపెంచాలని ఆదేశాలు జారీ అయ్యాయి.



# పహల్గాంలో మళ్లీ పర్యాటకుల సందడి

**శ్రీనగర్, మే 1:** జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్‌లో గల మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ముష్కరులు సృష్టించిన నరమేధంలో 26 మంది బలయ్యారు. అయితే, ఈ దాడి తర్వాత జనం ఆ ప్లేస్‌కు వెళ్లేందుకు కాస్త వెనకడుగు వేసినప్పటికీ.. మళ్లీ పెహల్‌గామ్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతానికి పర్యాటకులు క్యూ కడుతున్నారు. దాడి అనంతరం రెండు మూడు రోజులు నిర్మానుష్యంగా మారిపోయినపెహల్‌గామ్ ప్రాంతం.. ప్రస్తుతం టూరిస్ట్‌లతో కళకళలాడుతోంది. వేసవిలో కశ్మీర్ అందాలను ఆస్వాదించేందుకు టూరిస్టులు మళ్లీ పహల్‌గామ్ బాటపడుతున్నారు. అక్కడ అందమైన ప్రదేశాల్లో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఫ్యామిలీతో కలిసి వ్యాలీని చుట్టేస్తున్నారు. ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

మరోవైపు కశ్మీర్ లోయలో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో జమ్ము కశ్మీర్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను మూసివేసింది. లోయలో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా.. అందులో 48 ప్రాంతాలను మూసివేసింది. ఆ ప్రాంతాల్లో సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని తిరిగి ఓపెన్ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న టూరిస్ట్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

# అక్కను ప్రేమిస్తున్నాడని తమ్ముళ్ల ఘాతుకం

**న్యూఢిల్లీ, మే 1:** తమ అక్కను ప్రేమిస్తున్నాడన్న కోపంతో ఇద్దరు మైనర్లు దారుణానికి ఒడిగట్టారు. వార్నింగ్ ఇచ్చినా వినకపోవడంతో అక్క ప్రియుడ్ని చంపడానికి సిద్ధమయ్యారు. స్నేహితుడితో కలిసి ప్లాన్ వేశారు. అక్క ప్రియుడ్ని దొరకబుచ్చుకుని నడిరోడ్డుపై కత్తులతో దాడి చేశారు. ఇష్టం వచ్చినట్లు పొడిచారు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నాడు. ఈ సంఘటన ఢిల్లీలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే ఢిల్లీకి చెందిన లావిష్ తన కటుంబంతో కలిసి రానా పార్క్‌లోని లిబాస్‌పూర్‌లో ఉంటున్నారు. లావిష్ బదార్ పూర్‌కు చెందిన ఓ బిల్డర్ దగ్గర పని చేస్తున్నాడు. షాలీమార్ భాగ్‌లోని లయన్ బ్లడ్ సెంటర్‌లో పని చేస్తున్న ఓ యువతితో అతడికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఈ ప్రేమ విషయం యువతి ఇద్దరు తమ్ముళ్లకు తెలిసింది. వారు ఈ ప్రేమను వ్యతిరేకించారు. తమ అక్కకు దూరంగా ఉండాలంటూ గతంలో కొన్నిసార్లు లావిష్‌కు వార్నింగ్ ఇచ్చారు. అయితే, లావిష్‌మాత్రం వారి వార్నింగ్ పట్టించుకోలేదు. దీంతో అతడ్ని చంపాలని నిశ్చయించుకున్నారు. మరో మిత్రుడి సాయం తీసుకున్నారు. మంగళవారం నాలుగు గంటల సమయంలో అతడిపై దాడికి తెగబడ్డారు. పట్ట పగలు నడిరోడ్డుపై అతడ్ని కత్తులతో పొడిచారు. లావీష్‌కు వారి నుంచి తప్పించుకోవడానికి పరుగులు పెట్టాడు. ఒంటి నిండా గాయాలతో ఉన్న అతడ్ని చూసిన పాదచారులు.. వెంటనే దగ్గరలోని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

# భారత్‌లోని పాకిస్తానీలకు కేంద్రం గుడ్‌న్యూస్!



**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థానీయులంతా స్వదేశానికి వెళ్లిపోవాలంటూ కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 30వ తేదీ లోపు వారంతా భారత్ విడిచి వెళ్లాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలపై భారత్ కాస్తా వెనక్కి తగ్గింది. ఆ క్రమంలో పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లాలంటూ జారీ చేసిన ఆదేశాలను కేంద్రం గురువారం కొంతమేర సవరించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు.. వాఘా అట్టారీ సరిహద్దు నుంచి పాకిస్థానీలు స్వదేశానికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులోభాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. సరిహద్దులోని అట్టారీ, వాఘా సరిహద్దును సైతం మూసివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు ఏప్రిల్ 30వ తేదీ తుది గడువుగా నిర్ణయించింది. ఇక న్యూఢిల్లీలోని పాక్ రాయబారిని సైతం భారత్ వీడి వెళ్లాలని స్పష్టంచేసింది. అందుకు వారం రోజులు గడువు విధించింది. దీంతో చాలా వరకు భారత్‌లోని పాకిస్థానీలు దేశం వీడి స్వదేశానికి పయనమయ్యారు. అలాగే వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీల ఆచూకీ కనుగొని వారి వివరాలను సైతం కేంద్రానికి ఇవ్వాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశంలోని సీఎంలకు ఫోన్ చేసి మరి స్పష్టం చేశారు.

# భారత్‌తో యుద్ధమంటే పాక్‌కు వణుకే

## 1993లో సిఐఎ పత్రం



**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో భారత్ 36 గంటల్లో తమపై దాడి చేస్తుందని పాకిస్థాన్ సమాచార మంత్రి అలావుల్లా తరార్ పేర్కొనడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ పరిస్థితుల్లో 1993లో భారత్-పాక్ సంబంధాలపై అమెరికా నిఘా సంస్థ ఓ రహస్య అంచనాలు ప్రచురించింది. ఇస్లామాబాద్‌కు న్యూఢిల్లీ అంటే లోలోపల ఉన్న భయాలను దీనిలో వెల్లడించింది. నేషనల్ ఇంటెలిజెన్స్ ఎస్టిమేట్ (ఎన్ఐఇ) ఇరు దేశాల సంబంధాలను పరిశీలించి ఈ పత్రాన్ని తయారుచేసింది. ఒకవేళ యుద్ధం మొదలైతే.. దానికి కశ్మీర్ కారణం ఉంటుందని అంచనా వేసింది. పాకిస్థాన్ ఆ సమయంలో కచ్చితంగా వెనుకంజ వేస్తుందని తెలిపింది.

**1993 అంచనాలు ఇవి..**


నాడు ఎన్ఐఇ సిఐఎకు పనిచేసే బ్రూస్ రీడెల్ నేతృత్వంలో పత్రాన్ని సిద్ధం చేశారు. నాటికి భారత్‌లో బాబ్రీ మసీద్ ఘటన చోటుచేసుకోగా.. పాక్ అంతర్గత కలహాలతో సతమతమవుతోంది. అణ్వాయుధాల విషయం ఇంకా బాహ్య ప్రపంచానికి తెలియలేదు. నాడు సిఐఎ అంచనా ప్రకారం ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి యుద్ధం జరగడానికి 20 శాతం అవకాశం ఉంది. దీనికి తప్పుడు అంచనాలు, కవ్వింపు చర్యలు, ప్రతిచర్య, పెద్ద ఉగ్రదాడి, సైనిక విన్యాసాలపై అపోహలు, హఠాత్తుగా చెలరేగే మత విద్వేషాలు వంటివి కాణం కావచ్చని పేర్కొంది.

ఇక ఇటు భారత్ కానీ అటు పాకిస్థాన్ కానీ యుద్ధం కోరుకోవడం లేదని ఆ పత్రం వెల్లడించింది. కానీ, భారత్ ఎదుగుదలను చూసి పాక్ నిర్ఘాంతపోయి.. కశ్మీర్‌లో వేర్పాటువాద శక్తులతో చేతులు కలపడం, ఉగ్రవాదులతో జట్టు కట్టడం వంటివి చేసే అవకాశం ఉందని వెల్లడించింది. కశ్మీర్‌ను వేరు చేసేందుకు సాయుధ ఉగ్రమూకలకు శిక్షణ, ఆయుధాలు సమకూర్చడం వంటివి చేస్తుందని పేర్కొంది.

**పాక్ వ్యూహాత్మక భయం..**

అప్పటికే ఆధిపత్యం భారత్‌వైపు మొగ్గిందని పేర్కొంది. ఆర్థికంగా, సైనిక పరంగా, దౌత్యపరంగా న్యూఢిల్లీ వేగంగా ఎదుగుతోందని అభివర్ణించింది. ఇరు దేశాల మధ్య ఆ అంతరాన్ని పాక్ అందుకోలేదని వెల్లడించింది. ఆ సమయంలో భారత్‌కు కేవలం అంతర్గత సమస్యలు, ఆర్థిక వృద్ధి సవాలుగా ఉంది. నాడు పివి నరసింహారావు ప్రధానిగా, మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రి ఉన్నారు. ఇక పాకిస్థాన్ మాత్రం సైనిక పాలన, రాజకీయ అస్థిరత, ఆర్థిక పతనం మధ్య ఊగిసలాడుతోంది. ఆ దేశంలో భయంతోనే.. కశ్మీర్‌లో విద్వేషాలను మరింత ఎగదోసింది. ఇక ఈపత్రం కేవలం సిఐఎ మాత్రమే విశ్లేషించకుండా శ్వేతసౌధం, విదేశాంగ శాఖకు బ్రీఫింగ్ ఇచ్చేందుకు వినియోగిస్తారు. బిల్ క్లింటన్ హయాం నుంచి దక్షిణాసియాకు ప్రాధాన్యం పెరిగింది.

# రాణా నమూనాలు సేకరణకు కోర్టు అనుమతి



**న్యూఢిల్లీ, మే 1:** ముంబయి ఉగ్రదాడి కేసులో ప్రధాన సూత్రధారి తహవ్వుర్ హుస్సేన్ రాణా వాయిస్, చేతిరాత నమూనాలను సేకరించేందుకు దిల్లీ కోర్టు అనుమతి ఇచ్చింది. నమూనాలను సేకరించాలని బుధవారం ఎన్ఐఎ అభ్యర్థించగా, ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి చందర్ జీత్ సింగ్ ఈ మేరకు ఆమోదం తెలిపారు. ఇక సోమవారమే రాణా ఎన్ఐఎ కస్టడీని దిల్లీ కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన 18రోజుల కస్టడీ గడువు ముగియడం వల్ల రాణాను కోర్టు ముందు హాజరుపర్చారు. ఈ క్రమంలోనే ప్రత్యేక కోర్టు మరో 12 రోజులపాటు కస్టడీకి పొడిగించింది. ఇక ఎన్ఐఎ కస్టడీలో ఉన్న రాణాను ఇటీవల ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారించగా, తప్పించుకునే విధంగా సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. విచారణకు ఏ మాత్రం సహకరించలేదని సమాచారం. 26/11 ముంబయి ఉగ్రదాడులతో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇక తహవ్వుర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడులకు ముందు ఆకుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి తహవూర్ రాణా సహకరించినట్లు ఆరోపణలున్నాయి. 15ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహి స్తున్నప్పుడు అతడికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబయిలో ఉగ్రదాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉన్నట్లు తెలియడం వల్ల రాణా, హెడ్లీపై ఉగ్రదాడులు, కుట్ర కేసులు నమోదు చేశారు.

26/11 దాడులు జరిగిన ఏడాది తర్వాత షికాగో ఎఫ్‌బీఐ అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 14 ఏళ్ల పాటు అమెరికా జైల్లో శిక్ష అనుభవించిన అతడిని అప్పగింత ప్రక్రియలోభాగంగా భారత్ తీసుకొచ్చారు. అయితే అంతకుముందు విచారణలో పలువు కీలక విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ఆర్మీ వైద్యదళంలో కొంత కాలం పనిచేసి బయటికొచ్చినట్లు, ఆ తర్వాత కూడా లష్కరే ఉగ్రవాదులు, పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ సంబంధీకులను కలిసేటప్పుడు ఆర్మీ యూనిఫాంనే రాణా ధరించేవాడని సమాచారం.

# ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు.. జెరూసలెంను అలుముకున్న పొగ

**జెరూసలెం, మే 1:** ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు చెలరేగింది. జెరూసలెం శివారులోని అడవుల్లో మంటలు ఎగసిపడుతున్నాయి. ఆ నగరంలో దట్టమైన పొగ అలముకుంది. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. 24 గంటల్లో వేలాది మంది స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. దేశ చరిత్రలో అతిపెద్ద అగ్నిప్రమాదాల్లో ఒకటిగా దీనిని అధికారులు అభివర్ణిస్తున్నారు. కార్చిచ్చు కారణంగా 13 మంది గాయపడ్డారు. అయితే ప్రాణనష్టం ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం ఈ కార్చిచ్చు దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వాతావరణం పొడిగా ఉండటం, బలమైన గాలుల వల్ల ఈ మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ అగ్ని కీలలు జెరూసలెం నగరానికి చేరుకోవచ్చని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. ఇది జాతీయ అత్యవసర పరిస్థితి అని అన్నారు. జెరూసలెంను రక్షించుకోవడం ప్రస్తుత ప్రాధాన్యం అని పిలుపునిచ్చారు. టెల్ అవీవ్, జెరూసలెంను కలిపే రోడ్డును మూసివేశారు. రహదారులు మొత్తం దట్టమైన పొగ కమ్ముకుంది. రోడ్డు మార్గంలో మంటలు చుట్టుముట్టడంతో, పలువురు తమ వాహనాలు విడిచిపెట్టి పెరుగెడుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సహాయక చర్యల కోసం సైన్యం కూడా రంగంలోకి దిగింది. అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు.

# అయోధ్య శిఖరంపై బంగారు కలశం



**అయోధ్య, మే 1:** అయోధ్య రామాలయ శిఖరంపై బంగారు తాపడంతో చేసిన కలశాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. 20 గేజ్ రాగి షీట్‌కు బంగారు పూత వేసి దాన్నే ఆలయ శిఖరంపై ప్రతిష్ఠించనున్నారు. మరోవైపు, ఆలయ మొదటి అంతస్తులోని రామ దర్బార్‌లో బంగారు తలుపును ఏర్పాటు చేయనున్నారు. రామ భక్తులు కోరుకున్నట్లుగానే ఆలయ శిఖరంపై కలశాన్ని ఏర్పాటు చేయబోతున్నామని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ అనిల్ మిశ్రా తెలిపారు. భక్తుల కల త్వరలో నెరవేరబోతోందని చెప్పారు. కలశంపై బంగారు పూత పూసే పని జరుగుతోందని వెల్లడించారు. ప్రాకార నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. బంగారు తాపడం చేయనున్న కలశం శరవేగంగా రామాలయ నిర్మాణ పనులు మరోవైపు, రామ దర్బార్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. రామ దర్బార్‌లో బంగారు తలుపును త్వరలో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రామమందిరంలో ఏడు మండపాల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నట్లు వెల్లడించారు. రామ్ దర్బార్‌లోని విగ్రహాలు ఈ నెలలో వచ్చే అవకాశం ఉందన్నారు. ఆలయ ఈశాన్యంలో శివాలయం నిర్మాణం జరుగుతోంది. నైరుతిలో సూర్యదేవుని ఆలయం నిర్మితమవుతోంది. రామమందిరంలో ఏడు మండపాల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నాయి. అన్ని విగ్రహామూర్తులు ఆలయ సముదాయానికి చేరుకున్నాయి.

# ఖనిజాల ఒప్పందంపై ఎట్టకేలకు ఉక్రెయిన్-యుఎస్ సంతకం

**వాషింగ్టన్, మే 1:** ఉక్రెయిన్-అమెరికా మధ్య ఎట్టకేలకు అరుదైనఖనిజాల తవ్వకాల ఒప్పందం కుదరింది. యుఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బీసెంట్, ఉక్రెయిన్ ఫస్ట్ డిప్యూటీ ప్రధాని యులియా సిర్దెంకో ఈ ఒప్పందంపై సంతకం చేశారు. దీంతో ఉక్రెయిన్‌లో అరుదైన సహజ వనరులు అయిన అల్యూమినియం, గ్రాఫైట్, చమురు, సహజవాయువు, ఇతర ఖనిజాలను తవ్వుకునేందుకు అమెరికాకు అనుమతి లభించినట్టయింది.

ఈ ఒప్పందం కుదరడం వల్ల ఉక్రెయిన్‌లో అమెరికా సంయుక్త నిధిని ఏర్పాటు చేయనుంది. ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి చేపట్టాల్సి పలు అభివృద్ధి ప్రాజెక్టుల్లో యుఎస్ పెట్టుబడిదారులకు ప్రాధాన్యత లభించనుంది. ఈ ఒప్పందం కుదరడంపై అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఎక్స్‌లో పోస్టు చేసింది. 'ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి కావాల్సిన ఉమ్మడి పెట్టుబడి నిధిని స్థాపించడానికి ఉక్రెయిన్, అమెరికాలు సంతకం చేశాయి. స్వేచ్ఛాయుత, సార్వభౌమ, సంపన్నమైన ఉక్రెయిన్ కోసం ట్రంప్ నిబద్ధతను ఈ చరిత్రాత్మక ఆర్థిక భాగస్వామ్యం సూచిస్తుంది' అని తెలిపింది.

రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు తాము చొరవ తీసుకుంటామని, అందుకు బదులుగా ఉక్రెయిన్‌లో ఖనిజాల తవ్వకానికి తమను అనుమతించాలని యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ గతంలో ప్రతిపాదించిన విషయం విదితమే. ఈ యేడాది ఫిబ్రవరిలోనే ఈ ఒప్పందంపై ఇరు దేశాలుసంతకం చేయాల్సి ఉండగా, ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రంప్, జెలెన్‌స్కీ మధ్య మీడియా ముందే మాటల యుద్ధం జరిగింది. దీంతో అప్పటి నుంచి ఇది అలాగే ఉండిపోయింది. అయితే ఈ ఒప్పందం కోసం ఇరుదేశాలు చాలా రోజులుగా తెరవెనుక ప్రయత్నాలు సాగించాయి.

# ఐదు బాటిళ్ల లిక్కర్‌తాగి ప్రాణం తీసుకున్న యువకుడు

**కోలార్, మే 1:** మద్యం ఆరోగ్యానికి హానికరం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రెగ్యులర్‌గా తాగితే లివర్ డామేజ్ అవ్వడంతో పాటు, హార్ట్ ఫెయిల్ అవుతుందని తెలిసినా కూడా కొంతమంది తాగేవాళ్లు ఉన్నారు. ఇక, స్పీడుగా మద్యం తాగితే ఉన్నపళంగా ప్రాణాలే పోతాయి. అయితే, ఈ విషయం తెలియక కర్నాటకలోని కోలార్ జిల్లా పూజారహళ్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు తన ప్రాణం కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే.. కార్తీక్ అనే 21 ఏళ్ల యువకుడు నీళ్లు కలపకుండా 5 క్వార్టర్ల మద్యం బాటిల్లు తాగుతానంటూ తన స్నేహితులతో పందెం వేశాడు. ఓడిపోతే తాను రూ. 10 వేలు ఇస్తానని వెంకట రెడ్డి అనే వ్యక్తితో సవాలు కూడా చేసినట్లు తెలుస్తోంది. పందెం కుదరడంతో కార్తీక్ తన దగ్గర ఉన్న డబ్బుతో ఐదు బాటిళ్ల మద్యాన్ని తెచ్చుకున్నాడు. ఒక్క చుక్క నీరు కూడా కలపకుండా ఏకంగా 5 బాటిళ్ల మద్యాన్ని గడగడా తాగేశాడు. ఆ ఆల్కహాల్ అతని శరీరంలోకి చేరడంతో కార్తీక్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. వెంటనే అతడిని కోలార్ జిల్లాలోని ముల్బాగల్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ కార్తీక్ చికిత్స పొందుతూ తన ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంకట రెడ్డి సహా ఆరుగురు వ్యక్తులపై నంగలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

# కేంద్రం చేపడుతున్న కులగణన సర్వేను స్వాగతిస్తున్నాం

## నెరవేరనున్న రాహుల్ విజన్

### పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** దేశ జనాభా లెక్కలతోపాటు, కులగణన కూడా చేపట్టాలనే సంచలన నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి, కేబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీ మినహా ఇతర కులాలను పరిగణనలోకి తీసుకునేవారు కాదని, ఈ విషయంపై రాహుల్‌గాంధీ ఎన్నోసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. దీంతో రాహుల్‌గాంధీ విజన్ నెరవేరబోతోందని అన్నారు.దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన చేశామని ఆయన అన్నారు.ఇది స్వతంత్ర దేశంలోనే మొదటిదని వివరించారు. తెలంగాణలో నిర్వహించిన కులగణన దేశానికి ఆదర్శం అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర సామాజిక, ఆర్థిక, కుల సర్వే నిర్వహించడం జరిగిందనిజనాభాలో 56.32 శాతం మంది వెనుకబడిన కులాలకు చెందినవారని తేలిందని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని అసెంబ్లీలో ఆమోదముద్ర వేశామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల గణనకు అంగీకరించాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద నిరసన తెలియజేశామని గుర్తుచేశారు.

# డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కోసం నేడే దోస్త్ నోటిఫికేషన్

## 3 విడతల్లో ప్రవేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కోసం శుక్రవారం దోస్త్ నోటిఫికేషన్ విడుదల కానుంది. మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మగాంధీ, శాతవాహన, జేఎన్టీయూహెచ్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, తదితర సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. మూడు విడతల్లో ప్రవేశాలు నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. దోస్త్ వెబ్‌సైట్, మొబైల్ యాప్, మీసేవ యాప్, మీసేవ కేంద్రాల ద్వారా ప్రవేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 1. ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం సిర్సవాడలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సిరసవాడ గ్రామానికి చెందిన మంగలి రమేష్ (30) అదే గ్రామంలో తన కులవృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. మంగళి రమేష్ తల్లిదండ్రులు గతంలోనే చనిపోవడంతో తన నాయనమ్మ రామలక్ష్మమ్మ దగ్గర ఉంటున్నాడు. గురువారం ఉదయం రమేష్‌ను నిద్ర లేపడానికి వెళ్లి తలుపులు కొట్టగా రమేష్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో అతని నాయనమ్మకు ఇంటి గది కిటికీలో నుంచి చూడగా చున్నీతో ఉరేసుకొని విగతజీవిగా కనిపించాడు. అది చూసిన నాయనమ్మ తన మనవడు మృతి చెందినట్లు గుర్తించి బోరున విలపించడంతో చుట్టుపక్కల వారు వచ్చి చూసి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన రమేష్ ఒంటిపై రక్తపు మరకలు, గాయాలు ఉండడంతో గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉరి వేసుకునే క్రమంలో తగిలిన గాయాలా లేక వేరే ఏమైనా గాయాలా అనే విషయాలు పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది. మృతుడి తండ్రికి రెండో భార్య కూడా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వీరి మధ్య ఆస్తి తగాదాలు ఉండడం వల్ల ఇతని మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నానమ్మ రామలక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడూరు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.



మంగళి రమేష్ (ఫైల్)



స్వాధీనం చేసుకున్న బంగారం బిస్కెట్లు

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత

## స్వాధీనం చేసుకున్న అధికారులు

**హైదరాబాద్ (శంషాబాద్) మే 1, ప్రభాతవార్త :** హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం భారీగా బంగారం పట్టుబడింది. డిఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం విలువ మూడు కోట్ల 45 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా. గురువారం తెల్లవారుజాము నదుబాయ్ లోని మస్కట్ నుంచి వచ్చిన ప్రయాణికుడి లగేజ్‌ను చెక్ చేయగా అక్రమంగా తరలిస్తున్న బంగారం పట్టుబడింది. ప్రయాణికుడు తను లగేజ్ బ్యాగ్ లో దాచుకొని తీసుకు వస్తున్న బంగారాన్ని తనిఖీలు భాగంగా అధికారులు గుర్తించారు. ప్రయాణికుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మూడున్నర కోట్ల విలువైన బంగారాన్ని డిఆర్ఐఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మూడు కిలోల 500 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్న అధికారులు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్‌కు 3 రోజులు గడువు పెంపు

## ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్నిమరో 3 రోజులు పొడిగించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సెక్రటరీ టీకే శ్రీదేవి ఈ మేరకకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అక్రమ ప్లాట్ల క్రమబద్ధీకరణను వేగవంతం చేసేందుకు సర్కార్ 25 శాతం డిస్కౌంట్‌తో వన్ టైమ్ సెటిల్మెంట్ (ఎల్ఆర్ఎస్)పథకాన్ని తీసుకొచ్చింది. అయితే, 2020లో అందుకు సంబంధించి మొత్తం 25,67, 107 దరఖాస్తులు రాగా.. ఇప్పటి వరకు సుమారు 8 లక్షల అప్లికేషన్లను మాత్రమే అధికారులు క్లియర్ చేశారు. మిగిలిన వాటిని కూడా పరిష్కరించాలని ఉద్దేశంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో 25 శాతం రాయితీతో ప్రభుత్వం వన్టైమ్ సెటిల్మెంట్ను ప్రకటించింది. కానీ, అందుకు లాస్ట్ డేట్ గడువు మార్చి 31న ముగియగా.. దరఖాస్తుదారుల అభ్యర్థన మేరకు ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. ఈ నేపథ్యంలోనే మరో మూడు రోజులు వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని పొడిగిస్తూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సెక్రటరీ టీకే శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

# రెవెన్యూ అవగాహన సదస్సులకు అనూహ్య స్పందన

## 555 మండలాల్లో పూర్తి.. భూ సమస్యలపై 11,630 దరఖాస్తులు స్వీకరణ

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్, ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది. ఈ భూభారతి చట్టం రైతులకు అర్థమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు, మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు. ఒక ప్రత్యేక ఫార్మాట్ లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969, మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పీపీబీకి సంబంధించి 3,446, సాదాబైనామాలపై 2,796 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకు గాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యాయి. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలాన్నిపైలట్ గా తీసుకొని 28 మండలాల్లో పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. మంత్రి పొంగులేటి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పుకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది. ఈచట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం,విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన కష్టాలను,బాధలను వ్యక్తం చేశారు. ధరణి తో వారు ఎదుర్కొన్న సమస్యలను చెప్తుంటే వారు పడ్డ కష్టం కళ్ళముందే కనిపించింది. రైతుల భూ సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించడానికి అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేశాం. ఇకనుండి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుంది. ఈ నెల 5వ తేది నుంచి రాష్ట్రం లోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఆ చట్టం పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్న సంగతి తెలిసిందే.

# అసోం సిఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## గాంధీభవన్ వద్ద రోడ్డుపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీతారావు బైఠాయింపు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** దేశంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని తిరస్కరించి మనుధర్మం తో పాలించేందుకు సంఘపరివార్ చేసే కుట్రలో భాగంగా మహిళలను రాజకీయాల్లోకి రాకుండా అడ్డుకొనేందుకు వారి శీలహనం చేసే దిశగా అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వాస్ అనా గరికంగా వ్యాఖ్యలు చేశారని ఇది సభ్య సమాజానికి సిగ్గుచేటని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అస్సాం సీఎం హేమంత్ బిస్వాస్ శర్మ అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా గురువారం గాంధీ భవన్ వద్ద రోడ్డు మీదబైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.



గాంధీభవన్‌లో ఆఫీస్ బేరర్ల సమావేశంలో సికింద్రాబాద్, ఖైరతాబాద్, రంగారెడ్డి, ఇతర సమీపజిల్లాల నుంచి పెద్దఎత్తున ఆఫీస్ బేరర్లు వచ్చి సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ కాంగ్రెస్‌లో మహిళలు పదవులు కావాలంటే శీలం కోల్పోక తప్పదని చెప్పడం ఆయన స్థాయికి తగది కాదని అన్నారు. మహిళలను అవమాన పరచడమే అని మొగలి సునిత అన్నారు. సిఎం హేమంత్ బిస్వాశర్మ మాటలు స్త్రీజాతిని అవమాన పరిచేలా ఉందని అన్నారు.

అనాగరికంగా బిస్వాస్‌శర్మ మాట్లాడరని ఇది బిజెపికి మహిళల పట్ల ఉన్న చులకన భావం తెలుపుతోందని అన్నారు. బిజెపి పార్టీ మొత్తంగా ఇదే విధంగా మహిళల పట్ల ఇదే భావంతో ఉందా లేక పోతే వెంటనే ఆయనను సిఎం పదవి నుంచి దించివేయాలని ఆమె డిమాండ్‌చేశారు. అస్సాం సిఎం బేషర్తుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. హేమంత్ బిస్వా ఫోటోకు చెప్పుల దండ ఏర్పాటు చేయాలని సునీత ఇచ్చిన పిలుపు మేరకు పోలీసులు అప్రమత్తమై ఏలాంటి అవాంఛనీయ సంఘటలను జరగకుండా నిలువరించారు. పోలీసులు నిరసన దిగిన మహిళలను అరెస్ట్ చేసి బండ్లగూడా, కంచంబగ్,చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్లకు తరలించారు. కంచన్‌బాగ్ పోలీసు స్టేషన్‌లో ఇద్దరు మహిళా కాంగ్రెస్ నేతలు స్పృహ కోల్పోయారు.

# తెలుగులో రాసిన వాళ్లకు మార్కులు ఎలా వేశారు?..

# టిజిపిఎస్సీని నిలదీసిన హైకోర్టు

## సబ్జెక్ట్ నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు వేశారన్న టిజిపిఎస్సీ న్యాయవాది

### గ్రూప్1 పిటిషన్లపై హైకోర్టులో నేడు మరోసారి విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** గ్రూప్1 నియామకాలు చేపట్టొద్దంటూ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల వల్ల గ్రూప్1 నియామక ప్రక్రియ ఆలస్యమవుతోందని, దీనివల్ల అర్హులైన అభ్యర్థులు అన్యాయానికి గురవుతున్నారని మధ్యంతర పిటిషన్‌లో టీజీపీఎస్సీ పేర్కొంది. మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నా యంటూ గ్రూప్1 అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లతో పాటు టీజీపీఎస్సీ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌పైనా గురువారం కూడా హైకోర్టులో వాదనలు జరిగాయి.గ్రూప్1 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో టీజీపీఎస్సీ అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించిందని పిటిషనర్ల తరఫు న్యాయవాది రచనారెడ్డి వాదించారు.ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఒకే నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, హాల్ టికెట్లు మాత్రం వేర్వేరుగా జారీ చేశారని కోర్టుకు తెలిపారు.ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు వరుసగా నెంబర్లు కేటాయించడం కోసమే ఈ విధంగా మెయిన్స్ కోసం మరోసారి హాల్‌టికెట్లు జారీ చేశారని వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు ఉల్లంఘించారన్నారు. కోటి మహిళా విశ్వవిద్యాలయంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో కేవలం మహిళా అభ్యర్థులను మాత్రమే కేటాయించారని,అంత కంటే ఆర్నెళ్ల ముందు జరిగిన ప్రిలిమ్స్‌లో పురుష అభ్యర్థులను కేటాయించిన అధికారులు, మెయిన్స్ విషయంలో వ్యవహరించిన తీరు సరిగ్గా లేదని రచనా రెడ్డి వాదించారు. మెయిన్స్ పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలోనూ గందరగోళం ఏర్పడిందని, అధికారులు తుది మార్కులు ప్రకటించే సమయానికి పది మంది అభ్యర్థులను ఎక్కువగా చూపారని ఆమె కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.కొన్ని పరీక్షా కేంద్రాల్లో పక్కపక్కన లేదా ఒకరి వెనుక మరొకరు కూర్చున్న అభ్యర్థులకు ఒకే విధమైన మార్కులు రావడం అక్రమాలు జరిగాయనడానికి ఊతమిస్తోందన్నారు. మూల్యాంకనంలోనూ నిబంధనలు పాటించలేదన్నారు. దాదాపు రెండున్నర గంటలపాటు రచనా రెడ్డి వాదనలు వినిపించారు. కోర్టు సమయం ముగిసినా సాయంత్రం 6 గంటల వరకు ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరపు న్యాయవాదులు చెప్పిన అంశాలనే పదే పదే చెబుతున్నారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రూప్1పై వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయని అన్నారు. ఒక పిటిషన్ తరఫు న్యాయవాది వినిపించిన వాదనల్ని, మరో పిటిషనర్ తరఫు న్యాయవాది వినిపిస్తున్నారని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఒకే అంశంపై పదే పదే వాదించకుండా ఇతర అంశాలేవైనా ఉంటే వాదించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని,ఇక్కడ మాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు.ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ఇక్కడ ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలని అన్నారు. మెయిన్స్ మూల్యాంకంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలని టీజీపీఎస్సీని ఆదేశించారు

# హైదరాబాద్‌లో టమాటా ఫైట్

## 11న అంతర్జాతీయ ఫెస్టివల్

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త :** తెలంగాణలో మరో అంతర్జాతీయ ఫెస్టివల్ జరగబోతోంది. ఇందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదిక కానుంది. హైదరాబాద్ నగరంలో మొట్ట మొదటి సారిగా టమాటా ఫైట్ ఫెస్టివల్ నిర్వహించబోతున్నారు. ఈ ఉత్సవం స్పెయిన్లోని ప్రసిద్ధ లా టమాటినా నుండి స్ఫూర్తి పొందింది. ఈ ఈవెంట్ ఈ నెల 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి ఎక్స్‌పీరియం ఎకో పార్క్‌లో జరుగుతుంది. ఇక్కడ పాల్గొనేవారు వేల కిలోల టమాటాలను ఒకరిపై ఒకరు విసురుతూ ఆనందిస్తారు. ఒకరినొకరు టమాటాలతో కొట్టుకుంటూ సందడి చేయనున్నారు. ఇందుకు గాను ఇప్పటికే 1,000 కేజీల వరకూ టమాటాలను సిద్ధం చేశారు. అంతేకాకుండా ఈ టమాటా ఫైట్ ఫెస్టివల్‌లో లైవ్ డీజే సంగీతం, క్రేజీ ఫన్ జోన్, నృత్య ప్రదర్శనలు, ఫుడ్ స్టాల్స్, షాపింగ్ కోసం ఫ్లీ మార్కెట్, ఫన్ జోన్స్ కూడా ఉంటాయి. రుచికరమైన వంటలతో పలు రకాలకు సంబంధించిన ఫుడ్‌ను కూడా తినేందుకు అవసరమైన స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.



అయితే టికెట్ల ధరలు 499 రూపాయల నుండి 3,499 రూపాయల వరకు ఉండనున్నాయని నిర్వాహకులు తెలియ జేశారు. ఈ ఫెస్టివల్‌లో ఉపయోగించిన టమాటాలను వృథా కాకుండా ఎరువుగా రీసైకిల్ చేసి, రైతులకు అందించనున్నారు. కాగా ఎండలతో అల్లాడుతున్న హైదరాబాదీలకు ఈ ఉత్సవం ఒక సరికొత్త సరదా అనుభవాన్ని అందించనుంది.

# పనులే ప్రామాణికంగా ముందుకు సాగండి

## ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ షానవాజ్ ఖాసిం

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ఎన్‌ఫోర్స్‌మెంట్ పని తీరు.. ప్రజలకు ప్రామాణికంగా ఉండాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఐపిఎస్ షానవాజ్ ఖాసిం అన్నారు. గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం తన చాంబర్‌లో పదవీ బాధ్యతలను చేపట్టారు. అబ్కారీ భవన్‌కు తొలిసారిగా డైరెక్టర్‌గా వచ్చిన డైరెక్టర్ షానవాజ్ ఖాసిం కు ఇంచార్జ్ అడిషనల్ కమిషనర్, జాయింట్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి జాయింట్ కమిషనర్ కేఏబీ శాస్త్రీ, నాలుగురు ఎస్ టి ఎఫ్ టీమ్‌లు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. షానవాజ్ ఖాసిం గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ డైరెక్టర్ పదవి పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. తెలంగాణను "డ్రగ్ ఫ్రీ" రాష్ట్రంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రాపిక్ పదార్థాలకు వ్యతిరేకంగా ప్రస్తుతం కొనసాగుతున్న డ్రైవ్ కొనసాగించాలన్నారు. శాస్త్రీయ దర్యాప్తు విధానాలను అనుసరించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. శిక్షా రేటును పెంచి, నేరస్థులలో భయాన్ని కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా స్వేదనం చేసిన మద్యం (గుడుంబా) నేరాలు రాష్ట్రంలోని కొన్నిచోట్ల కొనసాగుతున్నాయి. వాటిని నిర్మూలించడంపై దృష్టి పెట్టాలన్నారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్) ప్రభుత్వ ఆదాయాన్ని ప్రత్యక్షంగా గండి కొడుతుందిని, కొన్నిసార్లు ఇలాంటి మద్యం ప్రజారోగ్య సమస్యలకు కూడా దారి తీయవచ్చు అన్నారు. ఇన్‌ఫ్లోను పూర్తిగా కట్టడి చేయడం, రాష్ట్రంలో దాని రవాణా మరియు అమ్మకాల కట్టడికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు కెటిఆర్‌కు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ప్రొఫెసర్లు, వివిధ దేశాల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇండియా సాధిస్తున్న ప్రగతిని కేటీఆర్ వివరించనున్నారు. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చాటొచ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి.

# మిరుదొడ్డి పోలీసుస్టేషన్‌లో ఎసిబి అధికారుల దాడులు

## ముగ్గురు మధ్యవర్తుల నుంచి రూ.10 వేల నగదు స్వాధీనం.. కేసు నమోదు

**మిరుదొడ్డి, మే 1, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి పోలీసు స్టేషన్‌లో ఎబిసి అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. సోదాలలో పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు సంతోష్‌కుమార్‌ను విచారణ చేసి ముగ్గురు మధ్యవర్తుల ద్వారా రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకొని సంతోష్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎసిబి అధికారి సుదర్శన్ విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బెజగామ రాజు అనే వ్యక్తి బైక్ యాక్సిడెంట్ ఘటనలో బైక్ పూర్తిగా డ్యామేజ్ కాగా సదరు బైక్‌ను ఢీ కొట్టిన హైదారాబాద్‌కు చెందిన వ్యక్తి నుంచి బైక్ యాక్సిడెంట్ కేసును సెటిల్మెంట్ చేస్తానని రూ.10 వేల లంచం హోంగార్డు సంతోష్ కుమార్ డిమాండ్ చేసినట్లు తెలిపారు. సంతోష్‌కుమార్ సూచన మేరకు సదరు వ్యక్తి మండల కేంద్రంలోని రేణుక హోటల్ యజ మాని చెన్నై శేఖర్‌కు రూ.2 వేలు, దుర్గ భవాని వైన్స్‌లో పని చేస్తున్న కార్మికుడు నెరెళ్ల రాజుకు రూ. 3 వేలు, మరో వ్యక్తికి రూ.2 వేలు అందజేశారు.బాధితుని ఫిర్యాదు మేరకు నమ్మదగిన సమాచారంతో మిరుదొడ్డి పోలీసు స్టేషన్‌లో దాడులు నిర్వహించి హోంగార్డు సంతోష్‌కుమార్‌ను విచారణ చేసి ముగ్గురు మధ్యవర్తుల నుంచి రూ.7 వేలతోపాటు మొత్తం రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. సంతోష్ కుమార్‌పై కేసు నమోదు చేసి హైదారాబాద్ నాంపల్లి ఎసిబి కోర్టు న్యాయ మూర్తి ముందు హాజరు పర్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. లంచం అడిగితే ఎసిబి టోల్ ఫ్రీ నంబరు 1064కు కాల్ చేయాలన్నారు.



హోంగార్డు సంతోష్ నుంచి రూ.10 వేలు స్వాధీనం చేసుకున్న దృశ్యం

# సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు నీటిలో మునక

**కొల్లాపూర్, మే 1. ప్రభాతవార్త :** ఈత సరదా రెండు కుటుంబాల్లో విషాదం నింపిన సంఘటన వివరాలు నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలో ఉండే పోతినేని చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. ముగ్గురు చిన్నారులు చెరువులో ఈతకు వెళ్ళి గల్లంతైన సమాచారం అందుకున్న అధికారులు చెరువు దగ్గరకు చేరుకుని స్థానికుల సహాయంతో ముగ్గురు చిన్నారుల మృతదేహాలు వెలికితీశారు. మృతి చెందిన చిన్నారులు గణేష్ రెడ్డి (13) రక్షిత (10)లు ఒకే కుటుంబానికి చెందిన అన్న, చెల్లెలు, ధర్మారెడ్డి పిల్లలు కాగా, వారి తల్లి రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాగా, శ్రావణ్ (7) మరొక కుటుంబానికి చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. చిన్నారుల మృతదేహాలు చూసిన తల్లిదండ్రులు కన్నీరు, మున్నీరుగా విలపించారు.

2-5pg10exBTC.qxd:2-5pg10exBTC.qxd 01/01/01 8:57 AM Page 1



# జింబాబ్వేపై బాంగ్లాదేశ్ ప్రతీకారం

### రెండో టెస్టులో 106 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో తొలి టెస్టులో ఎదురైన ఓటమికి బంగ్లాదేశ్ ప్రతీకారం తీర్చుకుంది. ఛటోగ్రామ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో జింబాబ్వేను ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ జట్టును చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే తమ మొదటి ఇన్నింగ్స్‌లో 227 పరుగులకు ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో సీన్ విలియమ్స్ 67 పరుగులు, నిక్ వెల్చ్ 54 పరుగులతో అర్ధ సెంచరీలు చేసి రాణించారు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో స్పిన్నర్ తైజుల్ ఇస్లాం 6 వికెట్లు పడగొట్టి జింబాబ్వే పతనాన్ని శాసించాడు. అతడితో పాటు, నయీమ్ హసన్ 2 వికెట్లు, తాంజిమ్ ఒక్క వికెట్‌ను సాధించారు. అనంతరం బంగ్లాదేశ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 444



పరుగుల భారీ స్కోరు సాధించింది. బాంగ్లా బ్యాటర్లలో షాద్మాన్ ఇస్లాం 120 పరుగులు, మెహిదీ హసన్ మీరాజ్ 104 పరుగులతో అద్భుతమైన సెంచరీలు సాధించి చెలరేగిపోయారు. వారిద్దరితో పాటు, ముష్ఫికర్ రహీం 40 పరుగులు, మోనిమల్ 33 పరుగులు, షకీబ్ 41 పరుగులతో రాణించారు. జింబాబ్వే బౌలర్లలో విన్సెంట్ మసెకేసా 5 వికెట్లు పడగొట్టగా, ముజారబానీ, వెల్లింగ్టన్ మసకడ్జా బెన్నట్ తలా వికెట్ సాధించారు. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా జింబాబ్వే ఆట తీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. బంగ్లా బౌలర్ల ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 111 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా బౌలర్లలో మెహదీ హసన్ 5 వికెట్లుతో రెచ్చిపోగా, తైజుల్ ఇస్లాం 3 వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే బ్యాటర్లలో బెన్ కుర్రాన్ 46 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ విషయంతో రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో బంగ్లాదేశ్ సమం చేసింది.




# జూన్ 12 నుండి మహిళల వరల్డ్ కప్

### మొత్తం 12 జట్లు, 33 మ్యాచ్‌లు.. లండన్‌లో ఫైనల్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరుగనున్న వుమెన్స్ టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను జులై 5న చారిత్రాత్మక లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరుగనున్నది. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గురువారం ప్రకటించింది. ఈ టోర్నీలో 12 జట్లు పాల్గొంటాయి. జూన్ 12 నుంచి మొదలయ్యే వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో మొత్తం 33 మ్యాచులు జరుగనున్నాయి. 2017 వుమెన్స్ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ సైతం లార్డ్స్‌లో జరిగింది. టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఓల్డ్ ట్రాఫోర్డ్, హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్, ఓవల్, హాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్‌కౌంటీ గ్రౌండ్‌లలో జరుగనున్నాయి.టోర్నమెంట్‌లోని జట్లను రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్ రౌండ్ మ్యాచ్‌ల తర్వాత నాకౌట్ మ్యాచులు జరుగుతాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌తో సహా ఎనిమిదిజట్లు అర్హత టీ20 ప్రపంచకప్‌కి అర్హత సాధించాయి. మిగతా నాలుగు జట్లకు క్వాలిఫైయర్ పోటీలు నిర్వహించనున్నారు. ఐసీసీ అధ్యక్షుడు జై షా మాట్లాడుతూ అన్ని జట్లకు బ్రిటన్‌లో అభిమానుల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. 2017లో లార్డ్స్‌లో జరిగిన మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో స్టేడియం కిక్కిరిసిపోయిందని ఫైనల్‌కు ఇంతకంటే మంచి వేదిక లేదన్నారు. టోర్నమెంట్‌కు సిద్ధమవడంపైనే దృష్టిని కేంద్రీకరించినట్లు తెలిపారు. ఆస్ట్రేలియాఇంగ్లాండ్ మధ్య జరిగిన 2020 టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌ను చూసేందుకు మెల్‌బోర్న్‌లో రికార్డు స్థాయిలో 86,174 మంది ప్రేక్షకులు వచ్చారు. ఆ తర్వాత కేప్ టౌన్ (2023), దుబాయి (2024) టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లల సమయంలోనూ స్టేడియాలు ప్రేక్షకులతో నిండిపోయాయి. కాగా ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఇంగ్లాండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా నాట్ సివర్ బ్రంట్‌ను ఎంపిక చేసింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో నాట్ సివర్ ముంబయి ఇండియన్స్ తరఫున బరిలోకి దిగింది. హీథర్ నైట్ స్థానంలో మహిళల ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది. తొమ్మిది సంవత్సరాలు జట్టు కెప్టెన్‌గా కొనసాగింది.

# ప్లేఆఫ్స్ నుంచి చెన్నై ఔట్

### ఆర్‌సిబి, కెకెఆర్, రాజస్థాన్, గుజరాత్‌లకు కొత్త టెన్షన్









**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, 18వ సీజన్‌లో అధికారికంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్లేఆఫ్స్ రేసుకు దూరమైంది. ఇప్పటి వరకు చెన్నై 10 మ్యాచ్‌లు ఆడగా కేవలం రెండు మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. లీగ్ దశలో చెన్నై మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచినా, ఓడినా కూడా ఇప్పుడు చెన్నైకి వచ్చిన నష్టం లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఉంటామా ఉండమా అన్న టెన్షన్ ఇప్పుడు చెన్నైకి లేదు. ఈ సమయంలో మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో ఆటగాళ్ల అత్యుత్తమ ప్రదర్శన చేసే ఛాన్స్ ఉంది. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి దూరం కావడంతో కనీసం మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో గెలవాలనే పట్టుదలతో ఉంది. అదే జరిగితే అప్పుడు మిగిలిన జట్ల ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు దెబ్బతింటాయి. ఈ నెల 3న ఆర్‌సీబీతో, 7న కేకేఆర్‌తో, 12న రాజస్థాన్‌తో, 18న గుజరాత్‌తో చెన్నై సూపర్ కింగ్స్ ఆడనుంది. ఈ మ్యాచ్‌ల్లో గనుక చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధిస్తే అది ఆయా జట్ల ప్లేఆఫ్స్ అవకాశాల పై ప్రభావం చూపించవచ్చు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడింది. 7 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. 14 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇంకో నాలుగు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా కూడా ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ప్లేఆఫ్స్‌కు చేరుకుంటుంది. అయితే ఇక్కడ ఆర్‌సీబీకి చెన్నైతో మ్యాచ్ కీలకం కానుంది. ఫైనల్ చేరుకునేందుకు టాప్2 జట్లకు రెండు అవకాశాలు ఉంటాయి. అదే 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లకు ఇలాంటి అవకాశం ఉండదు. టాప్2తో ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టాలంటే చెన్నైని ఆర్‌సీబీ ఓడించాల్సి ఉంటుంది. ఇక కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడింది. కేవలం నాలుగు మ్యాచ్‌ల్లోనే గెలిచింది. ఓ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా ఆ జట్టు ఖాతాలో 9 పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశలో మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనే విజయం సాధిస్తేనే ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. ఇందులో చెన్నైతో మ్యాచ్ కూడా ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో కేకేఆర్ ఓడిపోతే ఆజట్టు ప్లేఆఫ్స్ అవకాశాలను గట్టిగానే ప్రభావితం చేస్తుంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు రాజస్థాన్ 10 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌ల్లోనే గెలిచింది. ఆ జట్టు ఖాతాలో ఆరు పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశలో ఆ జట్టు ఇంకో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఆ జట్టు ప్లేఆఫ్స్ రేసులో ఉంటుంది. అయితే అది మిగిలిన జట్ల సమీకరణాలపై ఆధారపడి ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో ఆర్ఆర్ ఓడిపోతే ఆ జట్టు ఇంటి ముఖం పట్టాల్సిందే. గుజరాత్ టైటాన్స్ ఇప్పటి వరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఇంకో 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో కనీసం మూడు మ్యాచ్‌లు గెలిస్తే ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ఆ జట్టు ప్లేఆఫ్స్‌లో అడుగుపెడుతుంది. అయితే టాప్2లో నిలవాలంటే మాత్రం చెన్నైతో మ్యాచ్ కూడా గుజరాత్ కు కీలకమే.

# టైటిల్ రేస్‌లో గ్రాండ్ మాస్టర్



**న్యూఢిల్లీ:** సూపర్బెట్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో ఇండియా గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద టైటిల్ రేసులో నిలిచాడు. పోలాండ్‌లోని వార్సా వేదికగా జరగుతున్న బ్లిట్జ్ సెక్షన్లో ఆరంభంలో నిరాశపరిచినా తర్వాత మెరుగ్గా ఆడిన ప్రజ్ఞా ఫస్ట్ ఆఫ్ ముగిసే సరికి 9 గేమ్స్‌లో 5.5 పాయింట్లు సాధించాడు. దాంతో మొత్తంగా 15.5 పాయింట్లతో ఓవరాల్ జాబితాలో రెండో స్థానానికి దూసుకొచ్చాడు. ఈ మెగా టోర్నీలో తొలి రెండు రోజులు ర్యాపిడ్ గేమ్స్‌లో ఇండియా గ్రాండ్ మాస్టర్ బాగా ఆడలేకపోయినా తదుపరి మొదలైన బ్లిట్జ్ విభాగంలో మాత్రం తన మార్కు ఎత్తులు వేస్తూ ప్రత్యర్థులపై పైచేయి సాధించాడు. బ్లిట్జ్ తొలి రెండు గేమ్స్‌లో డేక్స్ బొగ్డాన్ (రొమేనియా), లెవోన్ అరోనియన్ (అమెరికా) చేతిలో ఓడినప్పటికీ తర్వాత వరుసగా అలీరెజా ఫిరౌజా (ఫ్రాన్స్), మ్యాగ్జిమ్ లాగ్రావ్ (ఫ్రాన్స్), వాసెలిన్ తొపలోవ్ (బల్గేరియా), తన టీమ్ మేట్ అరవింద్ చిదంబరం, డేవిడ్ గావ్రిలెస్కు (రొమేనియా)పై విజయం సాధించాడు. మరోవైపు ర్యాపిడ్‌లో సంయుక్త ఆధిక్యంలో నిలిచిన అరవింద్ బ్లిట్జ్ మొదటి నాలుగు రౌండ్లలో 2.5 పాయింట్లు నెగ్గి ఆకట్టుకున్నాడు. కానీ, తర్వాతి ఐదు గేమ్స్‌లో కేవలం ఒక పాయింట్తోనే పరిమితమయ్యాడు. దాంతో 14.5 పాయింట్లతో మరో ఇద్దరితో కలిసి సంయుక్తంగా మూడో స్థానంలో ఉన్నాడు.

# బాక్సింగ్ టోర్నీలో ఛాంపియన్‌గా భారత్

**న్యూఢిల్లీ:** ఆసియా జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా భారత్ నలిచింది. టోర్నీలో అండర్-15 విభాగంలో భారత్ బాక్సర్లు ఏకంగా 25 పతకాలతో అదరగొట్టారు. ఇందులో 11 సర్వర్ణాలు, 3 రజతాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. ఫలితంగా ఈ విభాగంలో భారత్ ఓవరాల్‌గా ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. బాలికల విభాగంలో భారత్ బాక్సర్లు కోమల్ (33 కేజీలు), ఖుషీ (35 కేజీలు), తమన్నా (37 కేజీలు), సువీ (40 కేజీలు), మిల్కీ (43 కేజీలు), ప్రిన్సీ (52 కేజీలు), నవ్య (58 కేజీలు), సునైనా (61 కేజీలు), తృష్ణ (67 కేజీలు), వన్షిక (ప్లస్ 70 కేజీలు)తో బంగారు పతకాలు సంపాదించుకున్నారు. బాలుర విభాగంలో సంస్కార్ వనోద్ (35 కేజీలు) స్వర్ణ పతకాన్ని సాధించాడు. అలాగే బాలుర విభాగంలో రుద్రాక్ష్ (46 కేజీలు), అభిజిత్ (61 కేజీలు), లక్ష్యయ్ (64 కేజీలు) ఫైనల్లో ఓడపోయి రజత పతకాలు దక్కించుకున్నారు.



# జిఎస్‌టి వసూళ్లు ఆల్‌టైమ్ రికార్డు

**న్యూఢిల్లీ, మే 1:** వస్తు, సేవల పన్ను 'జిఎస్‌టి' వసూళ్లలో సరికొత్త రికార్డు నమోదైంది. ఏప్రిల్ నెలలో రూ.2.37 లక్షల కోట్లు జిఎస్‌టి రూపంలో వసూలైనట్లు కేంద్రం గురువారం వెల్లడించింది. గతేడాది ఏప్రిల్ నెలలో ఈ మొత్తంగా రూ.2.10 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం కాగా, తాజాగా ఆ రికార్డు బద్దలైంది. 2017 జులై 1 నుంచి జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత అత్యధిక వసూళ్లు నమోదైన నెలగా 2025 ఏప్రిల్ నిలిచింది. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే జిఎస్‌టి వసూళ్లు 12.6 శాతం మేర పెరగడం విశేషం. అంతకుముందు నెలలో జిఎస్‌టి వసూళ్లు 1.96 లక్షల కోట్లుగా నమోద య్యాయి. ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా రూ.1.9 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం 10.7 శాతం మేర




పెరిగింది. దిగుమతైన వస్తువులపై వేసే జిఎస్‌టి ద్వారా వచ్చే ఆదాయం 20.8 శాతం మేర పెరిగి రూ.46,913 కోట్లకు పెరిగింది. రూ.27,341 కోట్ల రిఫండ్లు జారీ తర్వాత నికర జిఎస్‌టి వసూళ్లు 9.1 శాతం వృద్ధితో రూ.2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

# టెస్లాకు కొత్త సిఇఒ! స్పందించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మే 1:** ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ను టెస్లా సిఇఒ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోంది. కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో దిగ్గజ వ్యాపారవేత్తగా ఎదిగిన ఎలాన్ మస్క్ ట్రంప్ ప్రభుత్వంలో సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన 'డోజ్' సారథిగా పని చేస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నిల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం శ్రమించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు కీలక పదవి దక్కింది. అయితే ట్రంప్ పరిపాలనలో మస్క్ అధిక ప్రమేయం ఉందనే వాదనలతో పెద్దఎత్తున విమర్శలు ఎదుర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నారని, ఇందులో మస్క్ కీలక పాత్ర పోషించారని విమర్శలు వచ్చాయి. రాజకీ యాల్లో అధిక జోక్యంతో ఈ కుబేరుడు తన



వ్యాపారాలను పట్టించుకోవడం లేదని పెట్టుబడి దారులపై ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఫలితంగా టెస్లా విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో మస్క్‌ను తప్పించి వేరొకరికి ఆ బాధ్యతలు అప్పగించాలని బోర్డు సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. టెస్లా ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాల్లో పెద్దఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంది. లాభంలో 71శాతం క్షీణత నమోదు చేసుకుంది. టెస్లా ఆదాయ వ్యవహారాలపై నిర్వహించిన సమావేశంలో కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. ట్రంప్ పరిపాలనకు తాను కేటాయించే సమయాన్ని గణనీయంగా తగ్గించుకుంటానని, తన కంపెనీలు నడిపేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తానని మస్క్ తెలిపినట్లు తెలిసింది. టెస్లా సంస్థకు వేరొక సిఇఒను నియమించాలని బోర్డు భావిస్తోందని, అందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్న వార్తలను ఎలాన్ మస్క్ కొట్టిపారేశారు.

# కమర్షియల్ సిలిండర్ ధర తగ్గింపు..

**న్యూఢిల్లీ, మే 1:** హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర తగ్గింది. ఒక్కోసిలిండర్‌పై రూ.14.50 తగ్గిస్తున్నట్లు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ప్రకటించాయి. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా ఈ సవరణ చేపట్టాయి. ఇంట్లో వినియోగించే సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పూ లేదు. మరోవైపు విమాన ఇంధన ధరలనూ చమురు కంపెనీలు తగ్గించాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో లీటరుకు 4.4 శాతం మేర తగ్గించాయి. అంటే రూ.3,954 మేర తగ్గింది. దీంతో కిలోలీటర్ 85,486.80కు దిగొచ్చింది. ఏప్రిల్ 1న కూడా ఎటిఎఫ్ ధరల్ని 6.15 శాతం మేర చమురు కంపెనీలు తగ్గించాయి. ఎటిఎఫ్ ధరలు తగ్గడం వరుసగా ఇది రెండోసారి. తగ్గిన ధరలతో ఆ మేర విమానయాన సంస్థలకు ప్రయోజనం చేకూరనుంది.



# వాణిజ్యం

## అమూల్ పాల ధరలు పైపైకి..

**ముంబై, మే 1:** ప్రతిరోజు ప్రతి ఇంట్లో పాలు అనేది అందరు ఉపయోగించేది. అయితే పసి పిల్లల నుండి ప్రతి ఒక్క వ్యక్తి వరకు పాలు తాగే అలవాటు ఉంటుంది. తాజాగా అమూల్ పాల ధరలు సవరించింది. దీంతో ప్రస్తుతం అమూల్ పాలు కొనడానికి మరో 2 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అవును, మదర్ డెయిరీ తర్వాత అమూల్ కంపెనీ కూడా పాల ధరను లీటరుకు రూ.2 పెంచింది. మదర్ డెయిరీ ఏప్రిల్ 30 నుండి పాల ధరలను లీటరుకు రూ.2 సవరించింది ఇంకా మే 1 నుండి కొత్త అమూల్ పాల ధరలు అమల్లో ఉంటాయి. అమూల్ బ్రాండ్ పాలను విక్రయించే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్, కంపెనీ పాల కొత్త ధరలు గురువారం అంటే 1 మే 2025 నుండి వర్తిస్తాయని తెలిపింది. దీనికి కంపెనీ కారణం ఏం చెబుతుందని అనే దానిపై వివరణ కూడా ఇచ్చింది. ఢిల్లీఎన్‌సిఆర్, ఉత్తరప్రదేశ్, హర్యానా సహా ఉత్తరాఖండ్, తెలంగాణ మార్కెట్లలో అమూల్ పాల కొత్త ధరలు ప్రస్తుతం వర్తిస్తాయని కంపెనీ ప్రతినిధి




తెలిపారు. ఉత్పత్తి ఖర్చులు పెరగడం వల్ల పాల ధరలు పెంచినట్లు పేర్కొంది. గత ఏడాది కూడా ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా పెరిగాయి, దీని వలన పాల ధరలు పెరగాల్సి వచ్చింది. ఈసారి సమ్మర్ కాలం ముందుగానే ప్రారంభమైంది దింతో వేడిగాలులు కూడా మొదలయ్యాయి, ఈ కారణంగా పాడి పాల ఉత్పత్తి తగ్గడం ప్రారంభమైంది. ప్రస్తుతం లీటరు పాల ధర ఎంతకు అమ్ముతున్నారంటే :ఈ రోజు మే 1 నుండి కొత్త రేట్లు అమల్లోకి వచ్చిన తర్వాత అమూల్ స్టాండర్డ్, అమూల్ బఫెలో మిల్క్, అమూల్ గోల్డ్, అమూల్ స్లిమ్ ట్రిమ్, అమూల్ చాయ్ మజా, అమూల్ తాజా అలాగే అమూల్ కౌ మిల్క్ ధరలు రూ.2 పెరిగాయి. నేటి నుండి అమూల్ ఫుల్ క్రీమ్ పాల ధర లీటరుకు రూ.65 నుండి రూ.67కి పెరిగింది. బల్క్‌వెండెడ్ పాలు (టోన్డ్) ధర లీటరుకు రూ.53 నుండి రూ.55కి పెరిగింది.

# రూ.2వేలు తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మే 1:** అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్లో ఆల్‌టైమ్ గరిష్టానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. గురువారం ఒక్క రోజు 10 గ్రాముల పసిడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. దీంతో 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర



రూ.2,180 తగ్గి రూ.95,730గా పలికింది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడయింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కనిపించడం, డాలర్ విలువ బలపడుతుండడంతో బంగారం గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడనున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12వేల కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4వేల కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16వేల కోట్లుగా ఉండొచ్చని ఆలిండియా జ్యుయెల్లర్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.

# వోక్స్‌వ్యాగన్ నుంచి 7వేల ఉద్యోగులు ఔట్!

**న్యూఢిల్లీ, మే 1:** యూరప్‌లోని అతిపెద్ద వాహన తయారీ సంస్థగా పేరున్న వోక్స్‌వ్యాగన్ పునర్నిర్మాణ ప్రయత్నంలో భాగంగా 7వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటిం చింది. కంపెనీకి అనుబంధ సంస్థగా ఉన్న కారియాడ్ సాఫ్ట్‌వేర్ విభాగంలో అధికంగా ఈ లేఆఫ్స్ ప్రభావం పడనుంది. దిగుమతి చేసుకున్న వాహనాలపై అమెరికా సుంకాలు, యూరోపియన్ యూనియన్ కర్బన ఉద్గారాల లక్ష్యాలకు సంబంధించిన జరిమానాల కారణంగా 2025 మొదటి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 40శాతం తగ్గిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. దిగుమతి చేసుకున్న ఆటోమొబైల్స్ పై అమెరికా 25శాతం సుంకం విధించింది. ఇది వోక్స్‌వ్యాగన్ మెక్సికో యూనిట్‌లో తయారవుతున్న వాహనాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఇవి దాని యుఎస్ అమ్మకాలలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంది. సుంకాలు పెరగడంతో ఖర్చులు అధిక మయ్యాయి. డిమాండ్ తగ్గిపోయింది. ఇది లాభాలమార్జిన్లపై ప్రభావంచూపింది.




వోక్స్‌వ్యాగన్ కఠినమైన యూరోపియన్ యూనియన్ కర్బన ఉద్గారాల లక్ష్యాలను చేరుకోవడం సవాలుగా మారు తుంది. నిబంధనలు పాటించనం దుకు విధించే జరిమానాల కోసం కంపెనీ 600మిలియన్ యూరోలను కేటాయించింది. ఇది దాని ఆర్థిక దృక్పథాన్ని మరింత దెబ్బతీసింది. ఎలక్ట్రిక్ వెహికల్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో కంపెనీ అనుబంధ సంస్థ కారియాడ్ నిరంతరం జాప్యం చేస్తోంది. ఇది వోక్స్‌వ్యాగన్ ఈవీ లక్ష్యాలను ప్రభావితం చేసింది. ఈ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించడానికి కంపెనీ 200 మిలియన్ యూరోలను కేటాయించింది. ఇది ఉద్యోగాల కోతకు, కార్యాచరణ మార్పులకు దారితీసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps